మనోహర్ గొప్ప మానవతావాది
మంత్రి దామోదర్ రాజనర్సింహ
2వ పేజిలో..



TV3 CHANNEL
తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు 2లో.



www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 28- 4 - 2025 సంపుటి : 21 సంచిక : 221 పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# విషాదకాలం.. గులాబీ సంబురం



## పహల్గాం దాడి నుంచి కోలుకోలేకపోతున్న భారతీయులు

" జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి విషాదం నుంచి భారతీయులు నేటికి కోలుకోలేకపోతున్నారు. యావత్ ప్రపంచం ఉలిక్కిపడేలా 26 మంది భారతీయులను బలిగొన్న ఈ సంఘటనని దేశ ప్రజలు మరచిపోలేకపోతున్నారు. ఉగ్రవాద సంస్థలను అంతం చేయాలని, వారికి సపోర్టు చేసే వారి అంతుచూడాలనే కసితో భారత సమాజం రగిలిపోతోంది. దేశభక్తిభావం ఉట్టిపడేలా పర్యాటకుల ఆత్మశాంతి కోసం దేశంలో శాంతిర్యాలీలు నిర్వహిస్తూ ఉగ్రవాదం అంతమే భారత్ పంతమని పెద్దపెట్టున నినదిస్తున్నారు. విషాదకాలం కావడంతో దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలుసంఘటననచేశారు. ఉగ్రవాద సమస్యని అంతం చేయాలనే లక్ష్యంతో పలు దేశాలు భారత్‌కి అండగా నిలుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో వరంగల్ వేదికగా బిఆర్ఎస్ 25 ఏళ్ళ వార్షిక రజతోత్సవ సంబురం నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. దేశం కంటె బిఆర్ఎస్ పార్టీకి అధికార దాహమే ముఖ్యమా.. ఇదేనా దేశభక్తి.. సంఘీభావం అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు "

– భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,(నినాదం)

## బిఆర్ఎర్ సభపై సర్వత్రా విమర్శలు

### ఇదేనా దేశభక్తి.. సంఘీభావం అంటూ విమర్శలు



అధికార కాంక్షతో బిఆర్ఎస్ నాయకత్వం వరంగల్ వేదికగా నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభ తీవ్ర విమర్శలపాలైంది. దేశం యావత్తు జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం దాడి విషాదం నుంచి కోలుకోలేకపోతున్న తరుణంలో బిఆర్ఎస్ సంబురం చేసుకోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గులాబీ పార్టీకి అధికార దాహమే ముఖ్యమా.. ఇదేనా దేశభక్తి.. సంఘీభావం

02

### రైతుల భూములు కాలువలు నాశనం చేసిన రజతోత్సవం



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ పాతికేళ్ళ రజతోత్సవ సంబురం రైతుల భూములు.. పంట కాలువలు సర్వనాశనం చేసిందని రైతులు ఆగ్రహిస్తున్నారు. తమకు జరిగిన నష్టానికి టిఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు అండగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు నిలిచారు. సభ నిర్వహణ విషయమై బిఆర్ఎస్ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకత్వం సభ పేరుతో బడా వ్యాపారులను, రియల్ ఎస్టేట్ వారిని బెదిరించి వాడుకున్నారని ఆరోపించారు. రైతులకు చెందిన భూములను, దేవాదుల ద్వారా వచ్చే కాలువలను ధ్వంసం చేశారని, విచ్చలవిడిగా పంట పొలాలను చెడగొట్టారని ఆరోపించారు. మండల,గ్రామాల మధ్య హద్దులను సభ కోసం చెరిపేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రైతుల భూములను, సరిహద్దు గ్రామాల హద్దులను అనుమతులు లేకుండా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సమస్యని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.



## తెలంగాణ నినాదం మూగబోతే.. బీఆర్ఎస్ జీవం పోసింది

### పిచ్చిపిచ్చి హామీలతో ప్రజలను మోసం చేసింర్రు

### వంద శాతం రాబోయేది మా ప్రభుత్వమే

### అధికారులు బలి కావద్దు.. ఎల్కతుర్తి సభలో కెసిఆర్



ప్రత్యేక ప్రతినిధి, వరంగల్

**అధికారంలోకి రావడానికి అడ్డమైన హామీలిచ్చి ప్రజలను మోసం చేసినట్లుగానే బంగారమసోంటి తెలంగాణను నాశనం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీపై టీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గెలిచారన్నారు. మాకేం చేతులు గుల గుల పెడతలేవని, రేవంత్ ప్రభుత్వాన్ని దించడానికి మేమే అవసరం లేదని, ప్రజలే దించుతారని కెసిఆర్ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ అనే పదం శాసనసభలో వినబడకుండా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారంటూ కేసిఆర్ ఆరోపించారు.**



### ఆ పదం అనవద్దని రూలింగ్ ఇప్పించారు: కేసీఆర్

కరుడుగట్టిన ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారం పండించుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ కి కన్నుగుట్టి నాశనం చేసే దిశగా తీసుకెళ్తున్నారు. మహిళా సంక్షేమాన్ని ఆర్టీసీ బస్సులోకి ఎక్కించి కొట్టుకునేలా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు వారి విధులు వారు నిర్వహించాలని హితవు పలికారు. పోలీస్ అధికారులు బాగా ఎగురుతున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తల మీద కేసులు పెట్టి వేధిస్తున్న పోలీసుల వివరాలు రాసుకుంటున్నామని, గ్రామ గ్రామాన కూడా రాసుకోవాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జాగ్రత్తగా ఉండాలంటూ పోలీసులకు హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఆలస్యంగా మొదలైనప్పటికీ భారీగా హాజరైన ప్రజల సమక్షంలో వారందరిని ఉత్తేజపరిచే విధంగా కేసీఆర్ ప్రసంగం

02

## బావిలోకి దూసుకెళ్లిన వాహనం..

### ఆరుగురు దుర్మరణం..



మధ్యప్రదేశ్:, ( నినాదం)

మధ్యప్రదేశ్‌లోని నారాయణగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధి ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనదారుడు సహా వాహనంలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మరో నలుగురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉజ్జయిని జిల్లా ఉన్హేల్‌కు చెందిన అంతరి మాతాజీ దర్శానికి వ్యాన్‌లో బయలుదేరారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వాహనం బుధ–తక్రావత్ ఫాంటా వద్ద బైక్‌ను ఢీకొట్టింది.

02

## కశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి..

### పహల్గాం ఘటనపై ప్రధాని మోదీ

### మన్‌కీ బాత్ 121వ కార్యక్రమంలో ప్రధాని



**న్యూఢిల్లీ, (నినాదం):** మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమం 121వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి తనను ఎంతగానో కలచివేసిందని.. ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు.

02

## కొడంగల్‌లో రెండు కార్లు ఢీ..

### ముగ్గురి మృతి



**కొడంగల్, (నినాదం):** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు ఢీ కొని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్‌లోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో బయలుదేరి వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వస్తుండగా.. చిట్లపల్లి–యాలమద్ది గ్రామాల మధ్య జాతీయ రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను కొండగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నక్సలైట్లను సామాజిక కోణంలోనే చూస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్




**హైదరాబాద్, (నినాదం):** నక్సలైట్లను సామాజిక కోణంలోనే చూస్తామని, శాంతి భద్రతల అంశముగా పరిగణించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని ఆదివారం శాంతి చర్చల కమిటీ ప్రతినిధులు జూబ్లీహిల్స్ లోని సీఎం ఇంట్లో కలిసి విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న పరిణామాలను వివరించారు. సీఎం వారితో మాట్లాడుతూ...నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తోంది తప్ప శాంతి భద్రతల అంశంగా పరిగణించడం లేదన్నారు.

02

## కారు ప్రమాదంలో తీవ్ర గాయాలు..

### 20 ఏళ్లుగా కోమాలోనే యువరాజు..!



**సౌదీ:** అతను సౌదీ రాజకుటుంబంలో పుట్టాడు. వేల కోట్ల రూపాయల సంపద ఉంది. కానీ అతను వాటిని అనుభవించలేక పోతున్నాడు. ఎందుకంటే ఓ కారు ప్రమాదంలో గాయపడి 20 ఏళ్లుగా కోమాలోనే ఉన్నాడు. ఏదైనా అద్భుతం జరిగి తమ కుమారుడు మళ్లీ ఈ ప్రపంచాన్ని చూస్తాడనే ఆశతో ఆ తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇలా 20 ఏళ్లు గడిచినా అతడి ఆరోగ్యంలో ఏ మాత్రం పురోగతి లేదు.

02

## భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ..

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం





**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది.

02

## రామప్ప శిల్పకళ సంపద అపూర్వం


### మిస్ ఇండియా నందిని గుప్తా



**వెంకటాపూర్, (నినాదం):**


ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట్ గ్రామంలోని రామప్ప శిల్పకళ సంపద అపూర్వమని, ఇక్కడి పరిసర ప్రాంతాలు, శిల్పాలు ఆకట్టుకునేలా ఉన్నాయని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. విశ్వ సుందరీమణులు మే 14న రామప్ప ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో శనివారం ఆమె ఇక్కడికి వచ్చారు. అంతకుముందు రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా టూరిజం అధికారి శివాజీ, టూరిజం కార్పొరేషన్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు నందిని గుప్తాకు స్వాగతం పలికారు.

## ప్రధాని పర్యటనపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, (నినాదం):** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, పార్కింగ్ సహా వివిధ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'మన అమరావతి-మన రాజధాని' ప్రతి ఒక్కరి నినాదం కావాలన్నారు. కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సీఎం గురువారం ఆహ్వానం పలకనున్నారు. మరోవైపు సభకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. వేసవి దృష్ట్యా మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వచ్చే అవకాశముందని సీఎం చెప్పారు. భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణం చేపడుతున్నామన్న ఆయన.. అమరావతి నిర్మాణ పునఃప్రారంభంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. మే 2న అమరావతిలో రూ.లక్ష కోట్లకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. రాజధాని అమరావతిలో పనుల పునఃప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాలకుపైగా విస్తీర్ణంలో రాజధాని పనుల పునః ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు.

## కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి



**పెనుకొండ్ల, (నినాదం):**

శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి లభించింది. పరిశ్రమ నుంచి ఇంజిన్లు తరలించిన లారీలను గుర్తించారు. తమిళనా డులో ఐదు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు ఇంజిన్లు చోరీ చేసిన ముఠా కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని కియా పరిశ్రమలో పెద్ద ఎత్తున కారు ఇంజిన్లు మాయమయ్యాయి. 900 ఇంజిన్లు కనిపించడం లేదంటూ కియా యాజమాన్యం మార్చి 19న పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని పోలీసు ఉన్నతాధికారులు నియమించారు.

## వైకాపా నేతలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

### మంత్రి సుభాష్

02



**రావులపాలెం, (నినాదం):** రావులపాలెం: వైకాపా నేతలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నేతలు అసెంబ్లీకి రావట్లేదన్నారు. ఇతరులను జగన్ విమర్శిస్తారని, ఆయన్ని విమర్శిస్తే మాత్రం ఓర్వలేరని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం లో హైటెక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ టెస్టింగ్ సెంటర్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పరిశీలించారు. విమర్శలు చేయడమే కాకుండా..సద్విమర్శలను స్వీకరించడం రాజకీయనాయకుల లక్షణమని సుభాష్ పేర్కొన్నారు.

## పీఎస్ఆర్‌ను కస్టడీకి తీసుకున్న సీఐడీ అధికారులు

### జీజీహెచ్‌లో పీఎస్ఆర్‌కు వైద్య పరీక్షలు



02

**విజయవాడ, (నినాదం):** ఏపీ ఇంటెలి జెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజ నేయులను సీఐడీ అధికా రులు కస్టడీకి తీసుకున్నారు. ముంబయి నటి కాదంబరీ జెత్వానీకి వేధిం పుల కేసులో ఆయన నిందితు డిగా ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల సీఐడీ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్ట్ చేసి విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. కోర్టు అనుమతించిన నేపథ్యంలో అధికారులు ఆదివారం ఉదయం ఆయన్ను కస్డడీకి తీసుకున్నారు. విజయవాడ జీజీహెచ్‌లో పీఎస్ఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల పాటు సీఐడీ అధికారులు ఆయన్ను విచారించనున్నారు.

# విషాదకాలం.. గులాబీ సంబురం

అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ సభ తీరని నష్టం చేసిందని రైతులు, వ్యాపార వర్గాలు, స్థానిక ప్రజానీకం మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే పహల్గాం విషాదకాలంలో పార్టీ సంబురం నిర్వహించడంపై గులాబీ శ్రేణుల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొంది. పార్టీ కంటే దేశమే ముఖ్యమనే భావన బీఆర్ఎస్ క్యాడర్ నుంచి వ్యక్తమైంది. వివరాలు పరిశీలిస్తే.. జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన పైశాచిక దాడిలో 28 మంది భారతీయులు చనిపోయారు. ఈ విషాద సంఘటన యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఉగ్రవాదంపై పోరుకి ప్రపంచ దేశాలు ఐక్యమౌతున్నాయి. ఈ ఉగ్రదాడిని దేశ ప్రజలు మరచిపోలేకపోతున్నారు. ఉగ్రవాద సంస్థలను అంతం చేయాలని, వారికి సహకారం చేసే వారి అంతుచూడాలని కసితో భారత సమాజం రగిలిపోతోంది. దేశభక్తిభావం ఉట్టిపడేలా పహల్గాం పర్యాటకుల ఆత్మశాంతి కోసం దేశంలో శాంతిర్యాలీలు నిర్వహిస్తూ ఉగ్రవాదుల అంతమే భారత్ పంతమని పెద్దపెట్టున నినదిస్తున్నారు. ఇతర దేశాలే మేము సైతం అంటూ ఉగ్రవాదంపై పోరుకి భారత్‌కి అండగా నిలుస్తుంటే భారతీయులుగా అండగా నిలవడం మన బాధ్యత అనుకొని ఈ విషాదకాలంలో దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు రద్దు చేసుకున్నారు. దాడి ఘటన జరిగి వారం కూడా కాకపోవడంతో ఎక్కడ విన్నా ఉగ్రదాడి, భారత్ చర్యలపై జోరుగా చర్చ వినిపిస్తోంది. ఇలాంటి సమయంలో వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపన దినోత్సవ భారీ జనసమీకరణ చేసి 25 ఏళ్ల వార్షిక రజతోత్సవ సంబురం నిర్వహించడం పట్ల విమర్శలు వ్యక్తమైనాయి. ఇది విమర్శల కాలమా విషాద కాలమా అనే టాక్ జనంలో వినిపించింది. అగ్ర నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చావోరేవో అన్నట్లుగా రకరకాల పద్ధతుల్లో సభకి జనాన్ని తరలించి విజయవంతం చేసినా దేశం యావత్తు బాధలో మునిగి ఉన్న సమయంలో సంబురం నిర్వహించడంపై గులాబీ శ్రేణుల్లోనే సంతృప్తి కనిపించలేదు. సభ వాయిదా వేస్తే బాగుండేదనే అభిప్రాయం చాలామంది గులాబీ లీడర్లలోనే వ్యక్తమైంది.

## కేసీఆర్ ప్రసంగంపై పొంగులేటి కౌంటర్

**హైదరాబాద్, (నినాదం):** కేసీఆర్ మనసంతా విషాన్ని నింపుకొని కాంగ్రెస్ పార్టీని విలన్ గా చూపించే ప్రయత్నం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై మీడియాతో స్పందించిన ఆయన.. బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ 15 నెలల్లోనే ఆనాటి ముఖ్యమంత్రి చేసిన అప్పుల్లో ఉన్నా.. అభివృద్ధిని సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చినందుకు విలన్ గా చిత్రీకరిస్తున్నారా..?, హైదరాబాద్ తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు విలన్ గా చిత్రీకరిస్తున్నారా? అని మండిపడ్డారు.తెలంగాణ వచ్చిన తర్వాత సోనియాగాంధీని దేవత అంటూ.. మీ కుటుంబం అంతా సోనియాగాంధీకి సాష్టాంగ నమస్కారం చేసిన విషయం మర్చిపోయి కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం బాధగా అనిపించిందని అన్నారు. అంతేగాక తెలంగాణ ప్రజల కోసం ఆవేదన చెందుతున్నట్లు కేసీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే నవ్వు కూడా వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ను నమ్మి ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారని, దానికి నిదర్శనం సార్వత్రిక ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ అపార అనుభవం, 80 వేల పుస్తకాలు చదివిన జ్ఞానంతో మంచి సలహాలు ఇస్తారనుకుంటే... 15 నెలల్లో కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని అన్నారు.ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌజ్ కే పరిమితమైన మీ పాలనకు నేనే ప్రత్యక్ష సాక్ష్యం అని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిత్యం ప్రజల్లో ఉంటూ అందిస్తున్న పాలనను ఓర్వలేక మనసంతా విషాన్ని నింపుకొని ఉద్దేశపూర్వకంగా దుమ్మెత్తిపోశారని దుయ్యబట్టారు. ఇంకా కేసీఆర్ రైతులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని, ఆనాడు వరి వేస్తే ఉరే అని ప్రజలకు చెప్పి, ఆయన ఫాంహౌజ్ లో 150 ఎకరాల్లో వరి వేసుకున్నారని విమర్శించారు.

## బైక్‌ను ఢీకొట్టి బావిలోకి దూసుకెళ్లిన వాహనం.. ఆరుగురు దుర్మరణం..

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్‌లోని నారాయణగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధి ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహన దారుడు సహా వాహనంలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మరో నలుగురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉజ్జయిని జిల్లా ఉన్హెల్‌కు చెందిన అంతరి మాతాజీ దర్శానికి వ్యాన్‌లో బయలుదేరారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వాహనం బుధ-తక్రావత్ ఫాంటా వద్ద బైక్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత అదుపు తప్పి రక్షణ గోడలేని బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో క్షతగాత్రులను రక్షించేందుకు బావిలోకి దిగిన మరో యువకుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో బైకర్ సైతం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. నీముచ్ జిల్లా మానస ప్రాంతంలోని అంతరి మాత ఆలయాన్ని దర్శించేందుకు ఉజ్జయిని జిల్లాలోని ఉన్హెల్ నుంచి పది మంది వ్యాన్‌లో బయలుదేరినట్లుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మూడేళ్ల బాలికతో సహా నలుగురిని కాపాడి మాండ్‌సౌర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, కలెక్టర్ అదితి గార్గ్, ఎస్పీ అభిషేక్ ఆనంద్, ఇతర పోలీసుల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వ్యాన్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే అదుపు తప్పి రోడ్డున పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. మృతుల సంఖ్య స్పష్టంగా లేదని.. ప్రమాదం సమయంలో వ్యాన్‌లో ఇద్దరు పిల్లలు సహా 13 మంది వరకు ఉన్నట్లుగా సమాచారం ఉందన్నారు. నలుగురిని ఆసుపత్రిలో చేర్పించారని.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. బావిలో విష వాయువు ఉండడం ఇబ్బందికరంగా ఉందన్నారు.

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం..

### జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు



**చర్ల, (నినాదం):** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టారు. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేం దుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు సమాచారం.

## తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు నియామకం



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే రామకృష్ణారావు నియామకమయ్యారు. ఆయనను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఆమె స్థానంలో రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వం లోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.దాదాపు 12 సంవత్సరాల పాటు ఆర్థిక శాఖలో కొనసాగుతూ వచ్చిన ఆయన.. 14 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లను తీర్చిదిద్దారు. ఇందులో 12 పూరిస్థాయి.. మరో రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లను తీర్చిదిద్దారు. తొలిసారిగా 2014 నవంబరు 5న పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కే రామకృష్ణా రావు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, ఐఐటీ ఢిల్లీలో ఎంటెక్, అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. 2013-14లో ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన ప్రక్రియలోనూ చురుగ్గా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతూ రాగా.. తాజాగా ప్రభుత్వం ఆయనను సీఎస్‌గా నియమించింది.

## తెలంగాణ నినాదం మూగబోతే..
# బీఆర్ఎస్ జీవం పోసింది



సాగింది. ఐతే గతంతో పోలిస్తే కెసిఆర్ ప్రసంగంలో కాస్త వాడి, వేడి తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి.

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం సాయంత్రం బీఆర్ఎస్ 25 వ రజతోత్సవ సభ జరిగింది.పార్టీ అధినేత,తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ సదరు సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.1969 లో మూగబోయిన తెలంగాణోద్యమ నినాదానికి బీఆర్ఎస్ మళ్లీ జీవం పోసిందన్నారు. అలా మొదలైన ఉద్యమ ప్రస్థానంలో భాగంగా తెలంగాణ సమాజాన్నంతా ఏకం చేసి తాను ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చినట్లు చెప్పారు.ఆపై ఏర్పడ్డ బీఆర్ఎస్ తొలిప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమ,అభివృద్ధి,రక్షణ మొదలగు అంశాలలో ఎంతో మెరుగైన ప్రగతి సాధించిందన్నారు.అనేక రకాల పథకాలను రూపొందించి సమాజంలోని సబ్బండవర్గాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో బెట్టుకుని సాదుకుందని కెసిఆర్ గుర్తుచేసారు. తమ తర్వాత అబద్ధపు హామీలు,మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఆనాడు,ఏనాడు,ఈనాడైనా తెలంగాణకు ప్రధాన విలన్ కాంగ్రెస్సేనని ఉద్ఘాటించారు. అదేవిధంగా కగార్ పేరుతో బీజేపీ ప్రభుత్వం మావోయిస్టులపై జరుపుతున్న కాల్పుల్ని తక్షణమే ఆపాలన్నారు. చర్చలకు వస్తామంటున్న వారిపై మిలటిరీ ఉందికదా అని ఇష్టానుసారం వ్యవహరిస్తే అది ప్రజాస్వామ్యం అనిపించుకోదని కెసిఆర్ హితవు పలికారు. ఇప్పటికైనా ఏ ప్రభుత్వం ఎలాంటిదో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ ప్రజా సంక్షేమ బీఆర్ఎస్ సర్కారును తెచ్చుకుందామని కెసిఆర్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇకపై నిత్యం ప్రజల్లోనే ఉంటానని ఆయన హామీఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కెటిఆర్,హరీష్ రావ్,కల్వకుంట్ల కవిత,బాల్కసుమన్ పలువురు మాజీమంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్సలైట్లను సామాజిక కోణంలోనే చూస్తాం



గతంలో నక్సల్స్ తో శాంతి చర్చలు జరిపిన అనుభవం ఉన్న సీనియర్ నేత జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై ఆయన సలహాలు తీసుకోవడంతో పాటు సహచర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ హర గోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గా ప్రసాద్, జంపన్న, రవి చందర్ లు ఉన్నారు.

## ఇరాన్ పోర్టులో భారీ పేలుళ్లు ఐదుగురి మృతి



**టెహ్రాన్:** ఇరాన్‌లోని అత్యాధునిక షాహిద్ రజాయీ నౌకాశ్రయంలో శనివారం భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ సంఘటనలో ఐదుగురు మరణించగా, సుమారు 700 మందికి పైగా గాయపడ్డారు. పేలుడు వల్ల పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. ఘటన జరిగిన పరిసరాల్లో దట్టమైన పొగ వ్యాపించింది. సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నాలుగు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్‌ను పంపించినట్లు హార్మోజ్గాన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ చీఫ్ మొఖ్తార్ సలాహ్‌షౌర్ చెప్పారు. చాలా కంటెయినర్లు పేలడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని హార్మోజ్గాన్ ప్రావిన్స్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ అథారిటీ చీఫ్ మెహ్ర్దద్ హస్సన్ జడేహ్ చెప్పారు. గాయపడిన వారిని సమీపంలోని దవాఖానలకు తరలించినట్లు తెలిపారు.

## లక్షకు పైగా జీతంతో కాంట్రాక్ట్ బేస్డ్ ఉద్యోగాలు

### నోటిఫికేషన్ రిలీజ్!



**హైదరాబాద్, (నినాదం):** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న వారికి సువర్ణవకాశం. కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి కాంట్రాక్ట్ బేస్డ్ ఉద్యోగా లకు నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఇటీవల నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టీల్ లిమిటెడ్ 934 కాంట్రాక్ట్ బెస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీటెక్, బీఈ, డిప్లొమా, ఐటీఐ, పీజీ, సీఏ, ఎంఏ, ఎంబీఏ/పీజీడీఎం ఉత్తీర్ణత సాధించి, పని అనుభవం ఉండాలి. 50 ఏళ్ల లోపు వయసు వారు అర్హులు గా పేర్కొంది. భుమ నేశ్వర్, దుర్గా పూర్ తదితర ప్రాంతాల్లో వాక్ఇన్ ఇంటర్వ్యూ ఉంటుంది. పోస్టును బట్టి నెలకు రూ.40,000-1.7లక్షల వరకు జీతం ఉంటుంది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ %https://www.nmdc.co.in/careers% సందర్శించండి. దరఖాస్తు ఫీజు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, PWD అభ్యర్థులకు, మాజీ సైనికుల వర్గాలకు చెందిన వారు ఫీజు నుంచి మినహాయింపు కల్పించారు. ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవడానికి గడువు వచ్చే నెల(మే) 8వ తేదీ వరకు ప్రకటించారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ..

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికు మారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగిం చింది. గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్ పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా సంజయ్ కుమార్, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితాసభర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి( హెచ్ఎండీఏ పరిధి)- ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్, ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె. శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్.హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిలఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటరావు

## కశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి..

### పహల్గాం ఘటనపై ప్రధాని మోదీ
### పహల్గాం ఉగ్రదాడి గురించి మన్‌కీ బాత్ 121వ కార్యక్రమంలో ప్రధాని



**న్యూఢిల్లీ, (నినాదం):** మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమం 121వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి తనను ఎంతగానో కలచివేసిందని.. ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ.. ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని.. ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. జమ్మూ కశ్మీర్ సాధిస్తున్న అద్భుత పురోగతిని చూసి ఓర్వలేకే.. ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "జమ్మూ కశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. యువత ఉద్యోగాల వైపు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకం పెరుగుతోంది. ఇదంతా చూసి మన శత్రువులు ఓర్చుకోలేకపో యారు. కశ్మీర్‌ను మరోసారి నాశనం చేయాలనుకున్నారు" అని మోదీ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధితు లకు న్యాయం జరిగేలా చర్య లు తీసుకుంటామని.. దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని ప్రధాని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై చేస్తున్న యుద్ధంలో దేశ ఐక్యత, 140 కోట్లమంది ప్రజల మద్దతు భారత సైన్యానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయన్నారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని హెచ్చరించారు.

## 20 ఏళ్లుగా కోమాలోనే యువరాజు..!

**సౌదీ:** అతను సౌదీ రాజకుటుంబంలో పుట్టాడు. వేల కోట్ల రూపాయల సంపద ఉంది. కానీ అతను వాటిని అనుభవించలేకపోతున్నాడు. ఎందుకంటే ఓ కారు ప్రమాదంలో గాయపడి 20 ఏళ్లుగా కోమాలోనే ఉన్నాడు. ఏదైనా అద్భుతం జరిగి తమ కుమారుడు మళ్లీ ఈ ప్రపంచాన్ని చూస్తాడనే ఆశతో ఆ తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇలా 20 ఏళ్లు గడిచినా అతడి ఆరోగ్యంలో ఏ మాత్రం పురోగతి లేదు. ఇదీ సౌదీ యువరాజు అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ విషాద గాథ.నాడు 16 ఏళ్ల వయసులో కోమాలోకి వెళ్లిన యువరాజు అల్ వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ ఇప్పుడు 36వ సంవత్సరంలోకి అడుగుపెట్టాడు. ఈ నెల 18న అతడికి 35 ఏళ్లు పూర్తయ్యి 36 ఏళ్లు వచ్చాయి. బిలియనీర్, యువరాజు అయిన ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ కుమారుడే అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్. అతడు బ్రిటన్‌లోని మిలిటరీ కాలేజీలో చదువుతుండేవాడు. 2005లో జరిగిన ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.అప్పటినుంచి కోమాలో ఉన్న ఆయనకు రియాద్‌లోని కింగ్ అబ్దుల్ అజీజ్ మెడికల్ సిటీ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. ట్యూబ్ ద్వారానే ఆహారం అందిస్తున్నారు. గడిచినా 20 ఏళ్లుగా కోమాలోనే ఉంటున్న యువరాజును 'స్లీపింగ్ ప్రిన్స్'గా పిలుస్తున్నారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న యువరాజు కోలుకునే అవకాశం లేదని భావించిన వైద్యులు, వెంటిలేటర్‌ను తొలగించాలని 2015లో సిఫారసు చేశారు.అయితే అతడి తండ్రి అందుకు నిరాకరించారు. ఎప్పుడైనా ఏదైనా అద్భుతం జరిగి తన కుమారుడు కోలుకోవచ్చనే ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రమాదంలో తన కుమారుడు చనిపోవాలని భగవంతుడు కోరుకుంటే.. ఇప్పుడు అతడు సమాధిలో ఉండేవాడని, కానీ అలా జరగలేదని చెప్పారు. అల్-వహీద్ తల్లి ప్రిన్సెస్ రీమా కూడా తనయుడు కోలుకుంటాడనే ఆశతో ఎదురుచూస్తున్నారు.అల్-వహీద్ బిన్ 2019లో ఓసారి కోలుకుంటున్నట్లు కనిపించింది. చేతివేళ్లు కదిలించడం, తలను అటూఇటూ తిప్పడం లాంటివి చేయడంతో యువరాజు కుటుంబంలో ఆశలు చిగురించాయి. కానీ ఆ తర్వాత ఎలాంటి పురోగతి కనిపించలేదు. ఈ క్రమంలో ఇటీవల 36 ఏళ్ల వయసులోకి అడుగుపెట్టాడు. ఈ నేపథ్యంలో యువరాజు ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో ఆయన మద్దతుదారులు పోస్టులు పెడుతున్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి



మక్తల్ : మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోరం జరి గింది. మక్తల్ మండ లంలోని రెండు గ్రామా ల్లో పిడుగుపా టుకు గురై ఇద్దరు మృతి చెందారు.ఆదివారం వాతావరణంలో మార్పులో భాగంగా, ఈదు రు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడిన సంఘటనలో పిడుగు పాటుకు గురై ఇద్దరు వ్యక్తులు, ఒక ఎద్దు, ఆవు మృతి చెందింది. మధ్యాహ్నం రెండున్నర గంటలకు భారీ స్థాయిలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై సూపర్‌పల్లి గ్రామం వద్ద పిడుగు పాటుకు గురై భవన నిర్మాణ కార్మికుడు అంజప్ప (30) అనే వ్యక్తి మృతి చెందాడు. దాదనపల్లి గ్రామంలో కురువ కురుమూర్తి (16) అనే యువకుడు సైతం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.మక్తల్ మున్సిపాలిటీలో 8వ వార్డు కొత్త గార్లపల్లిలో కర్రే లక్ష్మప్ప అనే రైతుకు చెందిన కాడెద్దులు వ్యవసాయ పొలంలో మేత మేస్తున్న క్రమంలో పిడుగు పడటంతో ఎద్దు పొలంలో మృతి చెందింది. వర్షానికి వరి పంటను కోసి ఆరబెట్టుకున్న ధాన్యం తడిసింది. మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ మండలం కాందోటి గ్రామానికి చెందిన రైతు నూకలు తాయప్ప వ్యవసాయ పొలంలో పిడుగు పడటంతో ఆవు మృతి చెందింది.

## మనోహర్ గొప్ప మానవతవాది

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

### స్నేహ బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురైన మంత్రి రాజనర్సింహ





**హైదరాబాద్, (నినాదం):** ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ మీటింగ్ హాల్లో 1978-83 సివిల్ ఇంజనీరింగ్‌లో క్లాస్ మేట్ మనోహర్‌రావు మేడి శ్రద్ధాంజలి కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనచిరకాల మిత్రుడు మనోహర్‌రావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన చిరకాల మిత్రుడు, క్లాస్ మేట్ మనోహర్ రావు కాన్సర్‌తో బాధపడుతూ అకాల మరణం చెందటంతో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలోమంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ దివంగత మనోహర్‌తో సుమారు 50 ఏండ్లుగా కొనసాగిన తన సుదీర్ఘ స్నేహాన్ని , అనుబంధాన్ని గుర్తు చేసుకొని మంత్రి దామోదర్ రాజనర్సింహ భావోద్వేగానికి గురైయ్యారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో 1978లో మంత్రి దామోదర్ రాజనర్సింహ, మనోహర్, కల్నల్ బాల, కుటుంబరావు, అర్జున్‌తో మొదలైన స్నేహం కాలేజీ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుంది. వృత్తిరిత్యా మనోహర్ ఖండాంతరాలు దాటిన వెళ్లిన దామోదర రాజనర్సింహతో స్నేహం కొనసాగింది. వీరి స్నేహం ప్రతి బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... మనోహర్ గొప్ప మానవతవాది అని ప్రశంసించారు. స్నేహానికి ఎంతో విలువ ఇచ్చారన్నారు. క్యాన్సర్ మహమ్మారిని సరైన సమయంలో గుర్తించలేకపోవడం వల్ల మనోహర్ చివరిరోజుల్లో అమెరికా నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహ స్నేహాన్ని వెతుక్కుంటూ వచ్చి కలిశారు. తనచిరకాల మిత్రుడు మనోహర్‌కు చివరిరోజుల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ అండగా నిలిచారు. ఆఖరిరోజుల్లో ఆనందంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశారు. సివిల్ ఇంజనీరింగ్‌క్లాస్ మేట్స్ వీరి స్నేహబంధాన్ని ఈ కార్యక్రమంలో గుర్తు చేసుకున్నారు.

## రక్షణమంత్రితో సీడీఎస్ కీలక సమావేశం..

### పహల్గాం ఉగ్రదాడిపై చర్చ..!



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్-పాకిస్థాన్ దేశాల సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతాదళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి వారు ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. మరోవైపు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరి కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదిలావుంటే పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాకిస్థాన్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సైన్యం.. నియంత్రణ రేఖ వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీకి, సైన్యానికి ఇచ్చిన సెలవులను రద్దు చేశారు. వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీచేశారు. జమ్ముకశ్మీర్‌లో సైన్యాన్ని భారీగా మోహరించారు.

## ఆర్థిక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్



**హైదరాబాద్, (నినాదం):** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, ప్రభుత్వానికి మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో మార్ఫింగ్ చేసిన ఫొటోను రీ ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ పరిస్థితుల నేపథ్యంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితా సబర్వాల్‌కు బాధ్యతలు అప్పగిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్మితా సబర్వాల్‌కు ప్రాధాన్యత లేని శాఖలు కట్టబెడుతారని అందరూ ఊహించినప్పటికీ.. ఆమెకు ఆర్థిక శాఖ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశమైంది.ఇక కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్మితా సబర్వాల్ గట్టి కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నెల 19న గచ్చిబౌలి పోలీసులు స్మితా సబర్వాల్‌ను విచారించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు నాడు ఆమె తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు స్మితా సబర్వాల్ ప్రశ్నించిన విషయం విదితమే.

# ధాన్యం కొనుగోలులో సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్..

- టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూం సేవలను వినియోగించుకోవాలి
- కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా దివాకర టి.ఎస్.ఆదివారం తెలిపారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**మల్హర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, సీనియర్ ఉద్యమ కారులు ఐతు బాపు లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో టియూఎఫ్ ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తామని ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు కూడా కట్టించి, పెన్షన్స్ సౌకర్యం కూడా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ఉద్యమకారుల మీద నమోదైన కేసుల విషయమై ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల అమలుకై భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలోని ఉద్యమకారుల వివరాలను సేకరిస్తున్నామని ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు తమ పూర్తి బయోడేటాను సమర్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎఫ్ఐఆర్ నమోదయి కేసులు భరించిన ఉద్యమకారులు, జైలు శిక్ష అనుభవించిన ఉద్యమకారులకు, ఉద్యమంలో అమరులైన అమరుల కుటుంబాలకు న్యాయం చేయడంలో గత బిఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కెసిఆర్ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బడితెల వెంకటస్వామి, బండారి శంకరయ్య, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, ముద్రవేణి కిష్టయ్య, ఆకుల సదానందం, గట్టయ్య, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు బయలుదేరిన నాయకులు



**జిన్నారం/ పటాన్‌చెరు, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ గ్రామంలో గల బస్ స్టాప్ వద్ద ఉన్న పార్టీ జెండాను ఎగరవేసి గ్రామం నుంచి భారీగా వరంగల్ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 వ సంవత్సరంలో గులాబీ జెండా పుట్టి 14 సంవత్సరాలు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ..



**కోదాడ,ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కులమతాలకతీతంగా 140 కోట్ల మంది భారతీయులు ఏకత్రాటిపై నిలబడి పాకిస్తాన్ ఉగ్రవాద కిరాతక చర్యలను ఖండించాలని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పిలుపునిచ్చారు. పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలైన వాసవి క్లబ్స్ అవోపా సభ్యులతో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ భారతదేశ పై కుట్రపూరిత దాడులు నిర్వహించినంతమాత్రాన భారత్ బెదిరేది లేదని, ఉగ్రవాద చర్యలను, కుట్రలను దిప్పిగొడతామన్నారు భారత్ పై నిర్వహించే కుట్రపూరిత దాడులతో తానే నష్టపోతుంది తప్ప దాయాది దేశం సాధించేదేమీ లేదన్నారు. భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా భారత్ పై జరిగే కుట్రలను ఖండించాలన్నారు. భారతదేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఏ విధానానికైనా పార్టీలతో సంబంధం లేకుండా తాము మద్దతిస్తామన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, సంఘ నాయకులు పైడిమరి సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్ ,గారిని శ్రీధర్, పైడిమర్రి వెంకటనారాయణ, చలా ప్రకాష్ రావు, ఇరుకుల్ల చెన్నకేశవరావు ఇమ్మడి రమేష్, యాద సుధాకర్, రాయపూడి వెంకటనారాయణ, ఓరుగంటి కిట్టు, యాద రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, జనార్ధన్, బెలిదే భరత్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర ,వాసవి క్లబ్ బాధ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమమే ప్రెస్‌క్లబ్ ఎజెండా..!

- భ్రమలతో కాకుండా వాస్తవంలో జీవించాలి
- గోపాల్‌పేట ప్రెస్‌క్లబ్ నూతన కమిటీకి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పాలకవర్గం ఎజెండాగా ఉండాలని సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అనేది అన్ని సంఘాల సమాహారమని..రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా నిలవాలని కోరారు. చిన్న చిన్న పొదుపులు కుటుంబాలనే కాకుండా సంఘాలను, గ్రూపులను ఎల్లప్పుడూ భద్రతగా ఉంచుతుందని అన్నారు. గోపాల్ పేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కూడా ఒక ఖాతా తెరిచి.. నెలకు ఇంత మొత్తాన్ని పొదుపు చేయాలని సూచించారు. ఆ మొత్తంతో జర్నలిస్టుల అనారోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎవరో ఏమో చేస్తారు అనే భ్రమల్లో ఉండకుండా జర్నలిస్టుల సమస్యలను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఏవైనా విభేదాలు తలెత్తినా ఒకరికొకరు నేరుగా మాట్లాడి పరిష్కారించుకోవాలని, మూడో వ్యక్తితో చెప్పుకోవడం వల్ల విభేదాలు తీవ్రమవుతాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు బొలెమోని రమేష్ మాట్లాడుతూ వ్యక్తిగత విభేదాల కంటే సంఘ సంక్షేమం ముఖ్యమని తెలిపారు. గోపాల్ పేట ప్రెస్ క్లబ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ వనపర్తి జిల్లా కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు లభించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే మేఘారెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, నిర్మాణంపై హామీ ఇచ్చారని అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో కూడా ఎలాంటి అపోహలకు గురికావొద్దని,అందరికీ కార్డులు ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు లక్ష్మణ్, రాము, ఖలీల్, సీనియర్ జర్నలిస్టులు దినేష్, కుమార్, రాజు, అంజి, రాజు, రాకేశ్, తిరుపతి, పురుషోత్తం, గోపాల్, తరుణ్, శ్రీనాథ్, గోపాల్ పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, కమిటీ సభ్యులు బలరాం, రాధాకృష్ణారెడ్డి, ప్రేమ్ కుమార్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో రైతులకు అధికలాభాలు





- కందాడ గ్రామంలో ఉద్యానవన యూనివర్సిటీ విద్యార్థుల రైతు సదస్సు

**చేవెళ్ల, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** ఉద్యానవన పంటలు పండించడం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ హార్టికల్చర్ విద్యార్థులు సూచించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ హార్టికల్చర్ విద్యార్థులు మోజర్ల 2021 సంవత్సరం (బ్యాచ్) ఆధ్వర్యంలో రైతు పరిశోధన రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించి రైతులకు ఉద్యాన పంటల పై పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో డాక్టర్ జ్యోతి, ప్రణీత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ ఉద్యాన పంటలు సాగు మెలుకువలు సేంద్రియ వ్యవసాయం తక్కువ నీటి సౌలభ్యంతో ఉద్యాన పంటలు పండించడం వల్ల రైతుల లాభాలు గడించవచ్చన్నారు. తేనెటీగల పెంపకం, మష్రూమ్, పోస్ట్ మేనేజ్మెంట్, వర్మీ కంపోస్ట్ తదితర అంశాల పై రైతులకు అవగాహన కల్పించామన్నారు. పువ్వులు, కూరగాయలు, తీగ జాతి పంటలకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉందని ఆ పంటలు పండిస్తే ఎక్కువ లాభాలు వస్తాయన్నారు. ఉద్యాన పంటలు పండించే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం హార్టికల్చర్ విద్యార్థులు స్వాతి,అఖిల, ప్రీతి , లావణ్య, రచన, అఖిల, శారద, సంతోష, సానియా, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి





- క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెంచ్ ప్రెస్,. పవర్ లిఫ్ట్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీల. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్ చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు, డ్రగ్స్, బెట్టింగ్లు, రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని.. పటాన్చెరులో ఏడుపుట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియం ఆధునికరించడం జరిగిందని గుర్తు చేశారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను.. క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అరవ రామకృష్ణ, వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు రేణుక, రిష్వంత్ రెడ్డి, షకీల్, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బంకులు ఫుల్.. ఇంధనం నిల్..

- మండలంలో మూత పడ్డ 2 పెట్రోలు బంకులు
- ప్రైవేట్‌గా లీటరు రూ.150లకు అమ్ముతున్న వ్యాపారులు..?



**కోదాడ(అనంతగిరి), నినాదం:** అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు 5 పెట్రోల్ బంకులు ఉన్నప్పటికీ ఉన్నప్పటికీ పెట్రోల్, డీజిల్ కోసం అనంతగిరి మండలంలోని 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. పూర్తి వివరాల్లోకి వెళితే వినియోగదారుల డిమాండ్ మేరకు ప్రభుత్వం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో ఐదు పెట్రోల్ బంకులు వున్నాయి. అనంతగిరి మండల కేంద్రంలో అమీనాబాద్ గ్రామానికి వెళ్లే మార్గంలో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఒకటి, రెండు పోలీస్ స్టేషన్ సమీపంలో, మూడు ఖానాపురం గ్రామ శివారులో, నాలుగు గొండ్రియల గ్రామ శివారులో, ఐదు శాంతినగర్ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పడింది. ఉన్న ఐదు పెట్రోల్ బంకులలో రెండు పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. ఖానాపురం గ్రామ శివారులో ఏర్పాటైన బంకు, మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని మరో పెట్రోల్ బంక్ నిలిపివేసినట్లు సమాచారం. కారణాలు తెలియదు కానీ నెలల తరబడి ఈ బంకులు మూసి ఉంటున్నాయి. దీంతో వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న ఒక బంక మాత్రమే ప్రజలకు రైతులకు ఉపయోగపడుతుంది. మిగిలిన బంకులు శాంతినగర్ జాతీయ రహదారి వెంట ఉండడం మరో బంకు గొండ్రియల గ్రామ శివారులో ఉండడంతో అక్కడ ప్రజలకు మాత్రమే ఈ బంకుల ఉపయోగపడుతున్నాయి. అనంతగిరి మండల కేంద్రం చుట్టూ ఉన్న సుమారు 15 గ్రామాలకు ఒక బంకు మాత్రమే అందుబాటులో ఉంది. ఇదే అదునుగా బావించి పెట్రోలు బంకుల నుంచి ప్రయివేట్ వ్యాపారులు తెచ్చి ఒక లీటర్ 150 నుంచి 160 రూపాయ లకు అమ్ముతున్నారు. పెట్రోలు లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. ఉన్న బంకులలో కూడా అధికారుల పర్యవేక్షణ లోపంతో బంకుల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాహనాల వినియోగ దారులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెట్రోల్ బంకుల్లో ఏర్పడినటువంటి సమస్యలను పరిష్కరించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు....

## రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...

**- సోమపంగు సహదేవ, టిడిపి పార్టీ అనంతగిరి మండలం ఉపాధ్యక్షులు**



మండలంలో ఐదు పెట్రోల్ బంకులు ఉన్నప్పటికీ రెండు మూతపడ్డాయి. రెండు బంకులు జాతీయ రహదారి అవతల వైపున ఉన్నాయి. కేవలం ఒక్క బంకు మాత్రమే ప్రజలకు రైతులకు వినియోగంలో ఉంది. పొలం పనుల సమయంలో డిజిల్ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మిగిలిన రెండు బంకులను కూడా వాడుకలోకి తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు

**చేవెళ్ల, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వరంగల్ జిల్లాలోని ఎలుకతుర్తి ప్రాంతంలో రజతోత్సవ సభ ఘనంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం లోని వివిధ మండలాల గ్రామాల నుంచి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.





# ఆస్తి తగాదాలతో తమ్ముడి కుటుంబంపై అన్న దాడి

- న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు






**డోర్నకల్ /మరిపెడ, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** ఆస్తి తగాదాలతో అన్నదమ్ముల మధ్య గొడవ జరగగా... తమ్ముడు భార్యపై అన్న పెట్రోల్‌తో దాడి చేయగా త్రుటిలో తప్పించుకున్నారు. దీంతో పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం, అలాగే ఇంటిముందు పార్క్ చేసి ఉన్న కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు చల్ల ఉమారవి తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు ఎకరాల భూమి విషయంలో గత పది సంవత్సరాల నుండి మా అన్న అయినా చల్ల సత్యనారాయణ భూ విషయంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, భూమిపై వస్తే బెదిరింపులకు గురి చేస్తూ వస్తున్నారన్నారు. మా తల్లిదండ్రులు చల్లా మల్సూర్ ఉపేంద్రకు ముగ్గురు సంతానమని పెద్దవాడు సత్యనారాయణ భూమి విషయంలో కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన అన్నదమ్ములకు ఇబ్బందులకు గురి చేస్తూ ఒక్కరే భూమిని ఆక్రమించుకున్నారన్నారు. ఈ విషయమై రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పోలీసులు ముగ్గురు సమభాగం తీసుకోవాలని తీర్పు చెప్పారన్నారు. అందులో భాగంగానే 5 ఎకరాల మామిడి తోటలో నా భాగంలో నేను మామిడికాయలు కోస్తూ ఉండగా, పెట్రోల్ బాటిల్‌తో వచ్చి నా భార్యపై దాడి చేయగా త్రుటిలో తప్పించుకోగా.. పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని.. అలాగే కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లతో కొట్టి ధ్వంసం చేశారన్నారు. రాజకీయ పలుకుబడితో నన్ను ఎవరు ఏం చేయలేరు అనే ధీమాతో సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, వీరారం గ్రామంలో బతకడానికి ఇబ్బందిగా ఉందని పోలీసులు నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొంతపల్లి నుంచి యువకులు నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ బలానికి తోడ్పడుతోందన్నారు. ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో పార్టీ ప్రభావాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. చేరిన వారిలో సుంకరి శంకర్ ముదిరాజ్,ఉప్పరి ఎల్లం, సుంకరి ఆంజనేయులు, మొగుళ్ళ బీరప్ప, తలారి శేఖర్, తలారి రాజు, సుంకరి సురేష్, బాలరాజు, సాయిబాబా, మహేష్, చంద్రయ్య, నిరుడి నరసింహ ఉన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన కల్పకూరి మల్లేష్ కూడా బీఆర్ఎస్ గూటికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముద్దంగుల గోపాల్, నాగేష్ గౌడ్, వినోద్ గౌడ్, రమేష్, చక్రపాణి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన మహబూబ్ బి మృతి చెందింది. ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆదివారం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తిరుపతి, ప్రవీణ్ సాగర్, కలీం లు మహబూబ్ బి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

### త్యాగానికి ప్రతిరూపం

# త్యాగరాయ శెట్టి

## విలువలకు కట్టుబడిన గొప్ప నేత త్యాగరాయ శెట్టి
## పిట్టి త్యాగరాయ శెట్టి వర్ధంతి



**మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి మ్నుందు , మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్ గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది. 1950లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మొత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు.**

పాలనా వ్యవహారాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్. త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పోరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్ధవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు.1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది.త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్ పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి. బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు. దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు. సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నా మనసును తీసుకెళ్లింది

ఓరుగల్లు వయ్యారపు సడక్ మీద
సడెన్ గా క్యాట్ వాక్ తో కన్పడింది ఓ శ్రీవల్లి
ముక్కుకు ముక్కెర చెవులకు కెంపులు
నడుము చుట్టూ నాగుపాములా వడ్డానం
పట్టు పరికిణి చేత పట్టి సంకకు సంచినేసి
కుచ్చుల జాకెట్ కుదురుగా వేసుకొని
కంటికి అందమ్మైన శిల్పం లా కనపడింది

మెత్తని పరుపులాంటి పెదాలపై నుండి నవ్వుల మల్లెలను నా పై విసిరేసి
ఆమె ఆర్ద్రత సూపులను గుండెలో గుచ్చి
పుష్పం పై తేనేటీగ మకరందాన్ని ఎలా తెల్వకుండా లాగుతుందో నా మదిని అలా
ఆమె లాగేసింది
కాలానికి కండ్లు కుట్టినవి కావచ్చు కాసేపు కూడా మాట్లడకుండా ఆమె కారెక్కి పోతూ
పోతూ నా మనసును తనతో తీసుకెల్లింది

ఇప్పుడు నా కాయాన్ని శూన్యం పూరించింది
పని మీద రోకు లేక కంటి మీద కునుకు లేక
పంటి కింద మెతుకు లేక పెయ్యి మీద సోయి లేక ఆమె ఇచ్చిన మత్తుకి ఇప్పుడు
నేను ఆఫ్ ఏసినా ఏకంగా ఎక్కడం లేదు
అణు క్షణం ఆమె రూపమే కండ్లలో కలియ తిరుగుతూ నాకు ఊపిరాడకుండా
చేస్తుంది

నేనిప్పుడు ఊహల్లో తేలిపోతూ నా మనసు
కాగితంపై ఎన్నో పదాలను కూరుస్తూ
కమ్మనైన కవితలు రాస్తున్నాను
ఆమె కనబడిన చోటుకు రోజు డ్యూటీగా
మార్చుకొని ఆ సన్నివేశాలను నా కంటి కమెరాతో రోజుకో ఎపిసోడ్ తీస్తున్నాను

**తాటిపాముల రమేశ్ ( తార )**
**వరంగల్**
**7981566031**

# అజరామరాలు... కాళ్ళకూరి నాటకాలు

### కాళ్ళకూరి నారాయణరావు జయంతి

**తెలుగు నాటక రంగ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాటకాలు... వరవిక్రయము, చింతామణి. ఆ రెండూ తెలుగు వైభవం చాటే నాటకాలు. రెండూ కూడా చలన చిత్రాలుగా రూపొంది ప్రజాదరణ పొందడం విశేషం. వరవిక్రయము అప్పటి సాంఘిక దురాచరాన్ని ఎండగడితే " చింతా మణి" సజావుగా నడిచే జీవితం ఎలా నాశనం అయిపోవచ్చో అద్దం పడుతుంది. ఆ నాటకాలను రచించి తెలుగు వారి హృదయా లలో చిరకాలం నిలచి పోయారు కాళ్ళకూరి నారాయణరావు.**

నారాయణ రావు కేవలం నాటక రచయిత మాత్రమే కాదు. బహు కళా ప్రపూర్ణులు. సంఘ సంస్కర్త, మొట్టమొదటి ప్రచురణ కర్త, హరికథకులు, కవి, నటులు, నాటకకర్త, పత్రికాధిపతి, మనో రంజని అనే పత్రికను నడిపారు. నాటి సమాజంలో ఉన్న దురాచా రాలను ఎత్తి చూపించి, నాటకాలుగా మలచి, ప్రదర్శించ డమే కాక, సంఘ సంస్కరణను ఆచరణలోనూ చూపించిన మహ నీయుడు కాళ్ళకూరి నారాయణ రావు. చక్కన్ని ఒరవడి, సంస్కారం, అధర్మాన్ని నిర్భయంగా ఎదుర్కొనే శక్తి, ధైర్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలపట్ల విశ్వాసం, బాధ్యతలు విస్మరించిన వారిని వెన్ను తట్టి లేపడం, సాంఘిక దురాచారాలపై ధ్వజం ఎత్తడం, ఇవన్ని కలిగలిపి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం కాళ్ళకూరి నారాయణ రావుది. ఆ కాలంలో కులాంతర వివాహం చేసుకోవడమంటే పెద్ద సాహసం. కళావంతురాలిని పెళ్లి చేసుకున్నారు. తనను కులం నుండి వెలివేసినా, లెక్కచేయని సాహసి, కవితారూప తపస్వి, బహు ప్రతిభా తేజస్వి. సంఘంలోని దురాచారాలను నాటకరాజాలుగా సృష్టించారు. చింతామణి, వర విక్రయం, మధుసేవ మొదలైన ఆయన విరచిత నాటకాలు అజరా మరమైనవి.కాళ్ళకూరి నారాయణరావు (ఏప్రిల్ 28, 1871 – జూన్ 27, 1927) నాటకకర్త, సంఘసంస్కర్త, ప్రథ మాంధ్ర ప్రచురణ కర్త, జాతీయ వాది, ఛాయా గ్రహణ వాద్యా దురంధరుడు, 'మహాకవి' బిరుదాంకితులు.

ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరము మండలం, మత్స్యపురి గ్రామంలో 1871, ఏప్రిల్ 28 న బంగారురాజు, తల్లి అన్నపూర్ణమ్మలకు జన్మించారు. అయన రచించిన నాటకాలలో చింతామణి (1921), వర విక్రయం (1923), మధుసేవ (1926) బాగా ప్రసిద్ధిచెందినవి. వాటిని చాలా మంది నాటకాలుగా ప్రదర్శించారు. తెలుగు సినిమాలుగా కూడా నిర్మించబడి మంచి విజయం సాధించాయి. తెలుగు నాటక రంగంలో పది అత్యుత్తమ నాటకాలలో చింతామణి ఒకటి. ఆ నాటకం చాలా ప్రసిద్ధి చెందింది. 1956లో పి.ఎస్. రామకృష్ణరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, భానుమతి ప్రధాన పాత్రలుగా భరణి స్టూడి యోస్ బ్యానర్ పై సినిమాగా నిర్మించారు. "చింతామణి " నాటకం తెలుగు నాటక రంగాన్ని ఓ ఊపు ఊపింది. ఒక వ్యసనం వ్యక్తిని ఎంత హీన స్థితికి దిగజారుస్తుందో, పర్యవసానాలు ఎంత దారుణ ముగా ఉంటాయో ప్రతిబింబిం చారు. ఆ నాటకానికి కనీ వినీ ఎరుగని ఆదరణ లభించింది. ఆదాయానికి లోటులేకండా ఇంకా మరిన్ని నాటకాలు సమర్పించ డానికి వీలుగా బోళ్ళు డబ్బు తెచ్చి పెట్టింది. చింతామణి నాటకం వేశ్యావృత్తికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న కాలంలో రాయ బడింది. వేశ్యావృత్తిని నిరసిస్తూ కాళ్లకూరి రచన ఈ నాటకం. ఆనాడు చింతామణిని ప్రదర్శించని నాటక సమాజమంటూ లేదు. ఈ నాటకంలోని పద్యాలు ప్రజల నోటిలో తాండవించాయి. సంస్కార భారతి వారు ఈ నాటకాన్ని ఇటీవల



కాలం వరకు ప్రదర్శించారు. ఆ నాటకం బహుళ ప్రాచుర్యం పొందింది. నేటికీ విజయవంతంగా ప్రదర్శిత మవుతోంది.

గురజాడ కాలంలో "కన్యాశుల్కం", తరువాత "వరవిక్రయం" అంతటి ఘనత లభించింది. రెండూ తెలుగు నాటక రంగ ఇతిహాసంలో ఆణి ముత్యాలే. కన్యాశుల్కం అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎదుర్కుం టే, వర విక్రయం ఆ కాలం సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ఆ సాంఘిక దుస్థితిని ఎండకడుతూ వచ్చింది.

గురజాడ " కన్యాశుల్కం" సాంఘిక దురాచారాలని ఖండిస్తూ, మార్పుకు అంకురార్పణ చేస్తే, కాళ్ళకూరి నారాయణరావు గారి సాంఘిక నాటకం – వరవిక్రయం (1921), అప్పటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ అనర్థ హేతు చర్యలు వ్యతిరేకిస్తూ, సాంఘిక ధర్మానికి పాటుపడింది.

ఆ కాలంలోని సామాజిక సమస్యలకు తనదైన విచార ధారతో విశ్లేషించి, లోకం తీరును వరవిక్రయం రూపంలో మలిచారు. పెళ్ళి చేసుకోవడానికి భారీగా కట్న కానుకలు వసూలు చేస్తూ, వివాహం ఐదు రోజులు జరిపించుకొని, వైభవోపేతముగా సేవలు చేయించుకోవడం, పిల్ల తల్లి తండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం వంటి పరిస్థితులను ప్రతిఘటించడానికి, నైతిక భాధ్యతలను నిర్వర్తించేందుకు పిలుపు నిచ్చారు.

సి.పిల్లయ్య 1939 లో వర విక్రయము సినిమా తీసారు. భానుమతి రామకృష్ణ ఆ సినిమాలో కాళింది గా నటించారు. ఈ చిత్రం ద్వారా ఆమెకు మంచి పేరు వచ్చింది. సింగరాజు లింగరాజుగా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి గారు వేశారు. "నటన అంటే అది" అని అనిపించు కున్నారు.

ఆయన రచనలలో...మద్యపానం వలన కలిగే దుష్పరిణామాలను ఎత్తి చూపిన నాటకం మధుసేవ. అలాగే రాజరాజ నరేంద్రుని కుమారుడని పేర్కొనే సారంగ ధరునికీ, చిత్రాంగికీ నడుమ జరిగిన కథ చిత్రాభ్యుదయం. అంతేగాక పద్మ వ్యూహం (1919) , సంసార నటన (1974 కళలో ధారవాహికగా ప్రచురితం) మొదలైన నాటకాలు కారణంలేని కంగారు (1920), దసరా తమాషాలు (1920), లుబ్ధ గ్రేసర చక్రవర్తి (1906), రూపాయి గమ్మత్తు (1920), ఘోరకలి (1921), మునిసిపల్ ముచ్చట్లు (1921), విదూషక కపటము (1921) వంటి ప్రహసనాలు ఆయన రచించారు. కాళ్ళకూరి 1919 లో రాసిన " పద్మవ్యూహం" నాటకంలో పద్యాలతో ఉన్న సంభాషణలను పొందు పరిచారు.

ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ...కాళ్లూరి శిష్యులు కాగా, కొత్తె వెంకటాచారి నారాయణరావు... నాటకాల మీద పి.హెచ్.డీ చేశారు. కాళ్ళ కూరి 1927, జూన్ 27న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# అడ్వర్టయింజింగ్ దిగ్గజం ఏజీకే

### ముద్రా కమ్యూనికేషన్స్ వ్యవస్థాపకులు ఎ.జి.కృష్ణమూర్తి జయంతి

మానవులు పుడతారు. చనిపోతారు . కొంతమంది మాత్రమే తమ జీవితంలో మేథో మథనంతో, స్వయం కృషితో, ప్రజలకు గుర్తుం డే, పనులు చేసి, చిరస్థాయిగా నిలిచి పోతారు. ప్రచార రంగంలో అలాంటి కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యాపార దిగ్గజం ఎ.జి.కృష్ణమూర్తి. దేశంలోనే ప్రచార రంగంలో తనదైన ముద్ర వేసుకున్న 'ముద్ర' వ్యవస్థాపకుడు ఎ.జి.కృష్ణమూర్తి. ముద్రా కమ్యూనికేషన్స్ (Mudra Communications) సంస్థాపక అధ్యక్షుడు ఎ. జి. కృష్ణమూర్తి. కేవలం 35 వేల నగదు తో, ఒకే ఒక క్లయింట్ తో వ్యాపార ప్రకటనా సంస్థ (advertising agency) స్థాపించి, కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారతదేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరుకునేలా కృషి చేశారు. ప్రభుత్వంలో చిన్న గుమస్తా ఉద్యోగం తో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఈ సంస్థని ఇంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయనచేత శభాష్ అనిపించు కున్నారు.

ఎ.జి.కృష్ణమూర్తి (అచ్యుతాని గోపాల కృష్ణమూర్తి) 1942, ఏప్రిల్ 28న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. అయన ముద్రా కమ్యూనికేషన్స్ సంస్థాపక అధ్యక్షులు. తెలుగువారు గర్వించదగ్గ వ్యాపార దిగ్గజం. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో బి.ఏ హానర్స్ పట్టా పుచ్చుకొని 1968లో 60, 70వ దశకాలలో వస్త్ర పరిశ్రమలో బాగా పేరున్న కాలికో మిల్స్ లో గిరాబెన్ సారాభాయికి సహాయకుడిగా చేరారు. 1972లో అదే కంపెనీకి చెందిన వ్యాపార ప్రకటన సంస్థ అయిన "శిల్పా అడ్వర్టైజింగ్" లో అకౌంట్ ఎగ్జిక్యూటివ్ గా పదోన్నతి పొందారు. 1976లో రిలయన్స్ సంస్థలకు అడ్వర్టైజింగ్ మేనేజరుగా చేరి, 4 సంవత్సరాలు తిరక్కుండానే సొంత వ్యాపార ప్రకటనా సంస్థ "ముద్రా కమ్యూనికేషన్స్" ను 1980, మార్చి 25న స్థాపించారు. రిలయన్స్ సంస్థ ప్రధాన కార్యా లయంలో అడ్వర్టయిజింగ్ డైరెక్టర్‌గా చేరిన ఏజీకే అడ్వర్టయి జింగ్ రంగంలో శిఖర సదృశుడైన ఫ్రాంక్ సియాయిస్‌తో కలసి అద్భుతాలు చేశారు. రిలయన్స్ సంస్థ ఉత్పత్తి చేసిన సిల్కు చీరలూ, ఇతర దుస్తులకూ విమల్ బ్రాండ్‌తో ప్రకటనలు తయారు చేయడంలో ఫ్రాంక్ అనేక విన్యాసాలు చేశారు. 'ఓన్లీ విమల్' అన్నది అం దరికీ, ఎప్పటికీ గుర్తు ఉండే సృజనాత్మక ప్రకటన. విమల్ కోసం తయారు చేసిన మొదటి అడ్వర్టయిజ్ మెంట్ ... "ఒక స్త్రీకి ఎన్నెన్నో మనో భావాలు". అడ్వర్టయిజ్ మెంటు రకరకాల రూపాలు సంతరించుకొని అత్యధికంగా పత్రికలలో, రేడియోలలో వచ్చి విమల్ చీరలకు అసాధారణమైన ఆదరణ తెచ్చింది. ఫ్రాంక్ సియాయిస్ సొంత ఏజెన్సీ పెట్టుకున్న తర్వాత, రిలయన్స్ ప్రత్యర్థులు ఆయన క్లయింట్లు అయిన కారణంగా రిలయన్స్ స్వయంగా ఒక అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని నెలకొల్పాలనీ, దానికి 'ముద్ర' అని పేరు పెట్టాలనీ ఏజీకే చేసిన సూచనను ధీరూభాయ్ అంబానీ



ఆమోదిం చారు. ఆయన రూ. 35 వేల నగదు తోను ఒకే ఒక క్లయింట్ తోను వ్యాపార ప్రకటనా సంస్థ స్థాపించారు. కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారత దేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరు కుంది. 1980లో ముద్ర వెలిసింది. ఒక వెలుగు వెలిగింది. కార్పొరేట్ రంగంలో "అడ్వర్టయింజింగ్ జీనియస్"గా ఏజీకే గుర్తింపు పొందారు. దేశ వ్యాప్తంగా విమల్ షోలు నిర్వహించి విమల్ విజయ పరంపరను కొనసాగించడంలో ఏజీకేది అద్వితీయమైన పాత్ర. 'ఐ లవ్ యూ రస్నా' కూడా ఆయన సృష్టే. ప్రభుత్వంలో చిన్న గుమస్తా ఉద్యోగంతో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఆ సంస్థను అంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయన చేత శభాష్ అనిపించు కున్నారు.ఆయన తమ అనుభవాలను పుస్తకాల రూపంలోనూ, పత్రికా శీర్షికల ద్వారా రాసి యువతను ఉత్తేజ పరిచారు. కృష్ణమూర్తి తెలుగు పత్రికలో వారం వారం అనే శీర్షికను, ఆంగ్ల పత్రికలలో ఏజికె స్పీక్ (AGK Speak) అనే శీర్షికను రాశారు. ఆయన 'ధీరూ భాయిజమ్' అనే పేరుతో తెలుగు లో, ఇంగ్లీష్‌లో పుస్తకం రాశారు. 'ఎదురీత' పేరుతో మరో పుస్త కం రాశారు. వ్యక్తి త్వ వికాసానికి దోహదం చేసే ఆయన రచన లను వివిధ భార తీయ భాషలలోకి అనువదిం చారు. 'ఇదండీ నా కథ' అనేది ఏజీకే ఆత్మకథ. అదే ఆయన చివరి రచ న. అంచెలంచెలుగా ఎదుగుతూ యాడ్స్ రంగ దిగ్గజ వ్యక్తుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న కృష్ణ మూర్తి తెలుగు, ఆంగ్లంలో 15కు పైగా పుస్త కాలు రచించారు.2013లో ఇఫ్ యు కెన్ డ్రీమ్ పేరుతో తన ఆత్మకథను పుస్తక రూపంలో విడుదల చేశారు. ముద్రా కమ్యూనికేషన్స్ చైర్మన్‌గా పదవీ విరమణ చేసిన తర్వాతఎ.జి.కె. బ్రాండ్ కన్సల్టింగ్‌ను స్థాపించారు. కాల మిస్టు గా, రచయితగా ఆంగ్లం లోనూ, తెలుగు లోనూ పలు వ్యాసాలు, పుస్త కాలు ప్రచురిం చారు. ఆయన పుస్తకాలు అతి కొద్దికాలంలో పలు భారతీయ భాషల్లో ప్రచురిం పబడి, ఎంతో మం దికి స్ఫూర్తినిచ్చి ఒక కొత్త ఒరవడిని సృష్టిం చాయి. ఆయన 73వ యేట ఫిబ్రవరి 5, 2016న హైదరాబాదులో మరణించారు.


**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### కార్మికుల ఆరోగ్యానికి యాజమాన్యాలు

# గొడుగులు పట్టాలి !

**(28 ఏప్రిల్ "ప్రపంచ పని ప్రదేశ భద్రత మరియు ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)**

ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం పొందే కనీస ప్రాథమిక హక్కు ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 28 ఏప్రిల్ రోజున "ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యం దినోత్సవం (వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్)" అనబడే కార్యక్రమాన్ని 2003 నుంచి ఐరాసకు చెందిన ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నిర్వహిస్తోంది. వృత్తిపరమైన ప్రమాదాలు, వ్యాధుల నివారణను ప్రోత్సహించడానికి, పని ప్రదేశాల్లో భద్రతతో పాటు ఆరోగ్యకర వాతావరణాన్ని పెంచడానికి అవసరమైన అవగాహనను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. కార్మికులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఉద్యోగంలో అనుకోని ప్రమాదాలు, వ్యాధులు అనే ప్రధాన సమస్యలతో 2.3 మిలియన్ల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు.



**పనిలో భద్రత, ఆరోగ్యాల కల్పనలో ఏఐ, డిజిటల్ టెక్నాలజీ పాత్ర:**

"ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం" వేదికగా ప్రభుత్వాలు, సంస్థలు, ట్రేడ్ యూనియన్లు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. 2025 ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం ఇతివృత్తంగా "పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య విప్లవం : ఏఐ మరియు డిజిటలైజేషన్ పాత్ర" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. దాదాపు 50% కార్మికులు పని ప్రదేశాల్లో అభద్రత, అనారోగ్యాలను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. ఆసియాలో కార్మికులు అత్యధికంగా వీటి బారినపడి ప్రాణాలు కోల్పోవడం లేదా అనారోగ్యాల కోరల్లో చిక్కడం ఆందోళనను కలిగిస్తున్నది. పని ప్రదేశ అనారోగ్యాల్లో హృద్రోగాలు అధికంగా నమోదు కావడం దురదృష్టకరం. ఐరాస – ఐఎల్ఓ వివరణ ప్రకారం పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యకర వాతావరణం పొందడం వారి కనీస హక్కు అని తెలుసుకోవాలి. అన్ని పనుల్లోకెల్ల గనుల్లో పని చేసే కార్మికులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు.

**అత్యాధునిక టెక్నాలజీ వాడకంతో తగ్గిన ప్రమాదాలు:**

వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పొందడానికి నేటి అత్యాధునిక ఏఐ, డిజిటల్ టెక్నాలజీలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ప్రమాదకరమైన పని ప్రదేశాలు, విష పదార్థాల నియంత్రణ, అతి ఉష్ణోగ్రతలు, ప్రమాదకర వాతావరణం లాంటి పరిస్థితుల్లో రోబోటిక్స్ వాడడం వల్ల పనులు త్వరగా, సులభంగా పూర్తి అవుతున్నాయి. రోబోలు, డ్రోన్లు లాంటి సాంకేతిక ఆవిష్కరణలతో ప్రమాదకరమైన పనులను తేలికగా చేయడం, ప్రమాద హెచ్చరికలకు డిజిటల్ సెన్సార్లు వాడడం సర్వసాధారణం అయిపోయింది. టెక్నాలజీని తొందరపడి వాడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కూడా తెలుసుకోవాలి. నేడు రోబోటిక్స్, ఏఐ – ఎంఎల్, ఎగ్జోస్కెలిటన్స్, మానవ రహిత వైమానిక వాహనాలు, ఐఓటి, రిమోట్ కంట్రోల్ వర్క్, వర్చువల్ అండ్ ఆగ్యుమెంటెడ్ రియాలిటీ లాంటి టెక్నాలజీలను ప్రమాదకర పని ప్రదేశాల్లో వినియోగించడం క్రమంగా పెరుగుతోంది.

వృత్తిపరమైన ఆరోగ్యం, సురక్షిత వాతావరణమే ప్రాధాన్యంగా సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, వాతావరణ మార్పులను అడ్డుకోవడం వల్ల ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 కూడా సుసాధ్యం అవుతాయని గమనించాలి. పని ప్రదేశాల్లో భద్రత కొరవడినపుడు కార్మికుల అనారోగ్యాలు పెరిగి వారితో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతూ, దీర్ఘకాలిక వ్యాధుల బారినపడతారని గమనించాలి. ఈ విషయాలన్నీ గమనిస్తూ పని ప్రదేశాల్లో సరైన భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడం వల్ల ఉత్పత్తి పెరిగి దేశాభివృద్ధి వేగమ పుంజుకుంటుందని తెలుసుకుందాం, శ్రామికుల ఆరోగ్యమే యాజమాన్యాల మహాభాగ్యమని నమ్ముదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# హాస్య బ్రహ్మ భమిడిపాటి

### .భమిడిపాటి కామేశ్వరరావు జయంతి

హాస్య చమత్కార యుక్త మాటలు, సంభాషణలు, రచనల కోసం జీవితాంతం తపించి, తపస్సు చేసి సిద్ధి పొందిన తాపసి భమిడిపాటి కామేశ్వర రావు. వాస్తవానికి ఆయన హాస్య సృష్టి కర్త. అందుకే హాస్య బ్రహ్మగా గుర్తింపు పొందారు. భమిడిపాటి కామేశ్వరరావు (ఏప్రిల్ 28, 1897 – ఆగష్టు 28, 1958) రచయిత, నటుడు, నాటక కర్త.

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ఏప్రిల్ 28, 1897 సంవత్సరంలో నరసావధానులు, లచ్చమ్మ దంపతులకు జన్మించారు. వీరు భీమవరంలో పాఠశాల విద్యను పూర్తి చేసి, ప్రతిభావంతులైన విద్యార్థులకిచ్చే ఉపకార వేతనం సహాయంతో, పిఠాపురం మహారాజా కళాశాలలో గణితంలో పట్టా పొందారు. తరువాత కొంత కాలం నరసాపురం, కాకినాడలలో ఉపాధ్యాయునిగా పని చేశారు. 1922లో ఎల్.టి పరీక్షలో ఉత్తీర్ణులై రాజమండ్రి వీరేశలింగం ఆస్తిక ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర అధ్యాపక పదవిలో స్థిరపడి, అదే పాఠశాలకు రెండు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఉపాధ్యా యునిగా పనిచేస్తూ వీరు చాలా నాటకాలు, నాటికలు, కథలు రచించారు. సమకాలీన సాంఘిక సమస్యలను తమ రచనలలో హాస్యరసాను రంజకంగా మలచిన ప్రజ్ఞాశాలి కావడం హాస్య బ్రహ్మ అని కొనియాడ బడ్డారు. త్యాగరాజు రచనలను, జీవితాన్ని చక్కగా పరిశీలించి రాగ, తాళ, వాద్యాలను ఆ గాయకుని భావానికి అనుగు ణంగా సమకూర్చుకుని 'త్యాగ రాజు ఆత్మ విచారం' రచన చేశారు. తన అభిప్రాయాలకు అనుగుణంగా రచించిన



తమ నాటకాలను రాజమండ్రి కళాశాల వార్షికోత్స వాలలో ఆయనే దర్శకత్వం వహించి ప్రదర్శించే వారు. ఆయన స్వయంగా నటులు కూడా. ద్విజేంద్ర లాల్ రచించిన 'చంద్రగుప్త'లో శక్తి సింహ పాత్ర పోషణ ద్వారా ఖ్యాతిని పొందారు.

కామేశ్వర రావు ఎక్కువగా నాటికలు ముఖ్యంగా హాస్య ప్రధానమైన రచనలు గావించారు. ఆయన నాటికలకు చాలాభాగం ఫ్రెంచి నాటక కర్త మోలియర్ వ్రాసిన నాటికలు ఆధారం. ఆయన అనేక విషయాల మీద వ్రాసిన వ్యాసాలు 20వ శతాబ్దపు మొదటి అర్థ భాగము లోని సామాజిక పరిస్థితులను తెలియ చేస్తాయి. ఆయన హాస్యం చదువరికి చురుక్కు మనిపిస్తుంది. ఆయన ఉత్తమమైన హాస్య రచనలతో ఎందరినో మనసారా నవ్వించిన వీరు 1958, ఆగష్టు 28 న పరమపదించారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల.**
**9440595494**

# యాప్‌లతో ఆర్థిక నేరాలకు పాల్పడుతోన్న ముఠా గుట్టు రట్టు



**విశాఖపట్నం, ఏప్రిల్ 27:** లోన్ యాప్‌ల ద్వారా ఆర్థిక నేరాలకి పాల్పడుతోన్న ముఠా గుట్టును విశాఖపట్నం నగర పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో ప్రధాన నిందితుడుతో సహా 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే రూ.60 లక్షల విలువైన క్రిప్టో కరెన్సీని పోలీ సులు సీజ్ చేశారు. ఆదివారం విశాఖపట్నంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విలేకర్లతో ఈ విషయాలను వివరించారు. రూ.2 వేలులోన్ యాప్‌లో అప్పు తీసుకున్న నరేంద్రను వేధించినకేసులోపురోగతి సాధించి నట్లు ఆయన తెలిపారు.

నరేంద్ర భార్య ఫోటోలను మార్ఫింగ్ చేసి సైబర్ నేరగాళ్లు బంధువులకు పంపారన్నారు. ఆ అవమాన భారంతో పెళ్లయిన 40 రోజులకు నరేంద్ర ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. ఈ లోన్ యాప్‌ను ఈ ముఠా.. పాకి స్థాన్ కేంద్రంగా నడుపుతోనట్లు గుర్తించామని తెలిపారు. దీని ద్వారా దాదాపు రూ.200 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. సుమారు భారత్ నుంచి 9 వేల మంది బా ధితులు ఈ ముఠా చేతిలో మోసపోయినట్లు గుర్తించామని ఆయన స్పష్టంచేశారు. ఈ ముఠా నుంచి 18 మొబైల్ ఫోన్లు,ఒక ల్యాప్ టాప్,54 సెల్ ఫోన్ సిమ్ములు స్వాధీనం చేసుకు న్నామని నగర సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి చెప్పారు.

విశాఖపట్నం మహారాణి పేట అంగటిదిబ్బ ప్రాంతానికి చెందిన ఎస్ నరేంద్ర ఆన్‌లైన్ లోన్ యాప్‌లో కొంత మొత్తంలో నగదు అప్పు తీసుకు న్నాడు. రూ.2 వేలు మినహా మిగిలినదంతా చెల్లించాడు. కానీ ఆ రూ.2 వేల కోసం అతడిని లోన్ యాప్ నిర్వాహకులు వేధించడం ప్రారంభించారు. అతడి భార్య ఫోన్‌కు మార్ఫింగ్ ఫొ టోలు పంపి నరేంద్రతో వెంటనే నగదు కట్టిం చాలని, లేకుంటే మరిన్ని ఫొటోలు పంపిస్తామని బెదిరించారు. హతాశురాలైన ఆమె ఏం జరిగిం దని భర్తను నిలదీయగా.. లోన్ యాప్ వాళ్లకు రెండు వేలు చెల్లించాలని చెప్పాడు. తమ వద్ద ఉన్న రూ.2 వేలు వెంటనే చెల్లించేశారు. అప్ప టికే యాప్ నిర్వాహకులు మార్ఫింగ్ ఫొటోలను నరేంద్ర ఫోన్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న వాళ్లం దరికీ పంపించేశారు. దాన్ని తీవ్ర అవమానంగా నరేంద్ర భావించాడు. భార్య నిద్రలో ఉండగా.. అతడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. నరేంద్ర ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకు న్నాడు. ఈ వివాహం జరిగి 40 రోజులైంది. దంపతులిద్దరూ చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

# స్వామి వారి చందనోత్సవం.. సమీక్షించిన హోం మంత్రి



**విశాఖపట్నం, ఏప్రిల్ 27:** సింహాచలంలో కొలువు తీరిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవంకు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వం గలపూడి అనిత వెల్లడించారు. ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం చందనోత్సవంకు సం బంధించిన ఏర్పాట్లును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సం దర్భంగా పలు సూచనలను దేవస్థానం ఉన్నతాధికారులకు ఆమె చేశారు. అనంతరం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామి వారిని భక్తులు ప్రశాం తంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. అయితే అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలతో ముగిస్తాయని స్పష్టం చేశారు. సింహాచలం పరిసర ప్రాంత్రాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

ఇక భక్తుల కోసం పెద్ద సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చందనోత్సవం సందర్భంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా.. వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో దేవస్థానం ఉన్నతాధికారులు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఐదుగురు మంత్రుల బృందం ఈ చందనోత్సవం ఏర్పాట్లుపై సమీక్షించారని మంత్రి అనిత గుర్తు చేశారు. ఈ ఏడాది స్వామి వారి చందనోత్సవానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో ఇటీవల వివిధ ఆలయాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు.

అంతకు ముందు ఇక స్వామి వారిని దర్శించుకొనేందుకు సింహాచలం దేవాలయానికి వచ్చిన హోం మంత్రి వంగలపూడి అనితకు ఆలయ మర్యాదలతో అధికారులు ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఆమె కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం చేశారు. తదానంతరం మంత్రి అనితకు స్వామి వారి చిత్ర పట్నాన్ని, ప్రసాదాన్ని ఆమెకు ఆలయ అధికారులు అందజేశారు. ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలో అప్పన్న చందనోత్సవం జరగనుంది. ఏడాది పొడవునా చందనరూపుడై ఉండే శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆ ఒక్కరోజే భక్తులకు నిజరూప దర్శనమిస్తారు. అందు కోసం రాష్ట్రం నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భారీగా భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను హోం మంత్రి అనిత సమీక్షించారు.

# ప్రధాని రాక వేళ మారుతున్న చంద్రబాబు లెక్కలు- కీలక నిర్ణయం



రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతి పనుల ప్రారంభం కోసం ప్రధాని మోదీ మే 2న రాను న్నారు. ఇందు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. రోడ్ షో ఏర్పాటు చేసారు. రైతులు ప్రధానికి అరుదైన స్వా గతం పలికేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రధానిసభలోఅమరావతి రైతులకు ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తున్నారు. బహి రంగసభలోనూ ప్రధాని ప్రసంగించనున్నారు. కాగా, ప్రధాని పర్యటన వేళ రాజధానిలో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లెక్కలతో ముందుకు వెళ్తున్నారు.

**ప్రధాని రాక వేళ**

ప్రధాని మోదీ మే 2న అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తాజాగా ఢిల్లీలో ప్రధానితో సీఎం చంద్రబాబు కలిసిన సమయంలో అమరావతి ప్రణాళికలను వివరించారు. ఆ సమయంలోనే పీఎం మోదీ అమరావతిలో జపాన్ 'మియావాకి' విధానం అమలు చేయాలని సూచించారు. ఇక, ఇటు అమరావతి విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పుడున్న 54 వేల ఎకరాలకు తోడు అద నంగా 44,676 ఎకరాలు సమీకరించనున్నారు. దీనికోసం మూడు మండలాల పరిధిలో 11 గ్రామాలను గుర్తిం చారు. కొత్తగా సేకరించే గ్రామాలతో కలిపి రాజధాని ప్రాంతం మొత్తం లక్ష ఎక రాలకు చేరుకుం టుంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూ రు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సమీకరణకు నోటిఫికేషన్ ఇవ్వగానే సిఆర్‌డిఏ సమీకరణ ప్రక్రియ చేపట్టనుంది.

**ప్రధానితో భేటీ**

అమరావతి రాజధానిగా ప్రకటించిన సమయంలో 2015లో తుళ్లూరు, మంగళగిరి, తాడే పల్లి మండలాల పరిధిలో ప్రస్తుత రాజధానిగా నిర్ణ యించిన ప్రాంతంలో సమీకరించిన భూముల్లో రైతులకు ఇప్పటి వరకూ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వలేదు. కొత్తగా మరోసారి పూలింగు అంటే రైతుల్లో ఆం దోళన మొదలైంది. ఇన్నర్ రింగురోడ్డుకు ఆనుకుని ఉన్న అన్ని ప్రాంతాలతోపాటు, ఎర్రుపాలెం, నం బూరు రైల్వేలైన్‌కు అవసరమైన భూములను కలిపి సమీకరణ చేయనున్నారు. ఇటీవల మంత్రి నారాయణ రాజధాని చుట్టుపక్కల స్మార్ట్ ఇండ్రస్టీస్ ఏర్పాటుకు భూ సమీకరణ చేస్తామని, ప్రజలు అంగీ కరించకపోతే సేకరణకు వెళతామనీ ప్రకటించారు. ఆయన అన్నదే తడవుగా పూలింగు పరిధిలోకి వచ్చే గ్రామాల్లో కూటమి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేశారు. అభ్యంతరాలున్నా రైతులందరూ అంగీకరించినట్లు ప్రకటించారు. కొత్తగా పూలింగు చేపట్టబోయే గ్రామాల్లో తుళ్లూరు మండల పరిధిలోని హరిశ్చంద్రాపురం, వడ్డమాను రెవెన్యూ గ్రామాలను పూర్తిగా చేర్చారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభిం చేందుకు వీలుగా సిఆర్‌డిఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలను రైతులతో సమావేశాలు నిర్వహించి ముందుగా వారిని సిద్ధం చేయాలని సూచించింది. ఈసారి పూలింగులో కొత్త జాతీయ రహదారి వరకూ చేపట్టనున్నారు.

## వివేకా కేసులో సాక్షుల మరణాలపై విచారణ వేగవంతం



**కడప, ఏప్రిల్ 26:** వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై సిట్ విచారణ చేపట్టింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృతితో ఈ కేసును ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని సిట్‌ను ఏర్పాటు చేసింది. వరుసగా సాక్షులు మృతి చెందడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వివేకా ఇంటి వాచ్‌మేన్ రంగన్న చనిపోవడానికి ముందు కె.శ్రీనివాసరెడ్డి 2019, సెప్టెంబరు 3న, వైఎస్ జగన్ వాహన డ్రైవరు నారాయణ యాదవ్ 2019 డిసెంబరు 6న, వైఎస్ భారతి తండ్రి డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 2020 అక్టోబరు 3న, గంగాధర్‌రెడ్డి 2022 జూలైలో, డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి 2025 జనవరి 10న మరణించారు. దీంతో కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న కె.శ్రీనివాసరెడ్డి బామ్మర్ది కసునూరు పరమేశ్వర్‌రెడ్డి ఇంటికి శనివారం సిట్ బృందం వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీసుస్టేషన్ తీసుకువెళ్లింది. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. రంగన్న పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నట్లు సమాచారం.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు భారీగా భక్తుల విరాళం




**తిరుమల :** ఆపద మొక్కులవాడు తిరుమల వేంకటేశ్వర స్వామికి పలువురు భక్తులు భారీగా విరాళాలను అందజేశారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు( రూ.1.50 కోట్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత ( %జూ=% ) కింద విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి ఆ సంస్థ జోనల్ హెడ్ కె ధారా సింగ్ నాయక్, రీజనల్ హెడ్ ఈ వెంకటేశ్వర్లు విరాళం చెక్కును అందజేశారు.

## రెచ్చిపోయిన వైసీపీ నేతలు.. టీడీపీ కార్యకర్తకు కత్తిపోట్లు




**కాకినాడ, ఏప్రిల్ 27:** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని పలువురు నేతల నుంచి కేడర్ వరకు చేసిన అవినీతి, అరాచకాలు అన్ని ఇన్ని కావు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 11 సీట్లకే పరిమితమైంది. దీంతో ఆ పార్టీ అధికారం కోల్పోవడమే కాదు.. ప్రతిపక్షహోదా సైతం దక్కలేదు. అలాంటి వేళ ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు గుండాల తీరుగా వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా టీడీపీ కార్యకర్తకు చెందిన భూమిని కాజేసేందుకు పన్నాగం సైతం పన్నారు. అందులోభాగంగా వైసీపీ కార్యకర్తలు కాస్తా గుండాలుగా మారి వీరంగం సృష్టించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దపురంకు చెందిన టీడీపీ కార్యకర్త జార్జి చక్రవర్తికి 2.54 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని కాజేసేందుకు పెద్దాపురంలోని వైసీపీ కార్యకర్తలు భారీ స్కెచ్ వేశారు. అయితే ఆదివారం తన పొలంలో జార్జ్ చక్రవర్తి .. పంట కోత కోస్తున్నారు. ఆ సమయంలో అతడిపై వైసీపీ కార్యకర్తలు కత్తులతో దాడి చేశారు. దీంతో జార్జ్ చక్రవర్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడి వీపు భాగంలో పలు కత్తిపోట్లు పడ్డాయి. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ఈ దాడిపై పోలీసులకు సమాచారం అందడంతో వారు ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ ఘటన ఎలా జరిగిందంటూ జార్జ్ చక్రవర్తితోపాటు ప్రత్యక్ష సాక్షులను వారు ప్రశ్నించారు. తనపై స్థానిక వైసీపీ కార్యకర్తలు వెన్న విజయ్ చక్రవర్తి, వైసీపీ కౌన్సిలర్ ఆరేళ్ల రాఘవ, పెదిరెడ్ల నాని, ఐతి మేరీ, కొత్తపల్లి సాయి కుమార్ దాడి చేశారని జార్జ్ చక్రవర్తి.. పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గతంలో ఈ వైసీపీ కార్యకర్తలపై దౌర్జన్యం, కొట్లాటల కేసులు సైతం నమోదయ్యాయని పోలీసులు వివరించారు.

మరోవైపు వైసీపీలో జరిగిన అవినీతి భాగోతాలను వరుసగా ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం వెలికి తీస్తోంది. తిరుపతి లడ్డు తయారీలో జంతు అవశేషాలకు చెందిన పదార్థాలు వినియోగించినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారంపై ప్రభత్వం సిట్ ఏర్పాటు చేసింది. అలాగే మద్యం కుంభకోణం అంశంపై దర్యాప్తు జరగుతోంది. ఇక ముంబై నటి వ్యవహారంలో వైసీపీ నేతతో పాటు పలువురు ఐపీఎస్‌లపై ఆరోపణలు రావడంతో వారు సైతం పోలీసులు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.

ఇంకోవైపు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎంపీపీ, టీడీపీ నేత వీరయ్య చౌదరిపై దుండగులు దాడి చేశారు. ఈ దాడిలో అతడు తీవ్రంగా గాయపడి మరణించాడు. ఈ నేపథ్యంలో ఈ దాడికి పాల్పడిన వారిని పటుకొనేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసింది. అలాగే వీరయ్య చౌదరి కుటుంబాన్ని సీఎం చంద్రబాబుతోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు పరామర్శించి.. ధైర్యం చెప్పిన సంగతి తెలిసిందే.

## ఏపీలో భారీ వర్షాలు.. నీట మునిగిన వరి ధాన్యం




ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయిని వాతావరణ శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలంలో భారీ వర్షం కురిసింది.

**కర్నూలు, ఏప్రిల్ 27:** ఏపీలోని వివిధ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలం నదిచాగి, మేలగనూరు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆ యా గ్రామాల్లో మోకాళ్ల లోతులో వర్షపు నీరు నిలిచింది. దీంతో కళ్లాలో ఆరబోసిన వరి ధాన్యం నీట మునిగింది. దీంతో ఆ యా గ్రామాలకు చెందిన రైతులు కన్నీటి పర్యంతమవుతోన్నారు.

రాష్ట్రంలో రానున్న మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు శనివారం వెల్లడించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షాలు పడతాయని.. కొన్ని జిల్లాల్లో మాత్రం ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. శుక్రవారం మహారాష్ట్ర దక్షిణ ప్రాంతాల నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ఉత్తర -దక్షిణ ద్రోణి ప్రస్తుతం తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా సముద్ర మట్టానికి 0.9కి.మీ ఎత్తులో విస్తరించ నుందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

దీని ఫలి తంగా బలమైన ఈదురు గాలులు సైతం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగం తో వీచే అవకాశముందని తెలిపింది.

## ఎక్కడా లేనివిధంగా వైసీపీ లిక్కర్ స్కాం



**పాలకొల్లు, ఏప్రిల్ 26:** వైసీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం లాంటిది దేశంలో మరెక్కడా జరగలేదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలంలో 'మన రైతు మన రామానాయుడు' కార్యక్రమంలో భాగంగా.. శనివారం ఆయన రూ.కోటితో పలు అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ డిస్టిలరీల్లో జరిగిన లిక్కర్ స్కాంతో పోలిస్తే జగన్ లిక్కర్ స్కాం ఎవరెస్టు శిఖరాన్ని తాకుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలి లిక్కర్, సాండ్, మైన్స్, భూముల దోపిడీపైనే నాడు జగన్ దృష్టిపెట్టాడని విమర్శించారు. వైసీపీ నాయకుల పెరట్లో తయారు చేసిన నాసిరకం కల్తీ మద్యంతో లక్షలాదిమంది అనారోగ్యం పాలయ్యారని, వందలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు 9నెలల పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని, ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్నారని రామానాయుడు చెప్పారు.

## వేసవి రద్దీ వేళ శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ - దర్శనాల్లో ఇక..



తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. ప్రతీ ఎటా వేసవి మూడు నెలలు కొండ పైన రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం రద్దీ కారణంగా టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు సదుపాయాలు కల్పిస్తోంది. అదే సమయంలో దర్శనం సమయానికే క్యూ లైన్లలోకి భక్తులు రావాలని టీటీడీ సూచిస్తోంది. ఇక, సాధారణ భక్తులకు సులభంగా దర్శనం కలిగించేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ కారణంగా మే, జూన్ లో బ్రేక్ దర్శనాల రద్దు పైన వస్తున్న వార్తల వేళ టీటీడీ స్పష్టత ఇచ్చింది.

**సిఫారసు లేఖలు రద్దు**

భక్తుల రద్దీ వేళ టీటీడీ బ్రేక్ దర్శనాల విషయంలో కొంత సస్పెన్స్ కొనసాగుతోంది. సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తిరుమల వెంకేటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల రద్దీ తాకిడి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో వీఐపీ, సిఫారసు లేఖల పై దర్శనాలు రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుంటున్నట్లు టీటీడీ బోర్డు సభ్య డు.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చెప్పినట్లుగా ప్రచారం సాగింది. మే, జూన్ లో రెండు నెలల పాటు కుటుంబా లతో తిరుమలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటున్న కారణంగా ఈ నిర్ణయం దిశగా ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో, భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మే 1 నుంచి జూన్ 30 వరకు వీఐపీ దర్శనాలతో పాటుగా సిఫారసు లేఖల పై సేవలు.. బ్రేక్ దర్శనాలు.. సుప్రభాతం దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రచారం సాగింది. తిరుమల తిరుపతి స్వామి వారి దర్శనం కోసం ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల సిఫార్సు లెటర్స్ రద్దుపై టీటీడీ పాలకమండలి ఎటువంటి తీర్మానం చేయలేదని స్పష్టం చేశారు. సిఫార్సు లెటర్స్ పై దర్శనాలు యధాతథంగా కొనసాగుతాయని వివరించారు. అయితే, వేసవి కాలంలో రద్దీ ఎక్కు వ గా ఉంటుందని అంచనా వేస్తున్న టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనాలను తగ్గించడానికి, సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించడానికి ఎక్కువ స్థలాన్ని కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నారు. వేసవి రద్దీ వేళ త్వరగా దర్శనం కోసం రెండు నుంచి మూడు నెలల ముందు గానే సిఫారసు లేఖలతో తిరుమల ప్రయాణం ఖరారు చేసుకున్న శ్రీవారి భక్తులకు ఈ స్పష్టత ఉప శమనంగా మారనుంది.

**దర్శనాలు యధాతథం..**

బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, లేఖలతో యధాతథంగా దర్శనాలు కొనసాగుతాయని నెహ్రూ క్లారిటీ ఇచ్చారు. తిరుమలలో శ్రీవారి భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతం కావడంతో భక్తులు తిరుమలకు పోటెత్తుతున్నారు. శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులతో 31 కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలకు పైగా సమయం పడుతోంది. ప్రముఖ నటుడు నాని ఆదివారం ఉదయం సుప్రభాత సేవలో స్వామి వారిని దర్శించుకున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కేంద్రం హెచ్చరికలతో జిల్లా పోలీసు, టీటీడీ విజిలెన్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలిపిరిలో తనిఖీలను కట్టుదిట్టం చేశారు.

## రేషన్ కార్డు లబ్ది దారులకు బిగ్ అలర్ట్



ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎంతో కాలంగా వాయిదా పడుతూ వస్తున్న నిర్ణయం అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇందు కోసం ముహూర్తం ఖరారు చేసింది. కొత్త రేషన్ కార్డుల పైన కసరత్తు కొనసాగుతోంది. ఇక డిజిటల్ కార్డుల జారీకి రంగం సిద్దం అవుతోంది. ఇదే సమయంలో ఈ నెలాఖరులోగా లబ్దిదారులు ఈ కేవైసీ పూర్తి చేయించాలని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. కాగా, ప్రభుత్వం ఇప్పుడు రేషన్ లబ్దిదారుల కోసం మరో నిర్ణయం ప్రకటించింది.

ఇక ప్రతీ నెలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పోషక విలువలతో కూడిన కంది పప్పుతో పాటు తృణధాన్యాలను అందించాలని నిర్ణయించింది. వచ్చే జూన్ నెల నుంచి రేషన్ సరుకులతోపాటు సబ్సిడీపై కిలో కందిపప్పు, ఉచితంగా రాగులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలోని 1.46 కోట్లకు పైగా ఉన్న రేషన్‌కార్డుదారులకు మూడు నెలలకు సరిపడేలా కందిపుప్పు, ఏడాదికి సరిపడా రాగుల సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. రేషన్‌కార్డుదారులతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ లబ్ధిదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడేలా రూ.500 కోట్ల విలువైన 47,037 టన్నుల కందిపప్పు, రూ.100 కోట్లకు పైగా విలువైన 25 వేల టన్నుల రాగులు సేకరిస్తోంది.

**టెండర్లు ఖరారు**

దీంతో పాటుగా 43,860 టన్నుల ఐఎస్ఎస్ గ్రేడ్ పంచదార (జూన్ నుంచి నవంబరు వరకు సరిపడేలా) సేకరణకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఎన్ఈఎంఎల్ పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించింది. టెండర్ల ప్రక్రియ ముగియడంతో నాణ్యమైన కందిపప్పును కిలో ప్యాకెట్ల రూపంలో రాష్ట్రంలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లకు రవాణా చేయనున్నారు. రాగులను క్వింటాళ్ల లెక్కన గోనెసంచుల్లో రవాణా చేయనున్నారు. ఇక.. ప్రభుత్వం ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైన కసరత్తు చేస్తోంది. దీనికి ముందుగానే లబ్దిదారులు ఈ కేవైసీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఆ తరువాత కొత్త కార్డుల దరఖాస్తుల పరిశీలన.. కొత్తవి జారీ పైన మార్గదర్శకాలను ప్రభుత్వం వెల్లడించనుంది.

# రజతోత్సవ సభకు భారీగా తరలిపోయిన జనం





### కిక్కిరిసిపోయిన వాహనాలు

మణుగూరు ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):

వరంగల్ లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ 25వ రజితోత్సవ సభకు ఆదివారం పినపాక నియోజకవర్గం ఏడు మండలాల నుంచి జనం భారీగా తరలి వెళ్లారు. సభకు బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన వాహనాలు కార్లు లోపెద్ద ఎత్తులో జనం తరలి వెళ్లారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ప్రజలు తండోపతండాలుగా తరలి వెళ్లారు. రజోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా జనం డాన్స్లు వేస్తూ కోలాహాలంగా వాహనాల్లో తరలి పోయారు. రజితోత్సవ సమావేశానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళటం టిఆర్ఎస్ పార్టీకి మరల పూర్వవైభవాన్ని చాటుకుంది. సభకు ముందు నుంచే పెద్ద ఎత్తులో స్థానిక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో ఉన్న నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. దీనిలో భాగంగానే ఆదివారం తర్లే వెళ్లే ప్రజలకు గ్రామ గ్రామానికి ఆర్టిసి బస్సులను ఇతర ప్రైవేటు వాహనాలను వందల సంఖ్యలో కార్లను ఏర్పాటు చేశారు. పినపాక నియోజకవర్గం లో ఎన్నికల్లో ఘోర పరాభిజయాన్ని చూసిన టిఆర్ఎస్ పార్టీ తన పూర్వ వైభవాన్ని చాటుకునేందుకు అంచెలంచెలుగా వ్యూహాలు వేస్తూ పైకి ఎదుగుతున్నారు. అక్కడక్కడ రవాణా శాఖ అధికారులు వాహనాలను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆ ప్రయత్నం అధిగమించి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ గత గత వైఫల్యాలను నెమరు వేసుకుంటూ కొత్త తరహాలో పుంతలు తొక్కుకుంటూ ఆనందంగా సభకు తరలి వెళ్లారు. కొంతమంది కార్యకర్తలు ఆర్థికంగా బలంగా ఉన్నవాళ్లు సొంత వాహనాలలో వరంగల్ కు తరలి వెళ్లారు. సభకు మహిళలు వృద్ధులు పురుషులు యువకులు సైతం పెద్ద ఎత్తున తరలిపోవడం కాంగ్రెస్ పార్టీలో గుబులు రేపుతుంది. శత్రువు బలపడటం కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడకపోవడంతో కుటిల ప్రయత్నాలు చేసిన ప్రజల ముందు ఇనుప సంకెళ్లు తొక్కుకుంటూ వెళ్లినట్టు జన ప్రభంజనం కొనసాగింది. జన ప్రభంజనం ఆనందోత్సవాల మధ్య మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డాన్స్ లేస్తూ నాట్యాలు చేస్తూ ఆనందోత్సవాలు స్వీట్లు పంచుకుంటూ సభకు తరలి వెళ్లారు.


## బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలు

- చలో వరంగల్ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు



ఆళ్లపల్లి ఏప్రిల్ 27 నినాదం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతాల రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరణలు చేసి చలో వరంగల్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు, మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు,ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, రెండో వార్డు సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ఆరిఫ్, కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య, కోపరేట్ డైరెక్టర్ సాంబశివరావు, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచులు శంకర్ బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, ప్రేమకళ, నిర్మల, మండల నాయకులు వేమూరి సత్యం, చిట్టిమల్ల బాబు, జగన్, కొమరం సతీష్, నిట్ట వెంకట్రావు, సుధాకర్, వేమూరి రవి, నవీన్,కీసరి నరేష్, బొమ్మెర సమ్మయ్య, ముసలయ్య, కంచర్ల రవి, చిరంజీవి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్ 27( నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.

## ఇద్దరు వ్యక్తులను కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం ఫౌండేషన్

ఖమ్మం, ఏప్రిల్27( నినాదం న్యూస్):

జూలై 2019 నాడు ఖమ్మం 3 టౌన్ పోలీస్ పరిధిలోని ప్రకాష్ నగర్ వద్ద గుర్తు తెలియని మతిసించలేని సుమారు 45 ఏళ్ల వయసున్న జుట్టు పెంచుకొని అంట్లు కట్టి మాసిన బట్టలతో చేతిలో కర్ర పట్టుకొని ప్రజలని ఇబ్బంది పెట్టగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా పోలీస్ వారు వెంటనే స్పందించి సదరు వ్యక్తి దగ్గరికి చేరుకొని మతిస్థిమితం లేని వ్యక్తిగా భావించి అన్నం ఫౌండేషన్కి సమాచారం ఇవ్వగా ఈ గుర్తు తెలియని మతించలేని వ్యక్తిని అత్యంత కష్టం మీద అన్నం ఫౌండేషన్ లో చేర్చుకోవడం జరిగినది మరొక గుర్తు తెలియని మతి స్థిమితం లేని వ్యక్తిని మార్చి 2022 నాడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గుర్తుతెలియని 50 సంవత్సరాల మతిస్థిమితం లేని మగ వ్యక్తి ప్రజల మీద రాళ్లేస్తుండగా ప్రజలు డయల్ 100 కి కాల్ చేయగా స్పందించిన పోలీసు వారు సదరు వ్యక్తి దగ్గరికి చేరుకొని వివరాలు సేకరించగా ఏమి చెప్పలేని స్థితి గడ్డం జుట్టు పెంచుకొని మాసిన బట్టలతో వికృత రూపంగా ప్రజలని భయభ్రాంతులను చేస్తుండగా కారేపల్లి పోలీసు వారు సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో వచ్చి సదరు మతిస్థిమితంలేని వ్యక్తిని అన్నం ఫౌండేషన్ కి అప్పగించగా అన్నం ఫౌండేషన్ కారేపల్లి నుండి ఖమ్మం తరలించి పైన పేర్కొన్న ఇద్దరికీ సపర్యాలు చేసి ఆకలి తీర్చి వైద్యం చేయించగా ఇటీవల కోలుకొని వారి కుటుంబ వివరాలు తెలియపరచగా ఇంటర్నెట్ ద్వారపైన పేర్కొన్న ఇద్దరు వ్యక్తుల కుటుంబ సభ్యుల సమాచారం ఇంటర్నెట్ ద్వారా నిజామాబాద్ జిల్లా బోధన్ మరియు నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా స్పందించిన పోలీస్ వారు పై ఇద్దరి కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొని ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా నిజామాబాద్ జిల్లా బోధన్లోని ఆచనపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ అజీమ్ను బోధన్ ఎస్సై సమక్షంలో కుటుంబ సభ్యులైన తమ్ముడు అబ్దుల్ నయీంకు మరియు కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు .



ఈ సందర్భంగా అబ్దుల్ అజీమ్ కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అబ్దుల్ అజీమ్ గత 15 సంవత్సరాలుగా మతిస్థిమితం కోల్పోయి కుటుంబ సభ్యులను ప్రజలను ఇబ్బంది పెట్టుచు ఎన్ని మందులు వాడినా తగ్గక గత నాలుగు సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయినాడు ఎంత వెతికినా మాకు ఆచూకీ దొరక క ఆశ వదులుకున్న తరుణంలో నేడు మా అన్న అబ్దుల్ అజీమ్ని చేరదీసి బాగు చేసి మాకు అప్పగించినందుకు అన్నం ఫౌండేషన్కి కృతజ్ఞతలు తెలిపినారు సన్మానంతో మరియొక వ్యక్తి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ గ్రామానికి చెందిన ఆవాల శ్రీనివాస్ మతిస్థిమితం కోల్పోయి గత 15 సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయి ఎన్ని చోట్ల వెతికిన ఆచూకీ దొరక క ఆశ వదులుకొని ఉన్నారు .అటువంటి తరుణంలో రాడు లేడు అనుకోని స్థితిలో ఆవాల శ్రీనివాసులు వర్ని పోలీస్ బండారు సురేష్ మరియు ఎత్తొండ గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో అప్పగించడం జరిగింది.

ఆవాల శ్రీనివాస్కు వివాహమై భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు ఈ సందర్భంగా పోలీసులు కుటుంబ సభ్యులు తప్పిపోయిన వ్యక్తిని ఎన్ని సంవత్సరాల తర్వాత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపినారు.

## పహాల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్





దమ్మపేట, ఏప్రిల్ 27(నినాదం న్యూస్): ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో యాత్రికులపై ఉగ్రదాడికి నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ దస్తగీర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులతో కలిసి జయలక్ష్మి థియేటర్ నుండి సెంట్ మేరీస్ పాఠశాల వరకు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ఉగ్రవాదులు చేసిన చర్యను తీవ్రంగా ఖండించారు. జై భారత్ పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ ఉగ్రదాడి కారణమైన ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దస్తగీర్ మాట్లాడుతూ ఉగ్రవా దులు జరిపిన దాడి అత్యంత హేయమైనదని పర్యాటకులపై ఉగ్రవాదుల అమానుష దాడి పాశవిక ఘటన అన్నారు. దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దాడులను ప్రోత్సహి స్తున్నవారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దాడులకు నిరసనగా యావత్ భారత ప్రజలు నినాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పాత్రికేయులు బజ్జూరి శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, నీలం రాజేశ్వరి, ఎస్కె ఖాసిం, ఎండి సాలార్, బొబ్బిలి రాకేష్, పరిటాల రాము, పందూరు కిరణ్, తంగేళ్లముడి శివ, యార్లగడ్డ మణికంఠ, సాయి, జుంజునూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మరో పేరు గుత్తా వెంకటేశ్వర్లు



ఖమ్మం ఏప్రిల్ 27( నినాదం న్యూస్): రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో గత 8 సంవత్సరాలుగా కుల మత రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేస్తూ ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీలు బియ్యాన్ని అందిస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు చిమ్మపూడి గ్రామంలో ఈ మధ్యనే స్వర్గస్తులైన ఖాదర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కేజీలు బియ్యాన్ని అందించిన ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్. వెంకటేశ్వర్లు . ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు నెంబర్లు గుండ్ల ముత్తయ్య , గంగిరెడ్డి విజయ్ రెడ్డి గ్రామ పెద్దలు వెంకట రెడ్డి , నీలం నాగేశ్వరావు, నీలం రమేష్, అప్పారావు, మదర్ సాబ్ , ఖాదర్ కుమారుడు రఫీ, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఎంతమందికి ఎన్నో సేవలు చేసిన గుత్తా సేవలను చిమ్మపూడి గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

## స్నేహ సొసైటీ వికలాంగులకు తల్లి పాత్ర పోషిస్తుంది

### స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) : స్నేహ సొసైటీ నిజామాబాద్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుందని స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ పాల్గొన్నారు.నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్రక్షన్ 33వ వార్షిక సాధారణ సభ సమావేశంను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంద విద్యార్థులు వివిధ రంగాలలో ప్రావీణ్యాన్ని చూపిస్తున్నారని ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ ఆటల పోటీలు , సైన్స్ ఫెయిర్ లాంటి అంశాల్లో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల సాధికారతకు గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆ సందర్భంగా జులై మాసంలో పెర్ల్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన స్నేహ సొసైటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ సబితా రాణి మాట్లాడుతూ ఒక సంస్థను స్థాపించి సేవలు అందించాలంటే సామాజిక దృక్పథం చాలా అవసరమని, మరి ఈ దృక్పథంతో పనిచేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను ఆమె సందర్భంగా అభినందించారు. స్నేహ సొసైటీకి తనవంతు కృషిగా లక్ష రూపాయలు విరాళాన్ని అందిస్తామని



ఆ డబ్బుతో దివ్యాంగులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలను అందించాలని ఆమె స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యను కోరారు. అంతకుముందు కార్యక్రమం ప్రారంభంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య స్నేహ సొసైటీ వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పించారు. ఈ నివేదికలో 2024- 25 సంవత్సరంలో స్నేహ సొసైటీ చేపట్టిన కార్యక్రమాలను, ఆ కార్యక్రమ నిర్వాహణకు కావలసిన సిబ్బంది,సంస్థకు వచ్చిన నిధులు, పెట్టిన ఖర్చులు సాధించిన విజయాలను సభకు వివరించారు. అనంతరం స్నేహ సొసైటీ పందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అందులో పాఠశాలలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. రాజేశ్వరి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ మానసిక వికలాంగుల పాఠశాలలో అందిస్తున్న సేవలను కార్యక్రమాలను వివరించారు భానుప్రియ సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సఖి కేంద్రం నిర్వహిస్తున్న సేవలు గురించి సభకు తెలియజేశారు బాలరాజు ప్రోగ్రామ్ మేనేజర్ స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అందిస్తున్న సేవల గురించి సభకు తెలియజేశారు.

అనంతరం స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం, శ్యాంసుందర్ లడ్డ,సుధాకర్ లు తమ సందే శాలను అందించారు. జూలై మాసంలో నిర్వహించబోయే పెర్ల్ సెలబ్రేషన్స్ కొరకు సావనీర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులైన డాక్టర్ మహిపాల్ డాక్టర్ సవిత రాణి, ,ఎస్ సిద్దయ్య, దయానంద్, వీరేశం, శ్యాం సుందర్ లడ్డ,సుధాకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ నిర్వహించే వివిధ కార్యక్రమాల సిబ్బంది పాల్గొన్నారు.

## యరగర్ల పిచ్చయ్య భౌతిక కాయానికి నివాళులు



ఖమ్మం, ఏప్రిల్27( నినాదం న్యూస్): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తండ్రిగారైన యరగర్ల పిచ్చయ్య శనివారం సాయంత్రం వారి నివాసం వివి పాలెం లో అనారోగ్యంతో చనిపోయారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు పిచ్చయ్య గారి భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారులు హనుమంతరావు నాగరాజు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనకు జన్మనిచ్చి, తమ జీవితాన్ని ధారపోసి మనలను ఉన్నత స్థితికి చేర్చిన కన్న తండ్రి మరణం తన సంతానానికి ఎంతో వేదన మిగిలిస్తుందని మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య గారి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,తోట రామారావు, వాగదాని కోటేశ్వర రావు, శెట్టి రంగారావు, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య పంకు మురళి, పంకు కిషోర్, పంకు అప్పారావు, పంకు నరసింహారావు,పరిటాల భద్రయ్య,వీరబాబు, పల్లపు భద్రం, లింగయ్య, తదితర యాదవ సంఘం ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## రమణ కుటుంబానికి షబ్బీర్ అలీ చేయూత

### రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేత



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హిందూ ఫోటోగ్రాఫర్ రమణకు ప్రభుత్వ సలహాదారు,నిజామాబాద్ అర్బన్ ఇంచార్జీ షబ్బీర్ అలీ రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం రమణ సతీమణి కి నగదును అందించారు. హిందూ పత్రిక రెసిడెన్సీ ఎడిటర్ రవిరెడ్డి సూచన మేరకు షబ్బీర్ అలీ ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె - ఐజెయూ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్,యూనియన్ ప్రతినిధులు అహ్మద్ అలీఖాన్, ధనుంజయ్, గోవిందరాజు, రతన్ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే..

- కనుకుల గిద్దలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు.
- జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమానికి విశేష స్పందన
- పాహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించిన నేతలు



జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)

ఒక్క అడుగుతో మొదలై లక్షల మందితో జై బాపు, జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతంగా వాడ,వాడలా,గ్రామ,గ్రామాన కొనసాగుతుందని ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్, మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని కనుకులగిద్ద గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో భారీ పాదయాత్ర నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని ,ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని అన్నారు.దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, హుజురాబాద్ నియోజకవర్గం ముందు వరసలో ఉందని అన్నారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రణవ్ కు అభినందనలు తెలియజేశారు.అనంతరం రాజ్యాంగ పరిరక్షణ తామంతా కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.పాహెల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపి,కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ,కూడా చైర్మన్,హుజురాబాద్ రాజ్యాంగ పరిరక్షణ ఇంచార్జి ఇనుగాల వెంకట రామిరెడ్డి, పరిరక్షణ పాదయాత్ర కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రుద్ర సంతోష్, కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, ఏస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, మండల శాఖ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,మార్కెట్ చైర్మెన్లు, డైరెక్టర్ల, ఇళ్ళంధకుంట దేవస్థాన చైర్మెన్, డైరెక్టర్లు, హుజు రాబాద్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్కు కమిషన్ల పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ) : కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులకు కమిషన్ లపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని,ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. అకాల వర్షం కారణంగా నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లో తడిసిన ధాన్యాన్ని ధన్ పాల్ పరామర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ కొంటామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు,హమాలీలు,లారీల కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు, 40 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్తో ధన్ పాల్ ఫోన్ లో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఫసల్ బీమా యోజన అమలు చేస్తుంటే రాష్ట్రంలో అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ, గంజ్ ఇన్ చార్జి శకుంతల,బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సెక్రటరి విశ్వనాథన్ను కలిసిన మైనారిటీ చైర్మన్

### మొహమ్మద్ తాజోద్దీన్ జిల్లా మైనారిటీ చైర్మన్



కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్): ఏఐసీసీ సెక్రటరి తెలంగాణ ఇంచార్జ్ విశ్వనాథన్ని కరీంనగర్ ఇం చార్జ్ సమిండ్ల శ్రీనివాస్ని అధివారం రోజున మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలు వడం జరిగింది. కలసిన వారిలో జిల్లా మైనారిటీ చైర్మన్ మహ మ్మద్ తజోద్దీన్, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ సత్య ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేహాల్ అహ్మద్, మొహమ్మద్ కలిమోద్దీన్, కె రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజాసేవలో లయన్స్ క్లబ్‌కు గుర్తింపు



**నూతనకల్ ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** పేద ప్రజలకు సేవ చేయుటలో లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుం దని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందు కృష్ణయ్య,నాగం సుధీర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆదివారం సమత మీరా ఫారా మెడికల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సామాజిక సేవే లక్ష్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన కమిటీ సభ్యులు రవీందర్, రామకృష్ణారెడ్డి, గంగరాజు, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, నాగులు మీరా వివిధ హోదాలో కమిటీ మెంబర్ గా ఏకగ్రీయంగా ఎన్నుకోబడ్డారు.

## ఘనంగా ముగిసిన మాకుల జాతర

- సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పా ట్లు,నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.విధి నిర్వహణలో సహకరించిన లిపోలీస్,మున్సిపల్, రెవెన్యూ,ఆరోగ్య,విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకులి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు.జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మే 12నుండి యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు



**నర్సంపేట, ఏప్రిల్ 27(నినాదం):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత,అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్తూపం వద్ద జరుగుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ పేరబోయిన చేరాలు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు,డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, గ్రామ మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్,గీసపాక కొమురయ్య, గ్రామ నాయకులు పేరబోయిన ఐలోని, గటికె కోటేశ్వర్, సిరి బొమ్మల భాస్కర్,లాల్ మహమ్మద్, సిరి బొమ్మల సుధాకర్, లాసాని బాబురావు,పకిడే చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన గులాబీ శ్రేణులు




**నర్సంపేట, ఏప్రిల్ 27(నినాదం):** రాష్ట్ర నాయకులు రాయుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం సభకు భారీగా తరలి వెల్లారు.నల్లబెల్లి మండలం నుండి బానోతు సారంగపాణి,మాజీ ఎంపీపీ. ఊడ్గుల ప్రవీణ్ గౌడ్, ఖానాపురం నుండి మాజీ ఎంపీపీ. వేముల పల్లి ప్రకాష్ రావు, నెక్కొండ నుండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య, ధోనికేన సారంగపాణి గౌడ్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లడం జరిగింది.బిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు వెళ్లే ముందు అమరవీరుల కు ఘనంగా నివాళులర్పించి పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగలి వెంకట్ నారాయణ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,పట్టణ కార్యదర్శి వెన్న ముద్దల శ్రీధర్ రెడ్డి,పట్టణ యువజన అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి,హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, నాగిశెట్టి ప్రసాద్,శివరాత్రి స్వామి,పుల్లూరు స్వామి,పిండం వెంకటేశ్వర్లు,దేవోజు సదానందం, వార్డు అధ్యక్షుడు రాయరాకుల సారంగం,పెండ్యాల యాదగిరి,ఐలోని శ్రీనివాస్, పెరమండ్ల రవి,ఆబోతు రాజు,సాలయ్య, బీరం నాగిరెడ్డి, బాబు, తోట సదానందం, రావుల సతీష్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే ఇర్ఫాన్, నాయిని వేణు, పైసా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోళ్ల రచనకు ఘన సన్మానం



**నర్సంపేట, ఏప్రిల్ 27(నినాదం):** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన బోళ్ల రజితరవీందర్ ల కుమార్తె బోళ్ల రచన వరంగల్ జిల్లా ఉర్సుగుట్టలోని ఎం జె పి కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసి లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. అత్యున్నతమైన ప్రతిభను కనపరిచినందుకుగాను హైదరాబాదులోని టూరిజం ప్లాజా లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రచననుఆదివారం ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థినికి పదివేల రూపాయల చెక్కుతో పాటు సర్టిఫికెట్ ను అందించారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన బోళ్ల రచన అత్యున్నతమైన మార్కులు సాధించి మంత్రి చేతుల మీదుగా సన్మానం పొంది పదివేల రూపాయల చెక్కును పొందినందుకుగాను గ్రామస్తులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉర్సుగుట్టలోని ఎం జె పి కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి, లెక్చరర్ లు పాల్గొని అభినందించారు.

## అరుణాచలం శివయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు



**నర్సంపేట, ఏప్రిల్ 27(నినాదం):** తమిళనాడు రాష్ట్రం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం అరుణాచలం శివయ్యను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకోవడం జరిగింది. అరుణాచలం ఆలయం చుట్టూ ఎమ్మెల్యే దొంతి -షాలిని రెడ్డి దంపతులు, కూతురు శాలిని రెడ్డి గిరి ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, నర్సంపేట నియోజకవర్గం లోని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనిఅరుణాచలంశివయ్య ను కోరుకున్నట్లు తెలిపారు.

# ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- యువతతో సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలి
- రాష్ట్ర ప్రగతిలో యువత బాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అందివచ్చిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై నిలబడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాలులో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి కోసం ఇతర జిల్లాలకు సైతం వెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పంజాబ్ నుండి, ఎస్పి మహారాష్ట్ర నుండి వచ్చి మన జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారని, యువత. ఉన్న చోటనే ఉద్యోగం చేయాలన్న లక్ష్యాన్ని విడనాడాలని స్పష్టం చేశారు. జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం సాధించడానికి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు లేక మద్యం, మత్తు పదార్థాలు కు బానిసలవుతున్నారని, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి కల్పన వల్ల జీవనోపాధి. లభిస్తుందని, తద్వారా ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఎంతో సంతోషపడతారని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 80కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్? అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్?లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. భవిష్యత్‌లోనే జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు కొరకు పరిశ్రమలను తీసుకురావడం ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ఈ రోజు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు, ఈ జాబ్ మేళా నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 80 పరిశ్రమ లు జాబ్ మేళాలో పాల్గొన్నారని, 10 వేల మందికి పైగా నిరుద్యోగులు ఆన్లైన్ ద్వారా నమోదు అయినట్లు తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలు వేసి యువతకు సమాచారాన్ని చేరువ చేసినట్లు తెలిపారు. యువత అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంపెనీల్లో మన రాష్ట్రంలో ఏ జిల్లాలో అవకాశం కల్పించిన అక్కడికి వెళ్లి ఉద్యోగం చేసుకుంటూ తదుపరి మరింత ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మొదటి ఉద్యోగం ఎంతో మధురానుభూతినిస్తోందని ఈ అవకాశాన్ని ఆసరా చేసుకుని మరిన్ని ఉద్యోగాలు సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు. విస్తృతంగా ప్రచారం చేసిన మీడియాను అభినందించారు.

## బీఆర్ఎస్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- రాబోయేది బీఆర్ఎస్ గవర్నమెంటే..
- మాజీ వార్డ్ కౌన్సిలర్ పానుగోత్ వెంకన్న



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి 25 వ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డ్ లో మాజీ వార్డ్ కౌన్సిలర్ పానుగోత్ వేంకన్నా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర సాధనను నెరవేర్చిన ప్రజా నాయకుడు మాజీ సీఎం కెసిఆర్ అని అన్నారు...బీడు బడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.. వరంగల్ లో ఎలకతుర్తిలో జరిగే సభ కోసం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చీమల దండు లాగా కదిలరన్నారు...ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు లతీఫ్,మాజీ వార్డ్ మెంబర్ రెడ్యా,బోడ వీరన్న,మాజీ ఎంపీటీసీ కేలోత్ వస్రం,బోడ రాంకోటి,బోడ భాస్కర్,బోడ శ్రీను, మాజీ కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఎస్కే మాక్సద్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మే 1న జరిగే మేడే కార్యక్రమాలను వాడ వాడలో జెండాలను ఆవిష్కరించి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినాల కోసం జరిగిన అనేక పోరాటాలు, వేలాది మంది కార్మికుల అమరత్వం ద్వారా ఏర్పడినదే మేడే అన్నారు కానీ, దానికి భిన్నంగా నేటి కేంద్ర పాలకులు మళ్లీ పనిదినాలను 14, గంటలకు పెంచే పనిలో ఉందన్నారు, కనీస వేతనాల ఊసే లేదన్నారు కానీ పాలకులు మాత్రం వారి వేతనాలను వారి ఇష్టం వచ్చినట్లు పెంచుకోవడానికి ఎలాంటి చట్టాలు అడ్డం రావడం లేదని కార్మికులకు వేతనాలు పెంచాలంటే అనేకమైన అడ్డంకులు సృష్టించడం పాలకుల పనైపోయిందని అన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పును కూడా పాలకులు అమలు చేయడం లేదన్నారు కార్మిక వర్గం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆ స్ఫూర్తి తో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం డి, అంజద్ పాష మాట్లాడుతూ రైతులు అంతా భూభారతి చట్టాన్ని వినియయోగించుకోవాలని కోరారు అలాగే సబ్బండ వర్గాల ప్రజానీకం మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్దండి కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంజం కొమురయ్య, మెడికల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుడిమె సదయ్య ,మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కొయ్యడ లక్ష్మి,,మట్టెవాడ పెద్దరాజన్న ,నటరాజ్, జక్కుల అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ద్రోహులను కఠినంగా శిక్షించాలి

- బైండ్లకుమార్



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఈ దేశంలో ఉంటూ ఈ దేశం తిండి తింటూ పరాయి దేశం పాట పాడే వారిని దేశ ద్రోహులుగా ప్రకటించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని టెలికం బోర్డు మెంబర్ బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ అన్నారు. ఆదివారం పటాన్చెరులో టెలికం బోర్డు మెంబర్ బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ మాట్లాడుతూ మొన్నా పా హాల్గాం జరిగిన సంఘటనలను గుర్తుచేస్తూ ప్రాణాలు కూలి పోయిన ప్రతి కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది ఎంత దారుణమైన సంఘటన అంటే ఉగ్రవాదులు హిందువుల ముస్లింల అని ప్యాంటులను విప్పదీసి చూసి మరీ కాల్చిన ఆ మతోన్మాద ఉగ్రవాదులను పట్టుకొని బహిరంగంగా కాల్చి చంపాలి అని డిమాండ్ చేయడం జరిగింది. మతోన్మాదులు కొంతమంది ఈ దేశంలో ఉంటూ ఈ దేశం తిండి తింటూ పాకిస్తాన్ ఉగ్రవాదులకు వత్తాసు పలుకుతున్న వారిని వారు ఎవ్వరైనా సరే ఏ మతానికి చెందిన వారైనా సరే వెంటనే దేశద్రోహులు కింద ప్రకటించి వారిని శిక్షించాలని కోరారు. అదేవిధంగా దేశానికి ఎలాంటి ప్రమాదం వచ్చిన దేశంలో ఉన్న 140 కోట్ల మంది ఏకమై కులాలకు మతాలకు అతీతంగా దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఉగ్రవాదం నశింప చేసే వరకు 140 కోట్ల మంది ఏకమై దేశభక్తితో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉండాలని బైండ్ల కుమార్ కోరారు ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కౌన్సిలర్ శంషాబాద్ రాజు న్యాయవాది ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్27(నినాదం న్యూస్):** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా చనిపోయిన మృతువీరులకు నివాళులర్పించుటకు మౌలాలి లోని జవహర్ నగర్ వద్ద నుండి ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్ ర్యాలీ ప్రారంభమై కాలనీ కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందూ ముస్లిం అనే బేధాభిప్రాయాలు లేకుండా ప్రజలు పాల్గొని భారత దేశ ఐక్యతను చాటుకున్నారు. ర్యాలీలో హమ్ పూర ఏకే హై హిందూ ముస్లిం భాయి భాయి, పాకిస్తాన్ డౌన్ డౌన్ అని టెర్రరిస్ట్ ల అరాచకాన్ని ఖండిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమానికి 139 డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ 139 డివిజన్ ప్రెసిడెంట్ ఉమేష్ సింగ్ కాలనీ ప్రెసిడెంట్ నారాయణ జాన్, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్, ముత్యం రెడ్డి, సోమా రాములు, వెంకటప్పయా, మల్లేష్ గౌడ్, కొండయ్య, శ్రీశైలం, అన్నపూర్ణ, అంజుబాయ్ లక్ష్మి నర్సమ్మ, మాధవి, పద్మావతి, పద్మా, శ్రీలత,ఇతర నాయకులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

## జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడి దేశ ప్రజలను కలిసి వేసింది

- జేఎంసి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కలేషా




**జవహర్‌నగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడి దేశ ప్రజలను కలిచివేసిందని, ఇలాంటి చర్యలను మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాల్సిన సంఘటనగా చూడాలని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ ఎండి పాషా మియా, స్థానిక నేత టి.కాలేషా అన్నారు. జవహర్ నగర్ లో ఆదివారం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడికి గురి అయ్యే మరణించిన వారికి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ దేశ సరిహద్దుల మధ్య భారత దేశంలో నెలకొన్న ఉద్రిక్తతల నివారణకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** మండలంలోని గడియ గౌరారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకుడు, ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు ఆదివారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రజితోత్సవ వేడుకల్లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్. పార్టీ నాయకులు ఉజ్జిని రఘురాం రావు, తంగేళ్ళ శ్రీనివాస్, ఎస్కె. జానీ, వి. పాపయ్య ,గండికోట ఈదయ్య ,నడిపల్లి మహేష్ ,సురకారపు యాదయ్య ,పెనివెల్లి ముత్యాలు ,వి. శేఖర్ రాజాశేఖర్ వి ,అంజనేయులు కంబాలపల్లి యాదయ్య ,తంగెళ్ల గిరి ,కంబాలపల్లి మైసయ్య ,కంబాలపల్లి రాములు ,జక్కుల కృష్ణయ్య, గండికోట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు భారీగా బయలుదేరిన నాయకులు



**కోదాడ,ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం వరంగల్ జిల్లా లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ బహిరంగ సభకు అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామం నుండి భారీ సంఖ్యలో నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఓరుగల్లు సభకు బయలుదేరుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలను చూసి కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుందన్నారు.ఈ భారీ బహిరంగ సభ ఇచ్చిన స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామన్నారు.అనంతరం గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా రవి బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తే,గుగులోతు శ్రీనివాస్ జెండా ఊపి చలో వరంగల్ యాత్రను ప్రారంభించారు.వరంగల్ వెళ్ళిన వారిలో మాజీ సర్పంచ్ గుగులోతు పంతులు, సైదులు, లచ్య,గొప్య, రవి,భరద్వాజ్, ఉద్యమ కారులు గుగులోతు సైదులు,మోతిలాల్,శ్రీను,తులసిరామ్ సుబ్బారావు,రామకృష్ణ, లింగా,వెంకన్న,చిన్న,శ్రీను మరియు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చలో వరంగల్ మహాసభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని అనంతగిరి మండలంలోని ఖానాపురం, వెంకట్రాపురం, అజ్మీర తండా గ్రామాలలోని నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీగా వరంగల్ లో జరిగే సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాకుంభమేళాను తలపించేలా జనజాతర జరగబోతుందని ఈ పండుగను కన్నులారా వీక్షించాలని ప్రజలు లక్షలాదిగా తరలివస్తున్నారని తెలంగాణ అంటేనే కెసిఆర్, కెసిఆర్ అంటేనే తెలంగాణ అని అన్నారు. కెసిఆర్ గారు మరో చరిత్రకు శ్రీకారం చుడుతున్నారని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని ప్రజలంతా కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఐతనబోయిన వెంకటేశ్వర్లు, భానోత్ ప్రసాద్, ఉయ్యాల వీరయ్య గౌడ్, శీలం సత్యనారాయణ, సూదుల రామయ్య, వీరయ్య, మంగయ్య ,సుందర్రావు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నార్ల సురేష్ ఆధ్వర్యంలో చలో వరంగల్



**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ నుండి వరంగల్ లో జరుగు బహిరంగ సభకు నార్ల సురేష్ బి ఆర్ ఎస్ నాయకులుఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లారు సురేష్ మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో బహిరంగ సభకు బయలుదేరితే వెళు న్నామని అన్నారు. కెసిఆర్ ప్రసంగాన్ని వినాలని భగవంతుని దర్శనార్థం వెళ్లే తరహాలో వంట వార్పుతో దారి మధ్యలో వన భోజనం భోజనాలు చేసుకుంటూ పండుగ వాతావరణం కనిపించేలా ప్రజలందరూ బహిరంగ సభకు బయలుదేరుతున్నారు ఈ కార్యక్రమంలో సులోచన, శ్రీనివాస్, వంశీ, శ్రీరాములు, కవిత, నాగరాణి, ఆశ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు




**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కనివిని రీతిలో వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభకు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గులాబీ జెండా ఎగురవేసి చలో వరంగల్ కు ఉత్సాహంతో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో లడ్డు, సుధీర్, రాపర్తి చంద్రశేఖర్, వి ఎన్ రాజు, రాజేందర్, శ్రీనివాస్, సూర్య ప్రకాశ్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ , సతీష్, లోకేష్, జార్జ్ ,మార్షల్, ఉద్యమకారులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## మెగా వైద్య శిబిరం ఏర్పాటు ప్రశంసనీయం

• రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా రాహుల్ చాతి ఆస్పత్రి వారు చూపుతున్న ఔదార్యం మరువలేనిదని, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ గౌలీ దొడ్డిలో రాహుల్ చాతి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే కార్పొరేట్ ఆసుపత్రులలో డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకునే స్థితిలో లేక చాలామంది పేదవారు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇలాంటి హాస్పిటల్‌లు పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఉచిత టెస్టులు, ఉచితంగా మందులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్న రాహుల్ ఆస్పత్రి యజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య క్యాంపులో బీపీ, షుగర్, లివర్ టెస్ట్ కిడ్నీ టెస్ట్, కొలెస్ట్రాల్, ఐరన్ టెస్ట్ లాంటి ఉచితంగా టెస్టులు చేసి వాటికి అనుగుణంగా మందులు అందించారని తెలిపారు. స్థానిక పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పటల్ చైర్మన్ రాహుల్ ని వారి యొక్క సతీమణి నీలిమ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రాజుని ప్రత్యేకంగా అభినందిస్తూ ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణరాజు, రమా, శోభ, వినయ్, శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ జితేంద్రకు ఘన సన్మానం



**మహేశ్వరం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర వాసవి గుళ్ళు నూతన అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్రకు శాలువతో ఘనంగా సత్కరించారు. ఆదివారం యాకుత్ పురా నియోజకవర్గం గౌలిపురా డివిజన్ పరిధిలో అన్నపూర్ణ సేవా సంస్థ వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమము హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వారితో సంయుక్తంగా నిర్వహించడమైనది కార్యక్రమంలో భాగంగా చైత్ర మాస అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించిఅనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటిపుణ్యకర్యంగత 62 నెలలుగా దాతల సహకారంతోనిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడమైనది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త, ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్ గుప్త, కోశాధికారి లింగా ప్రకాష్ గుప్త, ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర నూతన అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్త ఐపిపి శ్రీధర మల్లికార్జున్ గుప్త ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త కోశాధికారి పడకండి వెంకటేశం గుప్త అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల బిక్షపతి గుప్త ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్త పి ఆర్ ఓ సరాబు ఉదయ్ భాస్కర్ సభ్యులు రేణికింది దామోదర్ గుప్త,దుగ్గి మధుసూదన్ గుప్త గౌరిశెట్టి సంతోష్ కుమార్అటుకుల రాజు దొంతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలోని ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**జవహర్‌నగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పహాల్గంలోని ఉగ్రవాదుల మారనకాండకు నిరసనగా జవహర్ నగర్ కాప్రా మండలసిపిఐ కార్యదర్శి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గా కార్యదర్శి తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మతం పేరుతో మారణ హెూమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పర్యాటకులు అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఉగ్రవాదం పిరికిపందల చర్య అని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో తుద ముట్టించాలని ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఉగ్రవాదమనే పదమే లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్, మహిళా సమాఖ్య కాప్రా మండల కార్యదర్శి కోదాస్ జయమ్మ,ఏఐటిసి కాప్ర మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య,సిపిఐ గిరి ప్రసాద్ నగర్ సహాయ కార్యదర్శి కొండ సత్యం సాగర్, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులురాజు నాయక్, సిపిఐ నాయకులు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయం

• పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొనియాడారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ పీజేఆర్ ఎనక్లేవ్ రోడ్డులో గల శిరీష నర్సింగ్ హెూమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్యాన్సర్ స్క్రినింగ్, ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష నర్సింగ్ హెూమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్ష, ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. కాలనీ వాసులకు, చుట్టుపక్కల పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం చాలా శుభపరిణామం అని అన్నారు. క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం అందిస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్ష వలన సాంత్వన చేకూరుతుందని అన్నారు. దీప్తి శ్రీ నగర్, పీజేఆర్ ఎనక్లేవ్ పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి, పేద ప్రజలు నివసిస్తున్నారని, ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో దోహదపడుతుందని తెలియచేసారు. అదేవిధంగా ఇక్కడ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్, గైనకలజీ, ఆర్థో, ఈసీజీ, ఈఎన్టి వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినదని, ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కిరణ్, శిరీష, వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో గల ఆల్ కైర్ కార్యాలయంలో ఆదివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి టైలరింగ్ , మెహింది డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి మహిళలకు ఆర్థిక స్వాలంబనకై ఆల్ కైర్ సంస్థ ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నానని తెలియచేసారు. మహిళలకు టైలరింగ్, మెహింది డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడం వారి స్వశక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఎవరిపై ఆధారపడకుండా స్వ శక్తితో ఎదగాలని, ఆర్థిక స్వాలంబన సాదించాలని, కృషితో జీవితంలో గొప్పగా రాణించాలని ఆకాక్షించారు. ఆల్ కైర్ సంస్థ సామజిక కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని, సమాజం కోసం సమాజ సేవ చేయడం చాల గొప్ప విషయం అని ఆల్ కైర్ సంస్థను కొనియాడారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని, సమాజం పట్ల సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మహ్మద్ ముబషీర్ అహ్మద్ సాహెబ్, మహమ్మద్ వకిల్ అహ్మద్ సాబ్, మహ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్ పాషా, నజీర్ ఖాన్, అక్తర్ ఖాన్, జుబేర్ బేగ్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాలను జయప్రదం చేయండి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద 139 వ మేడే దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని కార్మికులందరూ మేడే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ మే డే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే స్వామి నేతృత్వం వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలోనైనా, భారతదేశంలో నైనా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని, పనిచేసే ప్రదేశంలో సమానత్వాన్ని, కనీస వేతనాలు, పొందుతున్నారంటే అది ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగ, చికాగో నగరంలో 16 గంటలు ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసిన పోరాటం వల్లనే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందారన్నారు. నేటి పాలకులు పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికుపై పని ఒత్తిడిని పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యమత్యంగా కలిసి కార్మికుల హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ మేడే దినోత్సవ స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికులు తిరిగి బానిసత్వ యుగంలో నడిచిన కులవృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉన్నదన్నారు. దీనిని కార్మిక లోకం గ్రహించి మేడే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు గుర్రప్ప, శేఖర్ రెడ్డి, జార్జ్, మహేష్, కే శ్రీనివాస్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులను ముక్తకంఠంతో ఖండించండి

• సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కాశ్మీర్ పేహల్గాంలో పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడులను ఖండిస్తూ, దాడిలో అమరులైన వారికి సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమ మహేష్ మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద చర్యల వల్ల ఉగ్రవాదులు కాశ్మీర్లోని పహల్గాంలో సృష్టించిన మారణ హెూమం క్షమించరాదన్నారు. భారతదేశం లోని అన్ని రాజకీయ పార్టీలు ఈ చర్యలను ఖండించాలని, యూనియన్ ప్రభుత్వం ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని తుదముట్టించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద కాల్పులలో అమరులైన వారికి సిపిఐ తరఫున నివాళులు అర్పిస్తున్నామని, ఇలాంటి ఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా బిజెపి ప్రభుత్వం, దేశ ప్రధాని, హెూం మంత్రి సభలలో మైకుల ముందు గట్టిగా మాట్లాడడమే కాకుండా చేతలలో చూపెట్టాలని కోరారు. ఈ దుశ్చర్య ముమ్మాటికి భద్రత లోపాన్ని సూచిస్తుందని ఇప్పటికైనా బిజెపి నాయకులు మత రాజకీయాన్ని పక్కనపెట్టి దేశసార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైనికుల కొరతను తీర్చి సైనికుల సంఖ్యను పెంచాలని, భారతదేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఈ ఉగ్రదాడులను ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులు పునారోవృతం కాకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ అనేది భారతదేశంలో అంతర్భాగమని దానిని ఎవరు విడదీయలేరన్నారు. భారతదేశం ఉన్నంత కాలం కాశ్మీర్ కూడా భారత్ కు అంతర్భాగంలోనే ఉంటుందని మతరాజకీయాల వల్లనే ఇంత విద్వేషం పెరిగిపోతుందన్నారు. రాజకీయ నాయకులు మత రాజకీయాలను, మత విద్వేషాలను పెంచే ఆలోచనలను మానుకొని దేశ ప్రజలందరూ ఒక్కరే అని చూపే విధంగా చర్యలు చేపట్టాలని దానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు సహకారాలు అందిస్తుందన్నారు. ప్రజలలో మత, ప్రాంత, కుల అనే విభేదాలు లేకుండా అందరూ సమానమేన ని భావిస్తూ పనిచేస్తుందని, ప్రభుత్వాలు కూడా ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గోడిమీడియా అలాగే కొన్ని యూట్యూబ్ ఛానల్ అబద్ధపు ప్రచారాన్ని మానుకొని ప్రజలకు నిజమైన వార్తలను అందించి ప్రజల్లో భయం లేకుండా చూసే బాధ్యత నైతిక హక్కు నిర్వాహకుల పైన ఉన్నదని ఇది ఒక మతం పైన చేసిన దాడిగా కాకుండా మొత్తం భారతదేశం పైన చేసిన దాడిగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, రాములు, కే వెంకటేష్, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, నరసింహ, శ్రీకాంత్, సామెల్, రవి, యాదయ్య, ఆశప్ప, సత్యనారాయణ, జంబు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభకు తన అనుచరులతో తరలిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఏప్రిల్ 27( నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి చలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మల్కాజిగిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్ , మల్కాజ్గిరి సర్కిల్ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఆవిష్కరించి బస్సులు, కారులను జెండా ఊపి భారీ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి.దేశం మొత్తం కేసీఆర్ బహిరంగ సభ వైపు చూస్తుంది.దేశ రాజకీయాల్లో రజతోత్సవ సభ నిలిచిపోవడం ఖాయంకేసీఆర్ కు తెలంగాణకు పేగు బంధం చావునోట్లొ తల పెట్టి ప్రత్యేక తెలంగాణ సాధనకోసం కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ ప్రజలు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారు... కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శం .ఈ కార్యక్రమాలలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ , కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ యస్ నాయకులు జెఎసి వెంకన్న, బద్దం పరశురామ్ రెడ్డి, రాము యాదవ్, జి కే హనుమంత రావు, మురుగేశ్, అమీనుద్దిన్ , చిన్న యాదవ్, శివ కుమార్, లడ్డు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ బస్తి లో బస్తి ప్రెసిడెంట్ నాగేష్ సోదరుడు గంగారాం నిర్వహించిన బ్రహ్మంగారి పూజలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు, జెకె శేఖర్ యాదవ్ దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు శేఖర్ యాదవ్ దంపతులతో కలిసి దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ 25వ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. డివిజన్ ప్రజల ఉత్సాహం మధ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని జెండా ఆవిష్కరణను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## డ్యూటీకి వెళ్లిన బ్యూటీషియన్ అదృశ్యం

• పిఎస్‌లో ఫిర్యాదుచేసిన భర్త



**జవహర్‌నగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఇంటి నుండి డ్యూటీ కని బయటికి వెళ్లిన బ్యూటిషన్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ ప్రాంతంలోని జనప్రియ రెసిడెన్సు ప్లాట్లలో అభిషేక్ జా నేహా మిశ్రా దంపతులు నివసిస్తున్నారు. నేహా మిశ్రా(28 )జేఎన్టీయూ స్పార్క్ అకాడమీలో బ్యూటీషియన్ గా పనిచేస్తుంది. ఈనెల 26 తారీఖున నేహా మిశ్రా ఎప్పటిలాగే డ్యూటీ కి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలదేరి వెళ్ళింది కానీ ఆమె తిరిగి రాలేదు. ఈ మేరకు భర్త ఫోన్లో స్పార్క్ అకాడమీ వాళ్లను సంప్రదించినప్పుడు నేహా మిశ్రా నెల రోజుల నుండి డ్యూటీకి రావట్లేదని సమాధానం వచ్చింది. ఈ మేరకు భర్త చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో భర్త జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

• బొంతు శ్రీదేవియాదవ్



**నాచారం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ బ్లాక్ కమిటీలను ఏర్పాటు చేసుకునేందుకు శ్రీ రస్తు ఫంక్షన్ హాల్ లో పారిజాత నర్సింహ రెడ్డి (ఉప్పల్ నియోజకవర్గ కోఆర్డినేటర్), సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి (జిల్లా అధ్యక్షులు ), ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సమావేశంలో కార్పొరేటర్లు స్వర్ణరాజ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న "ఛలో వరంగల్" భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలు జయప్రదం కావాలని కోరుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 10వ తరగతి ఫలితాల ముందురోజే విద్యార్థి ఆత్మహత్య

**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** పదవ తరగతి సంజయ్14) వయసు పాస్ అవుతానో లేదో పాస్ కాకపోతే, ఇంట్లో తిడతారని భయపడ్డా విద్యార్థి ఇంట్లో ఎవరీ లేని సమయము చూసి ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయిఅల్వాల్ లో ఘటన స్థానికంగా వెస్ట్ వెంకటాపురం లో ఉండే మంజులత ఇళ్లలో పని చేస్తూ పిల్లలతో ఉంటుంది. ఆమె కు ఇద్దరు కుమారులు కాగా, చిన్న కుమారుడు సంజయ్ 14 వర్గల్ లోని ప్రభుత్వ భాలురా వసతి గృహంలో ఉంటూ 10 వ తరగతి పరీక్షలు వ్రాసి, వచ్చి అల్వాల్లోని తల్లి వద్ద ఉంటున్నాడు. ఆదివారం తల్లి మంజుల పనికి వెళ్లగా ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడువిషయం తెలుసుకున్న తల్లి పోలీస్ లకు పిర్యాదు చేయగా పోలీసు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ కి తరలించారు.

# ఎమ్మెస్సార్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

- కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన నేత యంఎస్ఆర్
- ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ఏంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు స్వర్గీయ యం.సత్యనారాయణ 4వ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ , ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎంపీ పి.విశ్వనాథన్ , కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు , నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు తదితర నాయకులు హాజరై యంఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పిసిసి అధ్యక్షుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పదవులు చేపట్టి అటు ప్రభుత్వ పరంగా ప్రజలకు సేవలందించడంతో పాటు ఇటు పార్టీ ప్రతినిధిగా కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన గొప్ప నేత యం. సత్యనారాయణ , తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవిని సైతం త్యాగం చేసారు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా డిల్లీలోని అగ్రనేతలతో సాన్నిహిత్యం ఉన్న వ్యక్తిగా రాష్ట్ర ఏర్పాటు ప్రాముఖ్యతను తెలియజేశారు. మంత్రిగా ఈ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి చెరగని ముద్ర వేసుకున్నారు.. బలహీన వర్గాలకు చెందిన ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు, మంత్రిగా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసేవారు, వారు చేసిన సేవలను స్మరిస్తూ వారి ఆశయాలను కొనసాగించేందుకు పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్ర సంతోష్, పవన్ మల్లాది, వైద్యుల అంజన్ కుమార్, ఆరేపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఊట్కూరి నరేందర్ రెడ్డి అల్ఫోర్స్, ఎం.డి తాజ్, పులి అంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, అనిల్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, వెన్న రాజ మల్లయ్య, మల్యాల సుజిత్ కుమార్, సిరాజు హుస్సేన్ అహమ్మద్ అలీ, బొబ్బిలి విక్టర్, ములకల ప్రవీణ్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, పంజాల స్వామి గౌడ్, సాయిని తిరుపతి చెర్ల పద్మ, కుర్ర పోచయ, వసీం వీరదేవేందర్ పర్వత మల్లేశం హస్తపురం తిరుమల జ్యోతి రెడ్డి ములకల కవితయోన వీర దేవేందర్ మాదాసు శ్రీనివాస్ వెన్నం రజిత రెడ్డి మెతుకు కాంతయ్య బత్తుల రాజకుమార్ లింగన్న గంధకల్పన అంద శంకర్ బషీరుద్దీన్ పోతారం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ తరలింపు కోసం శ్రీ వరసిద్ధి కాలనీవాసుల నిరసన



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కోతిరాంపూర్ 9వ డివిజన్ లోని శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ వాసులు డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక కాలనీ నుండి కోతిరాంపూర్ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ ప్రముఖులు మాట్లాడుతూ, డంప్ యార్డ్ తొలగింపు కోసం, సమస్య పరిష్కారం కోసం నేడు పార్టీలకతీతంగా ఇట్టి నిరసన చేపట్టడం జరిగిందన్నారు. కోతి రాంపూర్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డంపు యార్డును శాశ్వతంగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. ప్రజల ఆరోగ్యాలకు, జీవితాలకు డంపింగ్ యార్డ్ పెను ప్రమాదంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ తొలగించడానికి చర్యలు చేపట్టాలని, లేకపోతే తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నా రెడ్డి గుణేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొద్దుల జగదీష్, ప్రధాన కార్యదర్శి బండిపల్లి పరశురాములు, రామన్న, జిజ్జిగిరి శ్రీనివాస్ ,గంటా మోహన్ రెడ్డి ,హరి మోహన్, మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు, విజ్జగిరి శ్రీనివాస్, బిజెపి ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు బయలు దేరిన బిఆర్ఎస్ శ్రేణులు

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలు దేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రజతోత్సవ సభకు భారీ ర్యాలీగా బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ వాతావరనం లాగా సభకు తరలి వెళ్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నా రని, తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, కరీంనగర్ నియో జకవర్గం నుండి సుమారు 200 బస్సులలో ప్రజలు జాతర లాగా సభకుతరలివస్తున్నారని అన్నారు. అంతకుముందు చింతకుంటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో కలిసి పార్టీ జెం డాను ఆవిష్కరించారు. అనంతరం బొమ్మకల్ చౌరస్తాలో పార్టీ జెం డాను ఆవిష్కరించారు. చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్యే గంగుల, వీరి వెంట నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రజితోత్సవ వేడుకలకు కదిలిన గులాబీ దండు

### జెండా ఆవిష్కరించిన 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎలుకతుర్తిలో నిర్వహించే రజితోత్సవ సభకు వందలాది మందిగా తరలివెళ్లిన గులాబీ శ్రేణులు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ శ్రేణులు రజితోత్సవ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం పుట్టిన పార్టీ తెలంగాణ కోసం పోరాడిన పార్టీ తెలంగాణ సాధించిన పార్టీ 10 ఏళ్లలో అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. ఉద్యమ పార్టీగా మొదలై రాజకీయ పార్టీగా అవతరించి పది సంవత్సరాలు తెలంగాణ అభివృద్ధి కోసం పోరాటం చేసిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ముఖ్యమంత్రిగా కేసీఆర్ హుజురాబాద్ ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి మరోసారి భారీ మెజార్టీతో గెలిచి రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు 22వ వార్డు నుండి సుమారు 100 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రజితోత్సవ సభకు తరలి వెళ్లడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుర్రి సతీష్ కనక రత్నాకర్ ఎర్ర సతీష్ ఎండి సల్మాన్ ఎర్ర వంశీ అంబాల అరుణ్ తోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభకు బయలుదేరిన విలాసాగర్ గ్రామస్తులు

### కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
### జెండా ఆవిష్కరించిన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** బి ఆర్ ఎస్ రజితోత్సవ సభకు ఆదివారం మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి భారీ ఎత్తున టిఆర్ఎస్ శ్రేణులు కదలి వెళ్లారు. గ్రామ నడిబొడ్డున టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి న కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2001 మే 17 న టిఆర్ఎస్ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిందని పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ఆధ్వర్యంలో అంచలంచలు గా ఎదిగి రాజకీయ పార్టీగా అవతరించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. 10 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి అంటేనే కెసిఆర్ అన్న విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి రాష్ట్రాన్ని సుడిగుండంలోకి నెట్టిందని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది టిఆర్ఎస్ పార్టీ అని ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయి ఉన్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పటివరకు ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టని కేసీఆర్ మొట్టమొదటిసారి ఎలుకతుర్తిలో జరిగే రజితోత్సవ సభ ద్వారా ప్రజల ముందుకు వచ్చి తన గళాన్ని వినిపించనున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్ష లాది మంది స్వచ్ఛందంగా రజతోత్సవ సభకు హాజరవుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గరిగంటి శ్రీధర్ సిరిసేటి చినమల్లయ్య వేల్పుల కుమార్ రాచపల్లి నగేష్ వజ్జపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెరాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్గటూర్,ఏప్రిల్27(నినాదం న్యూస్):** మండలంలో తెరాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ,రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వెల్గటూర్ మండల కేంద్రంలో పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమర వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్,నాయకులు,గంధ్ర నర్సింగ రావు,కనపర్తి సుధాకర్ రావు, గుండా జగదీశ్వర్, బందెల రాజేష్, ఎర్రోళ్ల మహేష్,ద్యావనపెల్లి శివరజం ,బందెల నర్సయ్య, బండమీడి గోపి,వనపర్తి విరన్, శివరాత్రి నరేష్, గుమ్ముల అజిత్,పల్లెర్ల సతీష్, గాలిపెల్లి మహేష్, మెరుగు అశోక్, స్వామి,బద్రి సత్యం,ఒల్లల విజయలక్ష్మి,ఇప్ప లావణ్య, గాజుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం ఎస్ ఎస్ సి "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పూర్వ విద్యార్థులు మడిపల్లి పాఠశాల ఎస్ ఎస్ సి మొదటి బ్యాచ్ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆత్మీయత పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యా యులు, పూర్వ విద్యార్థులు కలిసి గురువులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, నరేందర్, రాఘవ శర్మ, మోహన్ రావు , పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సిబ్బంది అటెండర్ మొగిలి పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్‌కు విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్,ఎఐసిసి కార్యదర్శి పి. విశ్వనాథ్‌ని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు,చేసిన మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారునికి ఘన సన్మానం



**జమ్మికుంట ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరిగిన జాతీయ మాస్టర్స్ గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను హైమర్ త్రో 35o విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి కాంస్య పథకాన్ని గెలుపొందగా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామస్తులు శనివారం సాయంత్రం గ్రామపంచాయతీ ఆవరణంలో అభినందన సభను ఏర్పాటు చేశారు, అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పాల్గొని రఘుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘు నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు అభ్యసించి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ఇటీవల మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభను కనబరిచి పథకం సాధించడం చెల్పూర్ గ్రామానికి కాకుండా ఈ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు, సింగపూర్‌లో జరిగే అం తర్జాతీయ పోటీలలో పాల్గొని పథకాలు సాధిం చాలని కోరారు. నేటి సమాజంలో యువకులందరూ ముందుకు మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు గంజాయికి అలవాటు పడుతున్న తరుణంలో రఘు క్రీడల్లో పథకాలు సాధించడం గర్వకారణమని తెలుపుతూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని యువకులకు పిలుపునిచ్చాడు.

యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రుల కలలు కన్నా కళలను సహకారం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జయ భారతి విద్యా సంస్థల చైర్మన్ ప్రతాపరెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ ప్రభు, వంతడుపుల బాబు, జైపాల్ రెడ్డి, వేల్పుల రత్నం, జకర్యా, సాయిబాబా, పంజాల కృష్ణమూర్తి, కోడిగుటి ప్రవీణ్,సదానందం,సమ్మెట సంపత్, మొలంగూరి ప్రభాకర్, దయాకర్, గన్ను అశోక్, రామ్ రాజలింగం,రాజేశ్వర్, శనిగరం రవి, ఆకునూరి రవీందర్, వంత డుపుల రమేష్,నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం ఇవ్వాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి
- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతా రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం నేతలు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సునీత రావు గారు మాట్లాడుతూ, మహిళా సాధికారత సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన స్థానాలలో మహిళలకు స్థానం కల్పించి ఘన చరిత్ర సృష్టించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఏఐసిసి సెక్రెటరీ ఈ విశ్వనాథన్ ని కోరినారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** వావిలాల గ్రామంలోని ఆదర్శ బాల సదన్ ఉన్నత పాఠశాలలో 1998-1999 పదవ తరగతి బ్యాచ్ "కు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ సంబరాలు చేస్తున్నారు. బాల సదన్ - బడి సోపతుల అపూర్వ కలయిక పేరుతో జరుపుకున్న ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తమ తమ మధుర జ్ఞాపకాలను అనుభవాలను పరిచుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీరగోని రాజయ్య, ప్రధానోపాధ్యాయులు తోడేటి సుధాకర్, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్ర కిరణ్, మహేష్ రెడ్డి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు బండారి శ్రీనివాస్, ఆకినపల్లి రంజిత్, కందుల శ్రీలత, బొడ్డుపల్లి శంకర్, తోట రాజు, పూర అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ను స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దబ్బుట విజయ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు. జమ్మికుంట పట్టణంలో చాణిక్య డిగ్రీ కళాశాల స్థాపించినప్పటి నుండి అనేకమంది విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలలో ఉన్నారని, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బాధ్యత తీసుకోవడమే కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకతను బయటికి తీసేందుకు చాణిక్య విద్యాసంస్థలు చేయూతను అందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి డిగ్రీ విద్యను అభ్యసిస్తున్నప్పుడు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా వారి ప్రయాణం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బుట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్,శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి,శివ,కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం




**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** తెలంగాణ ఎన్ఆర్హెచ్ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో మిగిలిన పోస్టులను కూడా కలపి రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని,గత పన్నెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై ఆరోగ్య శాఖమంత్రి సానుకూలంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు ఎం సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్) వర్ధంతి కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, ఎమ్మెస్సార్ 1969 ప్రత్యేక తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించారని 71 లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎంపీగా వరుసగా మూడు పర్యాయాలు గెలిచారని గుర్తు చేశారు. 1983 వరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న 85 నుండి 88 వరకు సుప్రీంకోర్టు లో సీనియర్ కౌన్సిల్ గా పని చేశారని తెలిపారు. 1990 నుండి 94 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహించారని ఇలా వారు ఎన్నో పదవులను అధిరోహించి జిల్లాలో అటు రాష్ట్రంలో దేశ రాజకీయాలలో కీలకపాత్ర వహించిన ఘనత ఎమ్మెస్సార్ కె దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గూడెం సారంగపాణి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు లింగారావు రామకృష్ణ చిన్నింటి నాగేంద్ర అశోక్ పాతకాల ప్రవీణ్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఇక అతి తక్కువ ఖర్చుతో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ!



.గర్భాశయ క్యాన్సర్.. భారతీయ మహిళల్లో ఎక్కువగా వచ్చే క్యాన్సర్. సాధారణంగా ఈ క్యాన్సర్ నిర్ధారణ కోసం స్క్రీనింగ్ టెస్టులు చేయాలి. అది ఖర్చుతో కూడుకున్న విషయం.కానీ, ఇప్పుడు కాదు. ఎందుకంటే.. ఇప్పుడు మన ఇండియాలోనే తయారైన HPV కిట్లు అందుబాటులోకి వచ్చాయి. ఎలాగైతే కరోనా సమయంలో ఆర్‌టీపీసీఆర్ టెస్టులతో కరోనాను అతి తక్కువ ఖర్చుతో వేగంగా వ్యాధి నిర్ధారణ చేశారో. ఇప్పుడు ఈ అధునాతన కిట్లతో గర్భాశయ క్యాన్సర్‌ను వేగంగా, కచ్చితత్వంతో నిర్ధారణ చేయవచ్చు. ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఈ పరీక్షా HPV కిట్‌లను ప్రారంభించారు. బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ నిర్వహించిన సమావేశంలో శాస్త్రీయ సమీక్ష ఫలితాలను ప్రకటించారు.గోవాకు చెందిన మోల్బియో డయాగ్నోస్టిక్స్ ద్వారా ట్రూనాట్ ప్లస్, పూణేకు చెందిన మైలాబ్ డిస్కవరీ సొల్యూషన్స్ ద్వారా పాథో డిటెక్ట్ ఈ రెండు బయోటెక్నాలజీ విభాగం కింద అభివృద్ధి చేసిన HPV కిట్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ కిట్లు చిప్-ఆధారిత రియల్-టైమ్ PCR (RT-PCR) సాంకేతికతను ఉపయోగిస్తాయి, ఈ కిట్లు కచ్చితత్వంతో పాటు వేగంగా వ్యాధి నిర్ధారణ చేస్తాయి. ఈ కిట్లు ప్రపంచవ్యాప్తంగా 96 శాతం కంటే ఎక్కువ గర్భాశయ క్యాన్సర్ కేసులకు కారణమైన ఎనిమిది హై-రిస్క్ జన్యురూపాలను గుర్తించడానికి రూపొందించారు. ఈ కిట్లను న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిపుణుల బృందం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్ నోయిడా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ రిప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ ముంబైల సహకారంతో, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ మద్దతుతో నిర్వహించారు. గర్భాశయ క్యాన్సర్‌ను త్వరగా పరీక్షించడానికి రూపొందించిన రెండు మేడ్-ఇన్-ఇండియా టెస్టింగ్ కిట్‌లను ప్రారంభించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. భారతదేశం శాస్త్రీయ ఆవిష్కరణలలో, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో పెరుగుతున్న విజయాన్ని గుర్తించడానికి ఇది సరైన సమయం అని అన్నారు.

## HPV అంటే ఏంటి?

.(హ్యూమన్ పాపిల్లోమావైరస్) అనేది చర్మం నుండి చర్మానికి సంపర్కం ద్వారా, చాలా తరచుగా లైంగిక సంబంధం ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ చాలా సాధారణం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం లైంగికంగా చురుకైన వ్యక్తులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో ఇది సంక్రమిస్తుంది. చాలా ప్రమాదకరం కానప్పటికీ, కొన్ని సార్లు ఇది గర్భాశయ క్యాన్సర్ కు కారణం అవుతుంది. భారతదేశంలో గర్భాశయ క్యాన్సర్ ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. అన్ని గర్భాశయ క్యాన్సర్ కేసులు ఇన్ఫెక్షన్ వల్ల కాకపోయినా, చాలా కేసులు వైరస్ వల్ల సంభవిస్తాయి. అందువల్ల కోసం ముందస్తుగా, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయడం వల్ల వ్యాధి ప్రాణాంతకం కాకముందే దానిని గుర్తించడంలో సహాయపడుతుంది. మహిళలు తమ జీవితకాలంలో రెండుసార్లు పరీక్షలు చేయించుకోవాలని, 35 సంవత్సరాల వయస్సులో ఒకసారి, 45 సంవత్సరాల వయస్సులో రెండో సారి ఈ టెస్ట్ చేయించుకోవాలని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది.

అవని

# ఈ పండ్లు తింటే మీ లివర్ హెల్తీ!





### ఫ్యాటీ లివర్ ప్రాబ్లమ్ కూడా తగ్గుతుంది..!

.లివర్ మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది రక్తాన్ని శుద్ధి చేయ డం, ఆహారాన్ని జీర్ణించడానికి సహాయపడే జీర్ణక్రి యకు అవసరమైన ద్రవాన్ని ఉత్పత్తి చేయడం, శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపిం చడం వంటి అనేక ముఖ్యమైన పనులు చేస్తుంది. అలాంటి లివర్ ని ఆరోగ్యంగా ఉంచేందుకు జీవన విధానం, ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యం. ఇప్పుడు మనం లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కొన్ని పండ్ల గురించి తెలుసుకుందాం.


.నిమ్మకాయలో విటమిన్ సి అత్యధికంగా ఉంటుంది. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇది కాలేయాన్ని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. నిత్యం ఈ అలవాటు లివర్ ఫంక్షన్‌ను మెరుగుపరుస్తుంది.ఆరెంజ్ లో విటమిన్ సి, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.ఆరెంజ్ ను రోజూ తినడం వల్ల కాలేయంలో ఉండే హానికర రసాయనాలను తొలగించడంలో సహాయమవు తుంది. ఇది కాలేయాన్ని ఉత్తమ స్థితిలో ఉంచు తుంది.ద్రాక్షలో రెస్వెరట్రాల్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉండటం వలన ఇది కాలేయా న్ని రక్షిస్తుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్ సి శరీరానికి రోగనిరోధక శక్తిని ఇస్తుంది. నల్ల ద్రాక్ష ప్రత్యేకంగా లివర్ ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది.యాపిల్ లోని ఫైబర్ కాలేయంలో నిల్వయ్యే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిం చడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.బ్రోమెలైన్ అనే సహజ ఎంజైమ్ పైనాపిల్లో ఉంటుంది. ఇది శరీరంలోని వాపు సమస్యలను తగ్గించడంలో సహకరిస్తుంది. కాలేయంపై ఒత్తిడి తగ్గించి దాని పనితీరును మెరుగుపరచడంలో ఈ పండు ఉపయోగపడు తుంది.బొప్పాయిలో పపైన్ అనే ముఖ్యమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్ప డుతుంది. బొప్పాయిలో విటమిన్ సి సమృద్ధిగా ఉండ టం వలన కాలేయాన్ని శుభ్రంగా ఉంచడానికి.. దాని ఆరోగ్యాన్ని నిలుపుకోవడానికి ఇది మంచిగా పనిచే స్తుంది.వేసవి రోజులలో అందరికీ ఇష్టమైన మామిడి పండులో విటమిన్ ఎ, సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయాన్ని రక్షించడంలో, శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. మామిడి మితంగా తీసుకుంటే శరీరానికి మంచి లాభాలు ఉంటాయి.పుచ్చకాయలో అధికంగా నీరు ఉండటం వలన ఇది శరీరానికి తేమనిస్తుంది. అలాగే ఇందులో లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉండటం వలన కాలేయాన్ని హానికరమైన పదార్థాల నుండి రక్షిస్తుంది. వేసవిలో ఇది లివర్‌కు చల్లదనం కలిగించే శ్రేష్ఠమైన పండు.కివీలో విటమిన్ సి మోతాదు ఎక్కువగా ఉంటుంది. ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్యాటీ లివర్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కివీ పండును ఆహారంలో చేర్చుకుంటే కాలేయానికి మేలు కలుగుతుంది.ఈ పండ్లను మన రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలో ఉండే సహజ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ లాంటి పదార్థాలు కాలేయ పనితీరును మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి.



# 5 పదార్థాలే విషంతో సమానం.. మైండ్ పై ఎఫెక్ట్..!

.మనం ఏది తిన్నా అది మన శరీరంపైనే కాకుండా మన మెదడు (మానసిక ఆరోగ్యం) పై కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. నేటి ఫాస్ట్ లైఫ్‌లో, ప్రజలు తరచుగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లేదా నిల్వ ఉంచిన పదార్థాలను ఆలోచిం చకుండా తీసుకుంటారు.కానీ సాధారణంగా కనిపించే ఈ ఆహారాలు మీ మెదడు శక్తిని నెమ్మదించేలా చేస్తాయి.. మీ జ్ఞాపకశక్తిని బలహీనపరుస్తాయి. మీరు మానసికంగా చురుకుగా ఉండాలి.. మీ దృష్టి కేంద్రీకరించాలనుకుంటే.. ఈ 5 ప్రమాదకరమైన ఆహార పానియాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యమంటు న్నారు వైద్య నిపుణులు..

.మెదడును పదునుగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సరైన ఆహారం చాలా ముఖ్యం.. కొన్ని ఆహారాలు



న్యూరాన్‌లను దెబ్బతీస్తాయని, బ్రెయిన్ ఫాగ్, నిరాశ, చిత్తవైకల్యం వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. 'స్లో పాయిజన్' లాగా మీ మెదడుకు నెమ్మదిగా హాని కలిగించే ఆ 5 ఆహారాలు ఏంటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు.ఈ వివరాలను తెలుసుకోండి.

**ఈ 5 ఆహారాలు మెదడుకు విషంగా పనిచేస్తాయి..**

.శుద్ధి చేసిన చక్కెర: తీపి పదార్థాలను అధికంగా తీసుకోవడం వల్ల మెదడులో వాపు పెరుగుతుంది.. జ్ఞాపకశక్తిపై చెడు ప్రభావం చూపుతుంది. చక్కెర ఎక్కువగా తినడం వల్ల మెదడు నేర్చుకునే సామర్థ్యం కూడా తగ్గుతుంది.

**జంక్ ఫుడ్, నూనెలో వేయించిన ఆహారాలు:**

.బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలలో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్ మెదడు కణాలను దెబ్బతీస్తాయి.. మానసిక స్థితిలో మార్పులను ప్రోత్సహిస్తాయి. దీంతో మెదడు ఆరోగ్యం దెబ్బతింటుంది.శుద్ధి చేసిన ఆహారాలు: తెల్ల బ్రెడ్, బిస్కెట్లు, పిజ్జా, పాస్తా వంటి శుద్ధి చేసిన ఆహారాలలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు పొగమంచు, పేలవమైన దృష్టికి దారితీస్తుంది. ఇది దాదాపు ప్రతి ఇంట్లోనూ సాధారణంగా తింటారు. అందుకే.. వీటి **విషయంలో జాగ్రత్తగా ఉండటం బెటర్..**

.సోడా చక్కెర పానీయాలు: శీతల పానీయాలు లేదా ప్యాక్ చేసిన జ్యూస్‌లలో అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ ఉంటుంది. ఇది మెదడులోని డోపమైన్ స్థాయిని అసమతుల్యత చేస్తుంది ఒత్తిడి, అలసటను పెంచుతుంది.ప్రాసెస్ చేసిన ఆహారాలు: రసాయనాలతో సంరక్షించబడిన మాంసాలు.. సాసేజ్‌లు, సలామీ మొదలైన ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉండే రసాయనాలు మెదడు పనితీరును బలహీనపరుస్తాయి.. ఇవి మానసిక అలసటకు కారణమవుతాయి.మీ మెదడు.. మనస్సు ఎల్లప్పుడూ చురుకుగా, ఆరోగ్యంగా ఉండాలని మీరు కోరుకుంటే, ఈరోజు నుంచే ఈ విషపూరిత ఆహారాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

మార్కెట్

## ఐపీఓ బాటలో మరో ఈవీ కంపెనీ..
### స్టాక్ మార్కెట్‌లో ఇక సందడే..!



ఈ ఏడాది ఫిబ్రవరి 18న క్వాలిటీ పవర్ ఎక్విప్ మెంట్స్ రూ.859 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపీవోకు వచ్చింది. ఈ తర్వాత ఇప్పుడే ఏథర్ ఎనర్జీ రానుంది. రెండింటి మధ్య సుమారు రెండు నెలలుగా ఎటువంటి కంపెనీలు రాలేదు.కాగా.. ఏథర్ ఎనర్జీ పబ్లిక్ ఇష్యూకి రూ.304-321 మధ్య ధరలను ప్రకటించింది. ఇష్యూ ఈనెల 28 నుంచి 30 వరకూ కొనసాగుతుంది. దీనిలో భాగంగా రూ.2,626 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనున్నారు. వీటితో పాటు మరో 1.1 కోట్ల షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయించనున్నారు. వీటి ద్వారా సుమారు రూ.2,981 కోట్లను కంపెనీ సమీకరించనుంది.బెంగళూరుకు చెందిన ఏథర్ ఎనర్జీ ఎలక్ట్రిక్ స్కూటర్లు, బ్యాటరీ ప్యాక్ లు, చార్జింగ్ మౌలిక సదుపాయాలు, సహాయక సాఫ్ట్ వేర్ రంగాల్లో పెట్టుబడులు పెడుతుంది.. ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తూ.. పూర్తి ఇంటిగ్రేడెట్ ఈవీ తయారీదారుగా పనిచేస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో 109,577 ఎలక్ట్రిక్ టూ వీలర్లను విక్రయించింది. దేశంలో 265 అనుభవ కేంద్రాలు, 233 సేవా కేంద్రాలను కలిగి ఉంది. అలాగే నేపాల్ లో ఐదు అనుభవ, నాలుగు సేవా కేంద్రాలు, శ్రీలంకలో పది అనుభవ, సేవా కేంద్రం నిర్వహిస్తోంది.

**ముఖ్యమైన అంశాలు**

ఏథర్ ఎనర్జీ ఐపీవో ఏప్రిల్ 28వ తేదీన సబ్ స్క్రిప్షన్ల కోసం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ 30న ముగు స్తుంది.రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేరుకు రూ.304 నుంచి రూ.321 ధర నిర్ణయిం చారు. యాంకర్ ఇన్వెస్టర్ల కు ఏప్రిల్ 25న కేటాయింపు జరుగుతుంది.రాబోయే ఐపీవోలో రూ.2,626 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. ప్రమో టర్లు,ఇతర వ్టాటాదారుల ద్వారా రూ.1.1 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ఉంటుంది. మహారా ష్ట్రలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం, రుణ చెల్లింపుల కోసం రూ.40 కోట్ల కేటాయించడం, పరిశోధనకు రూ.750 కోట్లు, మార్కెటింగ్ పై రూ.300 కోట్ల ఖర్చుచేయాలని కంపెనీ భావిస్తోంది. ఇలా ఐపీవో నుంచి వచ్చిన ఆదాయంలో రూ.927.2 కోట్లను కేటాయిం చనున్నా రు. 2026 నుంచి 2028 ఆర్థిక సంవత్సరాల్లో వీటి కేటాయింపు జరుగుతుంది.

# ఖాతాదారులకు ఆ బ్యాంకుల షాక్..

## భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు..!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6 శాతానికి చేర్చిన తర్వాత దాదాపు అన్ని బ్యాంకులు పొదుపు ఖాతా డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) 54వ సమావేశం మరియు 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి సమావేశం ముగిసిన తర్వాత ఎంపీసీ సభ్యులు పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా రెపోరేటును 6 శాతానికి తగ్గించారని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. రెపో రేటు అంటే ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు డబ్బు ఇచ్చే రేటు. రెపో రేటు తగ్గింపు రుణాలు, పెట్టుబడులను పెంచే లక్ష్యంతో ఉంటుంది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ



బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యస్ బ్యాంక్ వంటి బ్యాంకులు సేవింగ్స్ ఖాతాల వడ్డీ రేట్లను తగ్గించాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 0.25 శాతం తగ్గించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత రూ. 50 లక్షల కంటే తక్కువ డిపాజిట్లపై పొదుపు ఖాతాలపై 2.75 వడ్డీని, రూ. 50 లక్షల కంటే ఎక్కువ డిపాజిట్లపై 3.25 శాతం వడ్డీని అందించనుంది. ప్రైవేట్ రంగ రుణదాత కూడా తన స్థిర డిపాజిట్ రేట్లను 0.35 శాతం తగ్గించి 0.40 శాతానికి తగ్గించింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చింది.

**ఐసీఐసీఐ బ్యాంక్**

ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల డిపాజిట్ వడ్డీ రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. తమ కస్టమర్లు రూ. 50 లక్షల వరకు తమ పొదుపు బ్యాంకు నిల్వలపై 2.75 శాతం వడ్డీ రేటును పొందేందుకు అర్హులు అని పేర్కొంది. ఈ కొత్త వడ్డీ రేట్లు ఏప్రిల్ 16, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.

**యాక్సిస్ బ్యాంక్**

యాక్సిస్ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రూ. 50 లక్షల లోపు పొదుపు ఖాతా నిల్వలు ఉన్న కస్టమర్లకు 2.75 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. రూ. 50 లక్షల నుంచి రూ. 2,000 కోట్ల లోపు నిల్వలు ఉన్న వ్యక్తులు సంవత్సరానికి 3.25 శాతం పొందవచ్చు.

**ఫెడరల్ బ్యాంక్**

ఫెడరల్ బ్యాంక్ తన పొదుపు ఖాతాల డిపాజిట్లపై మొత్తాన్ని 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇది 2025 ఏప్రిల్ 17 నుంచి అమల్లోకి వచ్చింది. సేవింగ్స్ ఖాతాదారులు ఇప్పుడు రూ. 50 లక్షల వరకు డిపాజిట్లపై 2.75 శాతం వరకు పొందుతారు.

**యస్ బ్యాంక్**

యస్ బ్యాంక్ తన పొదుపు ఖాతాలపై తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 21, 2025 అమల్లోకి తీసుకొచ్చింది. రూ. 10 లక్షల వరకు డిపాజిట్లు కలిగి ఉన్న బ్యాంక్ కస్టమర్లు ఇప్పుడు సంవత్సరానికి 3 శాతం పొందుతారు. రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల మధ్య డిపాజిట్లు 3.5 శాతం పొందుతారు.

## నూతన ఉత్సాహంతో రజతోత్సవ సభకు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్ర సమీపంలో ఆదివారం రోజు నిర్వహించిన గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు నూతన ఉత్సాహంతో గులాబీ బాస్ ను చూసి ఆయన ప్రసంగాన్ని వినేందుకు పెద్దఎత్తున బయలుదేరినారు. రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మంగళపల్లి రాంనగర్లలో పార్టీ నాయకులు జెండా ఆవిష్కరించి బయలుదేరారు. గ్రామంలోని యువకులు మహిళలు అధిక సంఖ్యలో బయలుదేరినారు.

## మార్కెట్‌లోకి బడ్జెట్ ఫ్రెండ్లీ టాటా కారు లాంచ్

**టాటా మోటార్స్ తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు టాటా ఆల్ట్రోజ్‌కు ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను మే 21న లాంచ్ చేయబోతోంది. ఈ మేరకు కంపెనీ వర్గాలు విశ్వసనీయ సమాచారాన్ని అందించాయి.టాటా ఆల్ట్రోజ్ అనేది ప్రీమియం హ్యాచ్‌బ్యాక్. దీనిని క్రాస్‌ఓవర్ హ్యాచ్‌బ్యాక్ అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా సంప్రదాయ ఆల్ట్రోజ్ కార్ల కంటే ఈ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కారు డిజైన్‌లో మార్పు ఉంటుంది. అలాగే కొన్ని ప్రత్యేక ఫీచర్లు కూడా ఆకట్టుకుంటాయి.**




ఇటీవల ఈ టాటా కారుకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ కారు ఫ్రంట్ వ్యూ చాలా అధునాతనంగా ఉంది. టాటా నెక్సాన్, హారియర్ లుక్‌లో కనిపించే ఈ కారు విడుదలైతే ఆ కార్లకు గట్టి పోటినివ్వనుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కారు గ్రిల్, బంపర్ కారుకు స్పోర్టీ లుక్‌ను ఇస్తున్నాయి. అలాగే టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కారులో ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేశారు. టాటా కొత్త ఆల్ట్రోజ్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు కూడా ఉంటాయని భావిస్తున్నారు. వెంటిలేటెడ్ సీట్ల కోసం కూడా కొత్త ఎంపికలు ఉంటాయి. ఇంజిన్ విషయానికి వస్తే పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీలలో పెద్దగా మార్పు ఉండదని నిపుణులు చెబుతున్నారు. అధునాతన ఏడీఏఎస్ వ్యవస్థ ఈ కారు ప్రత్యేకత. టాటా ఆల్ట్రోజ్ మారుతి సుజుకి బాలెనో, స్విఫ్ట్ లకు ప్రత్యక్ష పోటీని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు.కొత్త డిజైన్ (పదునైన హెడ్‌లైట్లు, అప్‌డేటెడ్ గ్రిల్, 6 ఎయిర్‌బ్యాగులు వంటి భద్రతా లక్షణాలతో ఆల్ట్రోజ్ కొనుగోలుదారులు దీనిని బాలెనో, స్విఫ్ట్ కంటే మెరుగైన ఎంపికగా ఉంటుందని నిపుణులు చెబుతు న్నారు. అయితే మారుతి మోడళ్ల ఇంధన సామర్థ్యం, బ్రాండ్ నమ్మకంతో పోలిస్తే టాటా ధర, ఏడీఏఎస్ వంటి లక్షణాలు అధునాతనంగా ఉంటాయి. ఈ విభాగంలో సాంకేతికత, డిజైన్ మాత్రమే గేమ్-ఛేంజర్‌లుగా ఉంటాయని వివరిస్తున్నారు.

## 9 టు 5 జాబ్‌తో సరిపెట్టుకుంటున్నారా

### -డబ్బులేని వారి కోసం ధనవంతులు చెప్తున్న 7 టిప్స్

రాబర్ట్ కియోసాకి.. రిచ్ డాడ్ పూర్ డాడ్ అనే ఫేమస్ పుస్తక రచయిత. సాంప్రదాయ 9-5 జాబ్ జీవనశైలికి విరుద్ధంగా సంపద సృష్టించే మార్గాలను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఈయన.ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడా నికి, రోజువారీ ఉద్యోగ ఒత్తిడి నుండి బయటపడటానికి కియోసాకి చెప్పిన 7 స్ట్రాటజీలివి. ఈ వ్యూహాలు ఆర్థిక విద్య, స్మార్ట్ పెట్టుబడులు, వ్యవస్థాపక ఆలోచ నలపై ఆధారపడి ఉంటాయి. వీటిని ఆధారం చేసు కుని ఎవ్వరైనా జీవితం లో డబ్బు సంపాదిం చవచ్చం టారు. మరి ఆమనీ సీక్రెట్స్ ఏంటో చూసేద్దాం.

.ఆర్థిక విద్యను పెంపొందిం చడం సాంప్ర దాయ విద్యావ్యవస్థ ఉద్యోగాల కోసం సిద్ధం చేస్తుంది, కానీ డబ్బు నిర్వహణ గురించి నేర్పదని ఆయన అభిప్రాయపడ తాడు. ఆస్తులు బాధ్య తల మధ్య తేడాను అర్థం చేసుకోవడం, బడ్జెటింగ్, పెట్టుబడి పన్ను వ్యూహాలను నేర్చుకోవడం ద్వారా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు తీసుకోవ డంలో నైపుణ్యం సాధించవచ్చు. ఈ విద్య దీర్ఘకాలిక సంపద సృష్టికి బలమైన పునాదిని అందిస్తుంది.

**ఆస్తులపై దృష్టి పెట్టడం**

కియోసాకి ఆస్తులను సంపాదించడం ప్రాముఖ్యతను నొక్కి చెబుతాడు, ఇవి రియల్ ఎస్టేట్, స్టాక్స్, లేదా వ్యాపారాల వంటి ఆదాయాన్ని ఉత్పత్తి చేసే పెట్టుబడులు. బాధ్యతలు (లగ్జరీ కార్లు, ఖరీదైన గాడ్జెట్‌లు వంటివి) కొనడంపై ఖర్చు చేయడం కంటే, ఆస్తులను సేకరించడం ద్వారా నిష్క్రియ ఆదాయాన్ని సృష్టించవచ్చు. ఈ ఆదాయం చివరికి రోజువారీ ఉద్యోగ అవసరాన్ని తగ్గిస్తుంది, ఆర్థిక స్వాతం త్ర్యం వైపు దారితీస్తుంది.

**మంచి అప్పు ఉపయోగం**

కియోసాకి అప్పును రెండు రకాలుగా విభజిస్తాడు. మంచి అప్పు, చెడు అప్పు. మంచి అప్పు ఆదాయాన్ని ఉత్పత్తి చేసే ఆస్తులను కొనుగోలు చేయడానికి ఉపయో గిస్తారు. ఉదాహరణకు, అద్దె ఆస్తుల కోసం తనఖా లేదా వ్యాపారాన్ని ప్రారంభించడా నికి రుణం తీసుకోవ డం. చెడు అప్పు అంటే విలాసాల కోసం వస్తువుల కోసం ఖర్చు చేయడం. ఇవి ఆర్థిక రాబడిని ఇవ్వవు. స్ట్రాటజిక్ గా మంచి అప్పును ఉపయోగించడం ద్వారా, వ్యక్తులు తమ సంపదను వేగంగా పెంచుకోవచ్చు.

**ఉద్యోగం కన్నా బిజినెస్ మిన్న..**

సాంప్రదాయ ఉద్యోగాలపై ఆధారపడటం కంటే, కియోసాకి బిజినెస్ కలిగి ఉండటాన్నే ప్రోత్సహిస్తాడు. స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా సైడ్ హస్టిల్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా బహుళ ఆదాయ వనరులను సృష్టించవచ్చు. ఈ వ్యూహం వ్యక్తులు తమ ఆదాయాన్ని నియంత్రించడానికి ఉద్యోగం ఇచ్చే భద్రతపై ఆధారపడకుండా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి సాయపడు తుంది.

## రజతోత్సవ పండుగకు పయనమైన వంగర నాయకులు



భీమదేవరపల్లి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్): గులాబీ పార్టీ రజతోత్సవ ఉత్సవాలకు మండలంలోని టీవీ నరసింహారావు గ్రామమైన వంగరలో ఎమ్మెల్సీ సురభి వానిదేవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి రజతోత్సవ పండుగకు గులాబీ శ్రేణులు బయలుదేరారు. బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరించి , ఎల్కతుర్తి లో జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ మహాసభ కార్యక్రమానికి సాయంత్రం ఉత్సాహంతో బయలుదేరారు. ఎమ్మెల్సీ శ్రీమతి సురభి వాణి దేవి , కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి మండలం పార్టీ నాయకులు కండె సుధాకర్, ఉప సర్పంచ్ నల్లగొండ రాజు గిన్నారపు కుమార్ స్వామి మహిళా అధ్యక్షురాలు వేముల సాధన గ్రామ అధ్యక్షులు ఎనుక రాములు సమ్మయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం షీ టీంలు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** మహిళల భద్రత కోసం షి టీం లు పనిచేస్తున్నాయని సిబ్బంది శ్రావణ్,జ్యోతి, పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ లోని సృష్టి ఇన్ స్టిట్యూట్ లో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళల భద్రత, మహిళా చట్టాలు, అమ్మాయిలపై వేధింపులు,ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా నిరంతరంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లు గా పెట్టుకోవద్దని,మొబైల్ యాప్ లలో వచ్చే అనుమానాస్పద బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని,నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోవాలి అని,వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు భయపడకుండా 6303923700 నంబర్ కు లేదా 100 నంబర్ కు డయల్ ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, టీ- సేఫ్ అప్లికేషన్ గురించి,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సృష్టి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం

### - రెండు కార్లు ఢీ, ముగ్గురి మృతి

**హైదరాబాద్ ఏప్రిల్ 27, (నినాదం న్యూస్):** తెలంగాణలో తీవ్ర విషాదకర ఘటన చోటు చేసుకుంది. రెండు కార్లు ఢీ కొని ముగ్గురు మృతి చెందిన ఘటన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ విషాదం జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..వికారాబాద్ జిల్లా కొడంగల్ లోని ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. కర్ణాటకలోని గనుగాపూర్‌లోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో బయలుదేరి వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వస్తుండగా.. చిట్లపల్లి-యాలమద్ది గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది.బొలెరో వాహనం ఎదురుగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మృతదేహాలను కొండగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరి మరణవార్తతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆకస్మిక మార్పు, భారీ వర్షాలు-

### -ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక..!!



**హైదరాబాద్ ఏప్రిల్ 27, (నినాదం న్యూస్):**
తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పు కనిపిస్తోంది. భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో పాటుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పలు ప్రాంతా ల్లో అధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే, ఆకస్మికంగా వాతావరణం లో వచ్చిన మార్పులతో వర్షాలు మొదలయ్యాయి. రానున్న రెండు రోజులు వడగాల్పులతో పాటుగా భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండు రాష్ట్రాల్లోనూ రానున్న రెండు రోజుల వాతావరణ పరిస్థితుల పైన అలర్ట్స్ జారీ చేసింది.వాతావరణంలో వస్తున్న మార్పుల వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక అలర్ట్స్ జారీ చేసింది. పలు ప్రాంతాలకు వర్ష సూచన చేసింది. ఈ రోజు రాత్రి నుంచి రేపు (సోమవారం) పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈదురుగాలులతో వర్షాలు పడతాని వెల్లడించింది. దీంతో, ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ రోజు తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా.. ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలో వర్షం కురిసింది.. ఇదిలాఉంటే.. ఉత్తర తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వాడగలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా మెదక్ లో 42.9, కనిష్టంగా హనుమకొండ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీలోనూ కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆది వారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది.

## వడదెబ్బతో మహిళ మృతి



**ధర్మారం ఏప్రిల్ 27, (నినాదం న్యూస్):**
మండలంలోని పత్తిపాక గ్రామా నికి చెందిన చెక్కపెల్లి లక్ష్మి ఆదివారం నాడు వడ దెబ్బ తో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులు తెలి పీన వివరాల ప్రకారం గత మూడు రోజుల క్రితం వడదెబ్బ సోకి అశ్వస్తకు గురైన ఆమెను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు వారు తెలిపారు మృతురాలుకు భర్త అంజయ్య ముగ్గరు కొడుకులు , కూతురు ఉన్నారు.

## మళ్లీ బీఆర్ఎస్ దే అధికారం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత వచ్చిందని రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం రజతోత్సవ సభను పురస్కరించుకొని నస్పూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహనికి పూలమాలవేసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అని రంగాల్లో ముందుకు సాగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజిత్ రావు, వంగ తిరుపతి, అక్కూరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్పూర్తితో నియోజకవర్గంలో వెలుగులు నింపాలే

- పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ది చేసి చూపించాం
- ప్రజలకు ప్రయోజనం చేకూర్చని మంత్రి పదవి
- ప్రతి ఒక్కరూ రాజ్యాంగం...ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలి
- ఎల్కతుర్తి రజతోత్సవ జెండాఊపి ప్రారంభించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ది కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పూర్తితో మంథని నియోజకవర్గంలో వెలుగులు నింపేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఆయన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, ఏ లక్ష్యం కోసమైతే ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ముద్దాడి పదేండ్ల సుపరిపాలన అందించిందన్నారు. నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24ఏండ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే బారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, కుటుంబసభ్యులు, సైనికులు తరలివెళ్తున్నట్లు చెప్పారు. బహిరంగ సభలో కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, ఆయన మాటలతోనే నియోజకవర్గంలో మార్పు రావాలన్నారు. ఆనాడు మహనీయుల స్పూర్తితోనే ఉద్యమం కొనసాగిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందన్నారు. అయితే నియోజకవర్గంలో మాత్రం ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. ఏ ఉద్యమ స్పూర్తితో దేశానికి స్వాతంత్ర్యం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇక్కడ మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ది చేసి చూపించామని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్న 16పైసల పని చేయలేదన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు మంత్రి పదవి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదని, అలంకారణ ప్రాయమేనని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం గురించి, ఉద్యమాల గురించి అర్థం అయితేనే నియోజవకర్గంలో పరిపాలన గురించి అర్థం అవుతుందని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ చేసే దిశా నిర్ధేశం నియోజకవర్గానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. బహిరంగ సభకు వెళ్తున్నారని అనేక అడ్డంకులు ఇబ్బందులకు గురి చేశారని, పోస్టర్‌లు తొలగించడం, వాల్ రైటింగ్‌లు తీసేసినా ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ముత్తారం,రామగిరి ,కమాన్పూర్ మండల%శీ% నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు తరలి వస్తున్నారని ఆయన అన్నారు.

## రజతోత్సవసభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

- తెలంగాణ ఆత్మగౌరవ గులాబీ జెండాను ఆవిష్క రించిన మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఆవిర్భవించిన ఉద్యమ పార్టీ బి ఆర్ ఎస్ 25 వ వార్షికోత్సవ మ హోత్సవానికి మండలం నుండి పెద్ద సంఖ్యలో పా ర్టీ దండు తరలి వెళ్లారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బీ ఆర్ ఎస్ పార్టీ జెండాను మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలా జీ రావు ఆవిష్కరించిన అనంతరం జెండాను ఊ పి వాహనాలను తరలించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ర్యా లీలు నిర్వహించి,స్వీట్లు పంపిణీ చేశారు ఈ సం దర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రత్యేక రా ష్ట్రం సాధన కోసం పురుడు పోసుకున్న గులాబీ పార్టీ పండుగ కు రాష్ట్ర నలుమూలల నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ 16 నెలల పాలనలో విసిగి వేసారిన ప్రజలు తిరిగి గులాబీ అధిపతి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన్ని బల పరిచేందుకు ప్రజలకు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ సందేశాన్ని వినడం కోసం ప్రజ లు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, పట్టణ అధ్యక్షులు పారుపల్లి గణపతి, పాల రామారావు, గందె మల్లికార్జున్, గుర్రాల శ్రీనివాస్, శీలం శంకర్, సంపత్,పురం రమణ, మొలుగూరి అంజయ్య గౌడ్, పడాల అజయ్ గౌడ్, తాళ్ల పల్లి మనోజ్ గౌడ్, వేయి కండ్ల నరేం దర్, బోయిని రాజ మల్లయ్య, అరుణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అశోక్ రెడ్డి, గట్టు శ్రీనివాస్ గౌడ్, మోరపల్లి మోహన్ రెడ్డి,తిరుపతి రెడ్డి, ఆరేపల్లి సర్వేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.

## దుద్దిల్ల కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదు



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
దుద్దిల కుటుంబం పై విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ మంథని మండలం అడవిసోమనపల్లి మానేరు పై ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులను పరిశీలనకు వెళ్లిన పుట్ట మధు గతంలో బ్రిడ్జ్ పాతగా మారి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని మంత్రి శ్రీధర్ బాబు పట్టించుకోవడంలేదని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. నీ కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించి నాణ్యత లోపంతో నిర్మించిన ఓడేడు బ్రిడ్జి గాలివానకు కూలిపోయిన సంగతి మంథని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నావు కదా, సోమనపల్లి బ్రిడ్జికి మరమ్మత్తులు చేయాలని కొత్త బ్రిడ్జికి నిధులు తేవాలని నీకు సోయి ఎందుకు రాలేదన్నారు. ఇక్కడున్నటువంటి ఇసుకను లారీలలో అధిక లోడుతో బ్రిడ్జి పై తరలించడం వల్ల అడవి సోమనపల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని అన్నారు. గత పది సంవత్సరాలు నీ కుటుంబం మీ సతీమణి నీ అల్లుళ్ళు మంథని నియోజకవర్గంలో రౌడీయిజం, గుండాయిజానికి, వసూళ్లకు పాల్పడుతూ అనేక మంది పైన దాడులు అక్రమ కేసులు పెట్టించిన మీ కుటుంబ సభ్యుల్ని ఏమని సంబోధించాలో నీ విజ్ఞతకే వదిలేస్తున్నామనీ అన్నారు. ప్రజా పాలన వచ్చి 16 నెలల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వేలకోట్ల నిధులు తీసుకొచ్చి మంత్రి నియోజక వర్గాన్ని స్కూల్, హాస్పిటల్, రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనలో కృషి చేశారని స్వర్గీయ శ్రీపాద రావు ఆశయ సాధన కోసం శ్రీధర్ బాబు అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. యువత ఉపాధి కోసం కృషి చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదలకు అందజేసేందుకు మంత్రి కృషి చేస్తున్నారన్నారు. పుట్ట మధు నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే నిన్ను మూడుసార్లు ప్రజలు ఓడగొట్టిన మీ తీరు మారకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైశెట్టి రాజు,సూరయ్యపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రు విజయ్ ఉన్నారు.

## సుల్తానాబాద్‌లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సుల్తానాబాద్, ఎప్రిల్ 27(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 19 82 - 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల స మ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం నర సయ్య పల్లె గ్రామ శివారులోని విజయ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. అప్పటి గురువులు కె. సాంబయ్య, బీ .రఘు, బి. రామచంద్ర రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు లు ముఖ్యఅతిథిలు గా హాజరై ఆ శీస్సులు అందజేశారు.అన్ని బంధాలకంటే స్నేహ బంధం మే గొప్పదని అన్నారు. ప్రస్తుతం వైజ్ఞాని కంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ. మాన వ సంబంధాల మనుగడ ప్రమాదం అంచున ప యనిస్తోందన్నారు. మానవ సంబంధాలను పెం పొందించుకోవాల్సిన అవసరం ఉందని గురువు లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన క మిటీ చైర్మన్ కడారి అశోక్ రావు, నిర్వహణ కమి టీ అధ్యక్షుడు మిన్హాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి టీ.కే. శ్రీనివాస్, కోశాధికారి పురం హరికిషన్, ఉ పాధ్యక్షులు రమాదేవి, సామల హరికృష్ణ, వల్స నీలయ్య, దేవయ్య, మధుసూదన్ రెడ్డి, అంజమ్మ , మల్లేశం, కే మల్లయ్య, కే .రాజయ్య, కే. శ్రీనివాస్, కే . శంకరయ్య,రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మా నించడం జరిగింది.అమరులైన పూర్వ విద్యార్థు లకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థుల ను జ్ఞాపికలతో సన్మానించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):** వారంత ఒకే చోట చదువుకున్న మిత్రులు. పదో తరగతి పూర్తయ్యాక వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసి ప్రస్తుతం పలు హోదాల్లో వున్నారు. పాఠశాల జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. జీవితంలో చెరగని ముద్ర వేస్తాయి. ఆ మధురమైన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కేబి6 శ్రీలక్ష్మీ శిశు మందిర్ హైస్కూల్ 2007బి08 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆటపాటలతో సందడిగా సాగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యాపకులు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు.

## 85,86 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఔదార్యం

### -క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ కుటుంబానికి 25వేలు అందజేత



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బ త్తిని మహేష్ కుటుంబం బజారున పడకూడదన్న లక్ష్యంతో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళా శాల యందు 85,86 పదవతరగతి చదివిన పూ ర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బ త్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు స హాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండును అందజేశారు.ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, ఎండి ఆలీమ హమ్మద్,నారాయణ బాబు,పల్ల శ్రీనివాస్, ఏక శి ల,ఓల్లాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన టీబీజీకేఎస్ నాయకులు



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్): ఎల్కతు ర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు శ్రీరాంపూర్ ఏరియా నుంచి టీబీజీకేస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు మాజీ సీఎం కెసిఆర్ చొరవతోనే పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికులు టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయండి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు టియు సిఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఏఐఎఫ్టీయూ పొచమళ్ళు, ఏఐసీసీటీయు మూర్తి ఉద్యోగుల సంఘం జైపాల్ సింగ్, టిఎన్ టియుసి మణిరామ్ సింగ్, ఎల్ఐసి రంగు రాజేశం లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలనీ డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ అధీనంలోనే ఉండాలనీ ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించాలి ఉద్యోగ భద్రత కల్పించాలీ నీ డిమాండ్ చేశారు.నాయకులు మిట్టపల్లి పౌలు,ఖలీందర్, ఆలీ ఖాన్, దాగం మల్లేష్,తాళ్ళపల్లి శ్రీనివాస్, బ్రహ్మానందం, జాఫర్, రంజిత్, ప్రకాష్,రాజేశ్వరి,జాడి దేవరాజు లక్ష్మీకాంతం లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పోలీసుల అదుపులో పాకిస్థానీ

## నేపాల్ మీదుగా సిటీలోకి

**హైదరాబాద్:** హైదరాబాద్ పోలీసులు ఓ పాకిస్థాన్ జాతీయుడ్ని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ సిటికి చెందిన యువతిని వివాహం చేసుకున్న ఈ పాకిస్థానీ.. ఆమెను కలుసుకునేందుకు నేపాల్ మీదుగా హైదరాబాద్ వచ్చాడు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్ చేరుకున్న మహమ్మద్ ఫయాజ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహమ్మద్ ఫయాజ్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకులను కాల్చి చంపిన నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర చర్యలకు ఉపక్రమించిన విషయం తెలిసిందే. దేశంలోని పాకిస్థాన్ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. పాకిస్థానీయుల అన్ని వీసాలను రద్దు చేసింది. దీంతో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు పాకిస్థానీయులను గుర్తించే పనిలో పడ్డాయి.తెలంగాణలోని పాకిస్థాన్ పౌరులకు హెచ్చరిక పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థానీయులు భారత్ విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాకిస్థాన్ జాతీయులను ఆయా ప్రభుత్వాలు గుర్తించి పంపించి వేస్తున్నాయి. తాజాగా, తెలంగాణ ప్రభుత్వం కూడా చర్యలకు ఉపక్రమించింది. తెలంగాణలో ఉన్న పాకిస్థానీయులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. తెలంగాణలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. పాకిస్థానీయులకు వీసాలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని.. ఇప్పటికే వీసాలు పొందినవారికి ఏప్రిల్ 27 వరకు గడువు ఉందని చెప్పారు. మెడికల్ వీసాలపై వచ్చినవారికి ఏప్రిల్ 29 వరకు అనుమతి ఉందన్నారు. అప్పట్లోపు హైదరాబాద్ తోపాటు తెలంగాణలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వాగా సరిహద్దు దాటాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ హెచ్చరించారు. పాకిస్థానీలపై నిఘా కొనసాగుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడెక్క పాకిస్థానీలు ఉన్నారో ట్రాకింగ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల్లోని పాకిస్థానీయులను గుర్తించి వెంటనే వారిని పాకిస్థాన్‌కు పంపాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కాగా, హైదరాబాద్ నగరంలో 208 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు సమాచారం. వీరందరిని రెండు రోజుల్లోగా పాక్ వెళ్లిపోవాలని డీజీపీ ఆదేశించారు. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన విషయం విధితమే. ఈ ఉగ్రదాడులు పాక్ ప్రేరేపితమైన తేలడంతో భారత్ తీవ్రంగా స్పందించింది.

# పహల్గామ్ ఉగ్రదాడికి కారణం అదే

**ఢిల్లీ :** ప్రపంచం మొత్తాన్నీ ఉలిక్కిపడేలా చేసిన ఉదంతం.. పహల్గామ్ ఉగ్రదాడి. 26 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల ఘాతుకానికి అమెరికా మొదలుకుని ఆఫ్ఘనిస్తాన్ దాకా దాదాపుగా అన్ని దేశాలు స్పందించాయి. భారత్‌కు అండగా నిలిచాయి. ఉగ్రవాద నిర్మూలనకు సహకరిస్తామని వెల్లడించాయి.ఈ దిగ్భ్రాంతికర ఘటనను కేంద్ర ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. పాకిస్తాన్‌పై కఠిన ఆంక్షలను విధించింది. ఇండస్ రివర్ ట్రీటీ సహా పలు కీలక నిర్ణయాలను అమలులోకి తీసుకొచ్చింది. అట్టారీ-వాఘా సరిహద్దు చెక్‌పోస్ట్‌ను మూసివేయడమే కాకుండా దేశంలో నివస్తోన్న పాకిస్తానీయులనూ స్వదేశానికి వెళ్లిపోవాలంటూ ఆదేశించింది.ఈ క్రమంలో మరో అడుగు ముందుకు పడింది. పహల్గామ్ ఉగ్రవాదుల దాడి ఘటనను జాతీయ దర్యాప్తు సంస్థ టేకోవర్ చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఎన్ఐఏ దర్యాప్తు




మొదలు పెట్టింది. పహల్గామ్‌లో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన బైసారన్ మీడోస్‌ను సందర్శించారు. అణువణువూ పరిశీలించారు.ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ర్యాంక్ అధికారులతో కూడిన ప్రత్యేక టీమ్ బైసారన్‌ను సందర్శించింది. యాంటీ-టెర్రర్ ఏజెన్సీ నుంచ పోలీస్ సూపరింటెండెంట్ స్థాయి అధికారులు ఇందులో ఉన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఈ దర్యాప్తులో భాగస్వామ్యం అయ్యాయి. పహల్గామ్, బైసారన్‌లో క్షేత్రస్థాయిలో భద్రత వ్యవస్థను పరిశీలించారు.బైసారన్ మీడోస్ ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లు ఎన్ఐఏ దర్యాప్తులో కీలకంగా మారాయి. పట్టపగలు, బహిరంగంగా ఏకే 47 వంటి మారణాయుధాలతో అంతమంది ఉగ్రవాదులు ఎలా పహల్గామ్‌లో అడుగుపెట్టగలిగారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా, స్వేచ్ఛగా బైసారన్ మీడోస్‌లో ప్రవేశించగలిగారు అనే అంశంపై కూపీ లాగుతున్నారు. ప్రత్యక్ష సాక్షులను విచారించారు. ఉగ్రవాదుల రాకపోకల గురించి ఆరా తీశారు.కొందరు ప్రత్యక్ష సాక్షులను ప్రశ్నించారు. పహల్గామ్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కార్యకలాపాలపై ఆరా తీశారు. కాల్పులు జరిగినప్పుడు బైసారాన్ మీడోస్‌లో ఎంతమంది పర్యాటకులు ఉన్నారు?, ఏకే 47తో ఉగ్రవాదులు ఆ ప్రదేశానికి ఎలా రాగలిగారు?, భద్రత లోపాలు ఏవైనా ఉన్నాయా వంటి అంశాలు సమీక్షించారు.

### జమ్మూ కాశ్మీర్

# ఇండియాలో భాగం కాదని మీకు తెలుసా..?

## ఎలా కలుపుకున్నారంటే..!

**ఇస్లామాబాద్ :** కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి గురించి తెలిసిన విషయమే. ఉగ్రవాదులు జరిపిన ఈ దాడిలో అమాయక పర్యాటకుల రక్తం నేలపై చిందింది. ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన 28 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి.ఈ దుర్ఘటన కేవలం ఒక ప్రాంతాన్ని మాత్రమే కాదు, యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.అందమైన లోయ రక్తంతో తడిసి ముద్దవడం, శాంతిని కోరుకున్న వారి ప్రాణాలు ఉగ్రవాదుల చేతుల్లో అంతమవ్వడం అందర్ని కలిచి వేస్తోంది.జమ్మూ కాశ్మీర్ కోసం పాకిస్థాన్ ఉగ్రవాదులు ఇలా దాడులు చేయడం పరిపాటిగా మారింది. అయితే జమ్మూ కాశ్మీర్ ఇండియాలో భాగం కాదనే విషయం చాలా తక్కువ మందికి తెలుసు.స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పాకిస్థాన్ మన దేశం నుంచి విడిపోయింది. జమ్మూ కాశ్మీర్ విషయంలో రెండు దేశాలు కూడా గొడవకు దిగాయి. అయితే ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్ పాలకులు ఆ ప్రాంతాన్ని స్వాతంత్ర్యంగా




ప్రకటించుకున్నారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో జమ్మూ కాశ్మీర్ ఇండియాలో విలీనం అయింది. జమ్మూ కాశ్మీర్ ఇండియాలో కలవడానికి దారి తీసిన పరిస్థితులను ఓసారి పరిశీలిద్దాం.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వేళ, 560కి పైగా రాచరిక రాష్ట్రాలకు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే స్వేచ్ఛ లభించింది. అందరూ భారత్‌లో విలీనమైనా, జమ్మూ కాశ్మీర్ పాలకుడు మహారాజా హరి సింగ్ మాత్రం స్వతంత్రంగా ఉండాలని ఆశించారు. కానీ, చరిత్ర మరో విధంగా తిరగనుంది.1947 అక్టోబర్‌లో పాకిస్తాన్ మద్దతుతో వచ్చిన సాయుధ తెగల దండయాత్ర కాశ్మీర్‌ను భయానక పరిస్థితుల్లోకి నెట్టింది. శ్రీనగర్‌ను లక్ష్యంగా చేసుకుని వస్తున్న దుండగుల ఆగడాలను ఆపడానికి మహారాజా హరి సింగ్‌కు దిక్కుతోచలేదు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆయన జమ్మూకు పారిపోయారు.దేశాన్ని కాపాడమని వేడుకుంటూ ఆయన భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరియు గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే షరతు విధించారు - భారతదేశంలో విలీనం అయితేనే సైనిక సహాయం అందుతుంది.వేరే దారి లేక, 1947 అక్టోబర్ 26న మహారాజా హరి సింగ్ 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్'పై సంతకం చేశారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం ద్వారా జమ్మూ కాశ్మీర్ అధికారికంగా భారతదేశంలో భాగమైంది. మరుసటి రోజే భారత సైన్యం కాశ్మీర్‌కు చేరుకుని దుండగులను తిప్పికొట్టింది.అలా భయానక పరిస్థితుల్లో చిక్కుకున్న కాశ్మీర్‌ను కాపాడటానికి మహారాజా హరి సింగ్ తీసుకున్న నిర్ణయం, ఒక చారిత్రాత్మక ఒప్పందానికి దారితీసింది. 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్' కేవలం ఒక కాగితంపై సంతకం కాదు, అది ఒక ప్రాంతం యొక్క భవిష్యత్తును, లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చిన చారిత్రక ఘట్టం. అలా జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో ఒక అవిభాజ్య భాగంగా నిలిచిపోయింది.

### ఉగ్రవాదులపై యోగి ఫార్ములా

# మొండిగోడలు కూడా మిగలవ్

**ఇస్లామాబాద్:** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో చోటు చేసుకున్న ఉగ్రదాడి ఘటనను ఇంకా విస్మరించకముందే మరో ఘాతుకం సంభవించింది. పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులు ఇప్పుడు అక్కడి సామాజిక ఉద్యమకారులు, కార్యకర్తలపై తుపాకీ ఎక్కుపెట్టారు.తాజాగా ఓ సామాజిక ఉద్యమ కార్యకర్తపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అత్యవసర చికిత్స అందిస్తోన్నారు. రక్తస్రావం కావడం వల్ల కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడా సామాజిక ఉద్యమ కార్యకర్త. అర్ధరాత్రి దాటిన తరువాత కుప్వారా జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆయన పేరు- గులాం రసూల్ మాగ్రే. జిల్లాలోని కండీఖాస్‌లో నివాసం ఉంటోన్నారు. ఇంట్లో నిద్రిస్తోన్న సమయంలో బుల్లెట్ల వర్షాన్ని కురిపించారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన తరువాత భద్రత బలగాలు అప్రమత్తం అయ్యాయి. కుప్వారా



జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించాయి. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. సమీప అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం ఈ జిల్లాల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ సైతం నిర్వహించాయి.అదే సమయంలో ఉగ్రవాదుల ఏరివేతను ముమ్మరంగా కొనసాగిస్తోన్నారు భద్రత సిబ్బంది. వాళ్ల నివాసాలను కూల్చివేస్తోన్నారు. బాంబులతో పేల్చివేస్తోన్నారు. ఇప్పటివరకు 11 మంది కరడుగట్టిన టెర్రరిస్టుల నివాసాలను నేలమట్టం చేసిపడేశారు. వాళ్లకు నిలువ నీడ లేకుండా చేశారు.

# 5.9 కోట్లు! కారణం చెబుతూ ఈడీకి మహేశ్ బాబు లేఖ


ప్రముఖ టాలీవుడ్ నటుడు మహేశ్ బాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి లేఖ రాశారు. షూటింగ్ ఉన్నందున సోమవారం విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో పేర్కొన్నారు. విచారణ కోసం మరో తేదీ కేటాయించాలని ఈడీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాయిసూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసుల్లో కొన్ని రోజుల క్రితం మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మహేశ్ బాబు ఆ రెండు సంస్థలకు ప్రచార కర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఇన్ ఫ్లుయెన్స్ చేశారనే అభియోగంపై ఈడీ నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 28న హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి రావాలని ఆదేశించింది. పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన పాస్ బుక్స్ తీసుకురావాలని సూచించింది.పెట్టుబడిదారులను సాయిసూర్య డెవలపర్స్ మోసం చేసిన అభియోగాలున్నాయి. దాదాపు రూ. 100 కోట్ల అక్రమ లావాదేవీలను ఈడీ గుర్తించింది. రూ. 74.5 లక్షల నగదు సీజ్ చేసింది. మహేశ్ బాబుకు చెక్కుల రూపంలో రూ. 3.4 కోట్లు, నగదు రూపంలో 2.5 కోట్ల చెల్లింపులు చేసినట్లు ఆధారాలు సేకరించింది. రంగారెడ్డి జిల్లా వట్టినాగుల పల్లిలో సాయితులసి ఎన్‌క్లేవ్, షణ్ముక నివాస్ పేరుతో సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ వెంచర్లను ఏర్పాటు చేశాయి. ప్రధానంగా సాయిసూర్య డెవలపర్స్ ఒక్కో ప్లాట్‌కు రూ. 3.25 కోట్ల చొప్పున కస్టమర్లతో అగ్రిమెంట్లు చేసుకుంది. అడ్వాన్స్‌గా రూ. 1.45 కోట్లు వసూలు చేసింది. ఒకరికి విక్రయించిన ప్లాట్‌ను పలువురి పేర్లపై రిజిస్టర్ చేసి వందల కోట్ల మేర ఇన్వెస్టర్లను మోసం చేసింది. ఇలా సంపాదించిన డబ్బును ఇతర సంస్థలకు మళ్లించింది.సాయితులసి ఎన్ క్లేవ్, షణ్ముక నివాస్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో బాధితులు గత నవంబర్‌లో సైబరాబాద్ ఈవోడబ్ల్యూకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసులు మొత్తం 11 కేసులు రిజిస్టర్ చేశారు. ఈ క్రమంలోనే మహేశ్ బాబుకు రూ. 5.9 కోట్లు సాయిసూర్య డెవలపర్స్ నుంచి చెల్లింపులు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాబడుతోంది.







### అతని భుజంపై

## వాలిపోయిన అనసూయ



అనసూయ పేరు టాలీవుడ్‌లో మార్మోగిపోతున్న సంగతి తెలిసిందే. రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనుసూయకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టింది. జబర్దస్త్ ద్వారా వచ్చిన ఫేమ్‌తో సినిమాల్లో కూడా అవకాశాలు దక్కించుకుంది ఈ బ్యూటీ. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. రంగస్థలం సినిమా తర్వాత అనసూయ వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హ్యాట్ బ్యూటీ 39 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అనసూయ ఇచ్చే గ్లామర్ ట్రీట్ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. చీర కట్టిన ,స్కర్ట్ వేసిన, బికినితో దర్శనం ఇచ్చిన అది అనసూయకే చెల్లింది. అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె.. వయసు పెరుగుతున్న తరగని అందంతో కవ్విస్తుంది అనసూయ.




# ట్రూ లవ్ కావాలంటున్న శృతి

శృతి హాసన్.. కమల్ హాసన్ వారసురాలిగా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. తన అందం, అభినయంతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో సూపర్ హిట్ అందుకొని దాదాపు స్టార్ హీరోలందరితో స్క్రీన్ షేర్ చేసుకుంది. టాప్ హీరోయిన్‌గా కొనసాగుతూ తండ్రికి తగ్గ కూతురు అనిపించుకుంది. తెలుగులో మాత్రమే కాకుండా.. కోలీవుడ్, బాలీవుడ్ లో కూడా వరుస సినిమాలు చేస్తూ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతుంది.సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటుంది ఈ భామ. సినిమాల పరంగానే కాకుండా పర్సనల్ విషయాలను సైతం షేర్ చేస్తూ ఉంటుంది. గతంలో మైకెల్ తో బ్రేకప్ అయ్యాక.. బాగా డిస్టర్బ్ అయిన శృతి ఆ తర్వాత శంతను తో డేటింగ్ చేస్తుంది. వీళ్ళ లవ్ గురించి బహిరంగంగానే ఎప్పుడో చెప్పేసింది. ఇద్దరూ ముంబైలో కలిసే నివసిస్తున్నారంటూ వార్తలు కూడా వచ్చాయి. రెగ్యులర్ గా శృతి తన బాయ్ ఫ్రెండ్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది.

# ఉప్పొంగే ఎద అందాలతో సుప్రిత అరాచకం..

సురేఖ వాణి... పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయిన సెలబ్రిటీల్లో నటి సురేఖ వాణి కూడా ఒకరు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సినిమాల్లో నటించి సురేఖ వాణి మంచి గుర్తింపు తెచ్చుకున్నామె. అక్కగా, వదినగా, తల్లిగా తన నటనతో సురేఖ వాణి ప్రేక్షకులను అలరిస్తున్నారు. సురేఖ వాణి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా సురేఖ వాణి తన సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. కూతురు సుప్రితతో కలిసి సురేఖ వాణి చేసే హంగామా అంతా ఇంతా కాదు. అందం విషయంలో కూతురుతో పోటీ పడుతుందంటే ఆమె గ్లామర్‌ను ఏరకంగా మెయిన్‌టైన్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. కూతురు సుప్రిత కూడా సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంది. తన హాట్ హాట్ ఫొటోలతో కుర్రకారు మతిపోగొడుతుంటుంది. కూతురు సుప్రిత కెరీర్‌ను సెట్ చేయడానికి సురేఖ వాణి గట్టిగానే కష్టపడుతుంది. సుప్రిత ఓ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. బిగ్ బాస్ రన్నర్ అమర్ దీప్‌తో కలిసి ఓ సినిమా చేస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ తెరకెక్కబోతుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే సుప్రిత తాజాగా తన సోషల్ మీడియాలో తన వెకేషన్ ఫొటోస్‌ను షేర్ చేసింది. అమ్మడు తనదైనశైలిలో గ్లామర్ ట్రీట్ ఇచ్చిపడేసింది. ప్పొంగే ఎద అందాలతో మత్తెక్కించింది ఈ బ్యూటీ. ఇన్నర్ వేర్ కనిపించేలా ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. నడుము, నాభి అందాలను చూపిస్తున్న యూత్‌కు నిద్ర లేకుండా చేస్తోంది. ముఖ్యంగా ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఫోజులిచ్చింది. అమ్మడు లుక్స్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. అంతే కాకుండా 'పర్ఫెక్ట్ షేప్' అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం సుప్రిత హాట్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741